
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

10-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 161 పేజీలు: 10+4 వెల: 6.50



ఎన్డీయే నెల రోజుల పాలనపై కాంగ్రెస్ ఫ్యాక్ట్ షీట్
అమెరికాలో వెట్టి.. నలుగురు తెలుగువారు అరెస్టు
5లో


# 'విద్యుత్' నష్టం లక్షకోట్లు పైనే


మంగళవారం మాస్కోలో ప్రధాని మోడీని అత్యున్నత పౌరపురస్కారంతో సత్కరిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

## ప్రధాని మోడీకి రష్యా అత్యున్నత పౌరపురస్కారం

### 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోజిల్ ది ఫస్ట్‌కాల్డ్' తో సత్కరించిన పుతిన్


**మాస్కో, జులై 9:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి రష్యా దేశ అత్యున్నత పురస్కారం ప్రధానంచేసింది. రష్యాలో అత్యంత ముఖ్యమైన పౌరపురస్కారం అయిన "ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోసిల్‌ది ఫస్ట్ కాల్డ్"ను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోడీ మెడలో వేసి సత్కరించారు. భారత రష్యా దేశాలమధ్య మైత్రీబంధం, భాగస్వామ్యం మరింతగా పెంపొందేందుకు ప్రధాని మోడీ అవిరళ కృషిచేసారని పుతిన్ పేర్కొన్నారు. పురస్కారం అందుకున్న ప్రధాని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు, రష్యా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తనకు జరిగిన సత్కారం 140కోట్ల భారతీయులకు జరిగిన సత్కారమని, శతాబ్దాలుగా కొనసాగుతున్న రెండు దేశాల మైత్రీ బంధానికి చిహ్న >>2

## గత ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు

### ఇక కరెంటు కోతలుండవు, ఛార్జీలు పెరగవు

### స్మార్ట్ మీటర్లపై త్వరలో నిర్ణయం

### విద్యుత్ రంగంపై విడుదల చేసిన 'శ్వేతపత్రం'లో సీఎం చంద్రబాబు



ఇంధనశాఖపై శ్వేత పత్రాన్ని మంగళవారం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో విద్యుత్తు కోతలుండవు,కరెంటు చార్జీలు పెరగవని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి తరాల భవిష్యత్‌ను గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో చెప్పి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్టు వివరించారు.ప్రజలకు ఇంధన రంగంలో ఎటువంటి ఇబ్బందులున్నాయి.ఎంతగా గత ప్రభుత్వం ఈ వ్యవస్థను నిర్వీర్యం చేసిందో వివరించాలన్నదే తన ఉద్దేశం అన్నారు."ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని పిలుపునిచ్చాం. ప్రజలు గెలిచి మమ్మల్ని గొప్ప స్థానంలో నిలబెట్టారు. అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. శ్వేతపత్రాల ద్వారా ప్రజలందరికీ వాస్తవాలు చెబుతున్నాం. సమర్థమైన పాలన వల్లే పేదలకు మెరుగైన ప్రయోజనాలు అందుతాయి. బాధ్యత లేని పరిపాలన వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయి. గత ప్రభుత్వం ఎంత నష్టం చేసిందో ప్రజలకు చెబుతున్నాం. విద్యుత్ తో ప్రతి ఒక్కరి జీవితం ముడిపడి ఉంది. ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు. అసమర్థులు పాలన చేస్తే ఏమవుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలి. విద్యుత్ సంస్కరణల వల్ల నా అధికారం పోయినా దేశం బాగుపడింది. నేను తెచ్చిన సంస్కరణలు వైఎస్ హయాంలో కనిపించాయి. మా హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరాచేశాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా చర్యలు తీసుకున్నాం. 2014-19లో సౌరశక్తి, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచాం. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఎదిగింది. 2018-19 నాటికి 14,929 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరేలా కృషి చేశాం. మా హయాంలో ట్రాన్స్‌కో, జెన్‌కోకు అవార్డులు వచ్చాయి. గత ఐదేళ్లలో ప్రజలపై రూ.32,166 కోట్ల ఛార్జీల భారం మోపారు. విద్యుత్ రంగంలో రూ.49,596కోట్లు అప్పులు చేశారు. ట్రూ అప్,ఇంధన సర్‌ఛార్జి, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని >>2

## 16న కేబినెట్ భేటీ

**విజయవాడ.జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రివర్గ సమావేశం ఈ నెల 16న జరుగుతుంది. రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాంబర్ అనుసంధాన సమావేశ ప్రాంగణంలో ఆయన అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది.ఈ నెల 22నుంచి అసెంబ్లీ సమావేశం జరుగుతుంది.ఈ సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.మంత్రి మండలి సమావేశంలో ఈ అంశంపై కీలకంగా చర్చిస్తారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుకు ముగుస్తోంది.అందువలన దానికి కొనసాగింపుకు మరోసారి ఈ ప్రభుత్వంకూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ >>2

## అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రామాచార్యులు రాజీనామా

**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రామాచార్యులు మంగళవాం తన పదవికి రాజీనామా చేసారు.ఆయన రాజీనామా లేఖను స్పీకరు అయ్యన్న పాత్రుడికి పంపారు. ఆయన గత ప్రభుత్వానికి అనుకూల రీతిలో వ్యవహరించారనే అభియోగాలు ఉన్నాయి. ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు స్వీకరించే సమయంలో అసెంబ్లీ ప్రసారాలపై పలు టీవీ చానళ్ళపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసే పైలు సిద్దం చేయడంలోనూ రామాచార్యులు వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. అయ్యన్న స్పీకరు హోదాలో తొలి సంతకం చేసే పైలు విషయంలో రామాచార్యులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించారని, మూడే చానళ్ళపై నిషేదం ఎత్తివేత అంశాన్ని పక్కదారి పట్టించే యత్నం చేసారని ఆరోపణలు వచ్చాయి. >>2

## క్లాస్‌రూమ్‌లో అవమానించారని ఒంగోలు ఉపాధ్యాయుడి హత్య



**గువాహతి, జులై 9:** అసోంలో సొంత విద్యార్థిచేతిలోనే ఒంగోలు అధ్యాపకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఒంగోలు అన్నవరప్పాడుకు చెందిన బెజవాడ రాజేశ్‌బాబు తన మిత్రులతో కలిసి అసోంలోని శివసాగర్‌ప్రాంతంలో 13 ఏళ్లక్రితం కళాశాల ఏర్పాటు చేసారు. ఆయన ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తుండగా ఆయన భార్య అపర్ణ డైరెక్టర్‌గా ఉన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థికి గణితంలో మార్కులు తక్కువగా రావడంతో పాటు ఆతడి ప్రవర్తన సరిగా లేకపోవడంతో గణిత అధ్యాపకుడు మందలించారు. ఇంటికెళ్లి పెద్దలను తీసుకురావాలని చెప్పారు. ఆ సమయంలో ప్రిన్సిపాల్ రాజేశ్ బాబు అక్కడే ఉన్నారు. తనను >>2

## సంపద సృష్టించే రంగాలను బ్యాంకర్లు ప్రోత్సహించాలి


నాలుగవసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబును అభినందిస్తున్న బ్యాంకర్లు

### బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

### 24-25 ఆర్థికసంవత్సరానికి రూ.5,40,000 కోట్లతో రుణప్రణాళిక

### వ్యవసాయరంగానికి రూ.2.64 లక్షల కోట్లు

**విజయవాడ,జూలై9,ప్రభావార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో పూర్వవైభవం సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేసారు.సంపద సృష్టించే రంగాలకు బ్యాంకర్లు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. రూ.200లు,రూ.500నోట్లు రద్దు చేయాలన్నారు. నోట్లు వాడకం తగ్గిస్తేనే అవినీతి పోతుందన్నారు.బ్యాంకుల్లో డిజిటల్ లావాదేవీలను పెంచాలన్నారు.ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనే 2024-25సంవత్సరానికి గానూ రూ.5.4లక్షలకోట్లతో రుణ ప్రణాళికను ఎస్ఎల్‌బీసీ విడుదల చేసింది. అందులో రూ.3.75 లక్షల కోట్లు ప్రాధాన్య రంగాలకు కేటాయించారు. రూ. 1.65 లక్షల కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణప్రణాళికను రూపొందించారు. వ్యవసాయ రంగానికి రూ.2.64 లక్షల కోట్లు రుణాల ఇవ్వడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇది గతంలో కంటే 14 శాతం ఎక్కువని అది,కారులు తెలిపారు. వ్యవసాయ రంగంలో మౌలిక వసతులకు రూ.32,600 కోట్ల రుణాలు కేటాయిస్తున్నాట్లు చెప్పారు. అలాగే, డెయిరీ, పౌల్ట్రీ, ఫిసరీస్, సాగులో యాంత్రీకరణ, మౌలిక వసతులకు రుణాల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు, యూనియన్ బ్యాంక్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ రుద్ర, ఎస్.ఎల్, బీసీ కన్వీనర్ సీవీఎస్ భాస్కర్ రావు, ఇతర బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు.2023-24 ఆర్థిక సంత్స రానికి ప్రాధాన్యతా రంగానికి రూ.323000 కోట్లు పెట్టుకోగా ఈ ఆర్థిక సంవత్స రానికి రూ.3,75,000 కోట్లు రుణ ప్రణాళికా లక్ష్యం. గతంలో పోల్చితే 16 శాతం అధికంగా రుణాల లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి గత సంవత్స రం రూ.231000 కోట్లు రుణ లక్ష్యం గా పెట్టుకోగా అందులో 90 శాతం అనగా రూ.208136 కోట్ల రుణాలు మంజూరు.ఉద్యోగ,ఉపాధి కల్పనకు దోహదపడే ఎమ్ఎస్ఎమ్ఇ రంగానికి 2023-24 ఏడాదిలో రూ.69,000 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా,ఈఏడాది ఏకంగా >>2

## హద్దులు దాటొద్దు..

### జనసేన పార్టీ కేడర్‌కు డి.సిఎం పవన్ హెచ్చరిక



**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విధానాలపైన,కూటమి పక్షాలపై జనసేన నాయకులు కార్యకర్తలు విమర్శలు చేయడం పట్ల ఆ పార్టీ నేత పవన్ కల్యాణ్ తీవ్ర అహనం వ్యక్తం చేసారు.ఏపీలో అధికారంలో ఉంది జనసేన,టీడీపీ,బిజెపిల కూటమి ప్రభుత్వమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కార్యకర్తలకు తెలిపారు.ఈ విషయంలో ఆయన తన పార్టీ శ్రేణులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, అధికారులను కించపరిచేలా జనసేన నేతలు, కార్యకర్తలు మాట్లాడరాదని స్పష్టం చేశారు. ఎవరైనా హద్దు దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి క్షీణ దశకు చేరి, ప్రభుత్వ వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమై ఉన్న స్థితిలో ఏపీ పాలనా పగ్గాలు చేపట్టిన ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి జనసేన శ్రేణులన్నీ వెన్నుదన్నుగా నిలవాలి. పార్టీకి చెందిన ఏ ఒక్కరూ ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడొద్దు.రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్న తరుణంలో పార్టీ నియమనిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనసేన పార్టీలో ఎవరు మాట్లాడినా, అధికారుల పనితీరు ను బలహీనపరిచేలా, మాట్లాడినా, నిరాధార ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటాం. అంతేకాదు, ప్రోటోకాల్‌కు విరుద్ధంగా అధికారిక సమావేశాల్లో పార్టీ నేతలు కానీ, కర్యాకర్తలు కానీ పాల్గొనడం నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది. ప్రోటోకాల్ గీత దాటే వారి పైనా చర్యలు ఉంటాయి అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## రాజమహేంద్రవరం అభివృద్ధికి దీర్ఘ ప్రణాళిక

2027 గోదావరి పుష్కరాల నాటికి నగరం సుందరీకరణ: మంత్రి కందుల దుర్గేష్


మంగళవారం పుష్కరఘాట్‌లను పరిశీలించిన మంత్రి దుర్గేష్ తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 9, ప్రభాతవార్త:** ఆధ్మాత్మిక, ఇకో, మెడికల్ టూరిజం అభివృద్దే లక్ష్యంగా పర్యాటక ప్రాంతంగా రాజమహేంద్రవరం నగరాన్ని తీర్చిదిద్దడానికి దీర్ఘ కాలిక ప్రణాళికతో అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పురందేశ్వరి, కలెక్టర్ ప్రశాంతి, శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరిలు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక పుష్కరఘాట్, కోటి లింగాలరేవు, సరస్వతి ఘాట్, హేవ్‌ల్యాక్ బ్రిడ్జి, రైల్వే వంతెన, గామన్ బ్రిడ్జి, రోడ్డు కం రైలు వంతెన గోదావరి నదీ పరి వాహక ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల బృందం మూడు గంటల పాటు తిరిగి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రానున్న 2027 గోదావరి పుష్కరాలు నేపథ్యంలో ఇప్పటినుండే రాజమహేంద్రవరం నగరాన్ని పర్యాటక పరంగా ఆధ్మాత్మిక పరంగా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం వచ్చే లాగా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా రానున్న మూడు నెలల్లో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రానున్న నాలుగైదు నెలలు చర్చించి ఆ మేరకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గోదావరి నది తీర ప్రాంతాన్ని కాలుష్య రహితంగా అభివృద్ధి పరచడంతో పాటు, హేవ్‌ల్యాక్ >>2


మంగళవారం భోగాపురం ఎయిర్‌పోర్టు నమూనాను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ రెండేళ్లలో రెడీ

### ఇక్కడి నుంచి యేటా 50లక్షల మంది ప్రయాణించే అవకాశం

### పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి :** ఉత్తరాంధ్రాకి గుండెకాయ లాంటి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 డిసెంబర్ నాటికి వినియోగంలోకి తెస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఈమేరకు విమానాశ్రయ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేస్తామని ఆయనన్నారు. మంగళవారం ఆయన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, భోగాపురం, విజయనగరం ఎమ్మెల్యేలు లోకం మాధవి,పూసపాటి అదితి గజపతి రాజు, కలెక్టర్ అంబేద్కర్‌తో కలిసి విమానాశ్రయాన్ని సందర్శించారు. విమానాశ్రయ నిర్మాణ పనులపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామనా న్నరు. ఈ విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే స్థానికంగా ఆర్థికాభివృద్ధి జరగడమే కాకుండా సుమారు ఆరు లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. గత ప్రభుత్వహయాంలో ఈ విమానాశ్ర >>2

## రైల్వే లంచం కేసులో మరో పెద్ద చేప

### విచారణ వేగవంతం చేసిన సిబిఐ

**గుంతకల్లు రైల్వే, జులై 9 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలోనే సంచలనం సృష్టిస్తున్న గుంతకల్లు రైల్వే లంచం కేసు ఉదంతం రోజు రోజుకు కొత్త మలుపులు తిరుగుతోంది. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది జనవరి వరకు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు అత్యున్నత అధికారిగా పని చేసిన ఓ అధికారి ప్రస్తుతం సెంట్రల్ రైల్వేలోని నాగ్ పూర్ డివిజన్‌లో అత్యున్నత అధికారిగా పని చేస్తున్నారు. అంతకు ముందు గుంతకల్లు డిఆర్‌ఎంగా పని చేసి అధికారి హయాంలో రైల్వే కాంట్రాక్టర్లకు సంబంధించిన అనేక బిల్లులు షెడ్యూల్ ఆఫ్ రేట్లకు అధజకంగా ఉన్నాయనే నెపంతో సదరు బిల్లులను ఆయన ఆమోదించలేదు. సరికదా షెడ్యూల్ రేట్ల మేరకు మాత్రమే ఆమోదిస్తానని ఆయన తెలపడంతో ఆ బిల్లులను అకౌంట్స్ విభాగానికి చెందిన ప్రస్తుతం సిబిఐ అరెస్టు చేసిన సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు ఏం చేయాలో తోచక మిన్నకుండిపోయారు. ఈ లోగా ఆయన కాల వ్యవధి పూర్తి కావడంతో రైల్వే బోర్డు ఆయనను బదిలీ చేసి, మరో అధికారిని గుంతకల్లు డిఆర్‌ఎంగా నియమించింది. అతని హయాంలోనే పాతబడిన పెండింగ్‌లో ఉన్న అనేకబిల్లులను ఆమోదం పొందాయి. ఈలోపు ఆయనను కూడా >>2



మంగళవారం భువనేశ్వర్‌లో జరిగిన ఎన్ఐఎస్ఆర్ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము తదితరులు

## 16న కేబినెట్ భేటీ

>>ను ప్రవేశపెడుతుంది. దీనికి అనుగణంగా మంత్రి మండలిలో ఒక నిర్ణయం తీసుకుని ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకుని వస్తుంది.సెప్టెంబరులో పూర్తి స్దాయి బడ్జెట్ ప్రవేశపెట్టె అవకాశం ఉంది.

## అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రామాచార్యులు రాజీనామా

>> ఈ క్రమంలో రామా చార్యులు రాజీనామా చేసారు.

**ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి రాజీనామా ఆమోదం:** ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి రాజీనామాను రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఆమోదించారు.ఇటీవల తన పదవికి హేమచంద్రరెడ్డి రాజీనామా చేయగా నేడు నోటిఫికేషన్ విడుదల చేసింది.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ రెండేళ్లలో రెడీ

>>య నిర్మాణ పనుల్లో జాప్యం జరిగిందని చెబుతూ ఈ కారణంగానే ఇప్పుడు దీని నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామన్నారు. విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి ఏటా రమారమి 28 లక్షల మంది ప్రయాణిస్తున్నారని, భోగాపురం విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే ఇక్కడి నుంచి ఏటా సుమారు యాభై లక్షల మంది ప్రయాణించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కారణంగానే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ విమానాశ్రయ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారని, నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు ఈనెల 11వ తేదీన ఇక్కడికి వస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి చిన్న చిన్న సమస్యలేమైనా ఉంటే వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడంతో పాటు అవసరమైన అన్ని అనుమతులు తీసుకొచ్చి నిర్దేశించిన సమయం ప్రకారం వినియోగంలోకి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. 3.8 కిలో మీటర్ల రన్‌వేతో విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అలాగే, నేషనల్ హైవేకి సమాంతరంగా మత్స్యకార గ్రామాలను అనుసంధానం చేస్తూ విశాఖ నుంచి శ్రీకాకుళం పోర్ట్ వరకూ బీచ్ రోడ్ కూడా ఏర్పాటు చేస్తామని రామ్మోహన్ వెల్లడించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ భవిష్యత్తులో కేవలం ఏపీకే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటూ క్యాచ్‌మెంట్ పాయింట్‌గా రూపాంతరం చెందుతుందన్న ఆశాభావాన్ని రామ్మోహన్ వ్యక్తం చేశారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లాంటి సమస్యను కూడా త్వరలోనే అధిగమిస్తామని చెబుతూ ఇప్పటికి నిర్మాణం 25 శాతం పూర్తయిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎయిర్ ట్రావెల్ డిమాండ్ పెరిగిందని ఆయన మరొక ప్రశ్నకు బదులిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, అందుకే ఇటీవలి ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అయిందని వ్యాఖ్యానించారు. భోగాపురం విమానా శ్రయ నిర్మాణానికి సంబంధించి తొలుత ఏదయితే ప్లాన్ ఉందో దాని ప్రకారమే వ్యవహరిస్తామని, గత ప్రభుత్వం పక్కన బెట్టిన ఐదు వందల ఎకరాలను కూడా విమానాశ్ర యానికి అనుసంధానంగా ఉండే నిర్మాణాల కోసం వినియోగిస్తామని రామ్మోహన్ స్పష్టం చేశారు.

# 'విద్యుత్' నష్టం లక్షకోట్లు పైనే

>> రకరకాలుగా గత ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేసింది. గృహ వినియోగదారులపై 45 శాతం ఛార్జీలు పెంచారు. ఛార్జీల పెంపుతో కోటీ 53 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడ్డారు. 50 యూనిట్లు వాడిన పేదలపై వందశాతం ఛార్జీలు పెంచారు. టారిఫ్ ద్వారా రూ.16,699 కోట్లు, ట్రూ అప్ ద్వారా రూ.5,886 కోట్లు, ఇంధన ఛార్జీలు రూ.3,977 కోట్లు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో రూ.5,607 కోట్ల మేర వసూలు చేశారు. రూ.వేల కోట్ల రుణం తీసుకుని విద్యుత్ రంగంపై పెనుభారం వేశారు. ఐదేళ్లలో విద్యుత్ సంస్థల అప్పు 79శాతం మేర పెరిగింది. కొన్ని సార్లు ఉత్పత్తి నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాలు కూడా ప్రజలపై భారం మోపాయి. కోర్టు ఆదేశంతో నిర్వహణ ఛార్జీలు రూ.9వేల కోట్లు చెల్లించారు. పవన విద్యుత్‌లో చేసుకున్న 21 ఒప్పందాలు రద్దు చేశారు. అసమర్థ పాలనతో విద్యుత్ రంగం 47,741 కోట్లు నష్ట పోయింది. విద్యుత్ రంగంలో ప్రజలకు, ప్రభుత్వానికి దాదాపు రూ.1,29,503 కోట్ల నష్టం జరిగింది. సాధ్యమైనంత త్వరగా విద్యుత్ రంగాన్ని గాడిలో పెడతాం. భవిష్యత్తులో ఈవీ వాహనాలు మరింత పెరుగుతాయి. ఈవీ వాహనాల డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవాలి. టారిఫ్ నియంత్రణపై దృష్టి సారిస్తాం. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు కేంద్రం సాయం తీసుకుంటాం. వ్యవసాయ పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్లపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. థర్మల్ విద్యుత్‌ను గ్రీన్ హైడ్రోజన్‌గా మార్చేందుకు పలు సంస్థలు ముందుకొస్తున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ వస్తే మనకు అదనంగా పన్నులు వస్తాయి. రూఫ్ టాప్ సౌర శక్తి ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలపై కమిటీ నిర్ణయిస్తుంది. విద్యుత్ సరఫరాలో నష్టాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. విద్యుత్ రంగం బలోపేతానికి సాంకేతిక సాయం తీసుకుంటాం. జగన్ అహంకార వల్ల ఒక్క పోలవరం ప్రాజెక్టులోనే 4,773 కోట్ల మేర ప్రభుత్వంపై అదనపు భారం పడింది. సెకి నుంచి కొనుగోలు చేయాల్సిన 7వేల మెగావాట్ల వల్ల ఒక్క ట్రాన్స్‌మిషన్ కోసమే రూ.3,850 కోట్ల నుంచి 4,350 కోట్ల వరకు అదనంగా చెల్లింపులు చేయాల్సి వచ్చింది. గత ప్రభుత్వం చేతగాని తనం వల్ల ఊహించని కోణాల్లో విద్యుత్ సంస్థలకు నష్టాలు వస్తున్నాయి. ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ బాండ్లలో ఏపీ జెన్‌కో, ట్రాన్స్‌కోలు పెట్టుబడులు పెట్టాయంటే జగన్ ప్రభుత్వం ఎలాంటి దుష్ట ఆలోచనలు చేసిందో అర్థం అవుతోంది. అని చంద్రబాబు వివరించారు. ఏమీ తెలియని వారు అధికారంలోకి వచ్చి అహం భావంతో వ్యవహరిస్తే వ్యవస్థలన్ని నాశనం అవుతాయన్నారు. ఆజమాయిషీ లేకపోతే అధికారులు పనిచేయరు,సిబ్బంది పనిపై ఆసక్తి చూపించరన్నారు.దీనికి నేను ఎవ్వరిని తప్పుపట్టనన్నారు.ఇకనైనా విధానాల్లో మార్పు రావాలన్నారు.తమ ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక విపత్కరపరిస్థితుల్లో వచ్చిందో గమనించండి.మాకు సానుకూలరీతిలో స్పందించడం. వ్యవస్థను గాడిలో పెట్టడానికి అందరు బాధ్యతతో ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఒంగోలు ఉపాధ్యాయుడి హత్య

>> మందలించడాన్ని అవ మానంగా భావించిన విద్యార్థి ఇంటికెళ్లి కత్తితో వచ్చి క్లాస్ రూమ్‌లో కూర్చున్నాడు. రాజేశ్‌బాబు కెమిస్ట్రీ క్లాస్ చెపుతుండగా ఒక్కసారిగా కత్తితో దాడి చేసాడు. తన ఛాతీపై విచక్షణారహితంగా పొడిచాడు. ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు. రాజేశ్‌బాబుకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా టీచర్ రాజేశ్‌బాబు అంత్యక్రియలు మంగళవారం ఆయన స్వస్థలం అన్నవరప్పాడులో అంత్యక్రియలు నిర్వహించారు.



## తెలంగాణ కేడర్ ఐపిఎస్ ఏపీకి బదలీ

**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ అభ్యర్థన మేరకు, తెలంగాణ కేడర్ ఐపిఎస్ సుబ్బారాయుడును మూడు సంవత్సరాల డిప్యుటేషన్ పై ఏపీకి బదిలీ చేసేందుకు అనుమతినిచ్చిన కేంద్రం. సిబిన్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన సుబ్బారాయుడు ఐపిఎస్‌కు ఏపీలో కీలక పోస్టింగ్ దక్కనుందని సమాచారం.



## అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా సాంబశివ ప్రతాప్

**అమరావతి, జూలై 9, ప్రభాతవార్త ప్రతినిధి:** అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా ఇవన సాంబశివ ప్రతాప్ నియమితులయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, తిల్లపూడి గ్రామానికి చెందిన సాంబశివ ప్రతాప్ ఉమ్మడి హైకోర్టులోనూ, విభజిత ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. బిఎస్సీ బిఎల్, డిపిఎం పూర్తిచేశారు. ఉన్నత న్యాయ స్థానంలో 40సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేస్తునానరు. 1996-2002 మధ్య మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా ఆంధ్రా రీజియన్ మునిసి పాలిటీలకు సేవలు అందించారు. 2016-2019 ఉమ్మడి హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా (జి.పి)గాపనిచేశారు.



మంగళవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

## ప్రధాని మోడీకి రష్యా అత్యున్నత పౌరపురస్కారం

>> మని మోడీ అన్నారు. పుతిన్ నాయకత్వంలో భారత రష్యాల సంబంధాలు మరింత పటిష్టం అయ్యాయని ఇరుదేశాల ప్రజలమధ్య కూడా భాగస్వామ్యం మరింత పెరుగుతుందని మోడీ అన్నారు. భారత్ రష్యా భాగస్వామ్యం ఎంతో సంక్లిష్టమైనదని, శాంతిసుస్థిరతపైనే రెండుదేశాలకు ఎంతో నమ్మకం ఉందని ఈదిశగా ఉభయులం నిర్మాణాత్మక కృషిచేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ఈదిశగానే పనిచేస్తామని ప్రధాని అన్నారు. మోడీకి ప్రధానంచేసిన 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోసిల్ ది ఫస్ట్ కాల్డ్'ను 1698లో ఏర్పాటుచేసారు. సార్‌పీటర్‌ది గ్రేట్ ఈ అవార్డును సెయింట్‌ఆంద్రూ గౌరవర్థాం ఏర్పాటుచేసారు. సెయింట్ ఆంద్రూ మొట్ట మొదటి జీసస్ అపోసిల్,రష్యా ప్యాట్రన్ సెయింట్ అని చెపుతారు. ప్రధానిమోడీకి ఈ పౌరపురస్కారం గ్రాండ్ హాల్ ఆఫ్‌ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆంద్రూ వేదికగానే జరిగింది.

## రైల్వే లంచంకేసులో మరో పెద్ద చేప

>> రైల్వే బోర్డు అర్ధాంతరంగా సెంట్రల్ రైల్వేలోని నాగ్‌పూర్ డివిజన్‌కు బదిలీ చేయడంతో ఆయన నాగ్ పూర్ వెళ్లి పోయారు. కాగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ఇటీవల సిబిఐ నిర్వహించిన దాడుల్లో డిఆర్ఎం వినీత్ సింగ్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు, అప్పటి సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేషన్‌గా పని చేస్తున్న అక్కిరెడ్డి సహా మరో ఇద్దరు కింది స్థాయి సిబ్బందిని సిబిఐ అధికారులను అదుపులో తీసుకుని ప్రాథమిక విచారణ అనంతరం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచుగా న్యాయ స్థానం వారందరికి 14 రోజుల రిమాండ్ విధించింది. అయితే సిబిఐ విచారణలో నాగ్ పూర్‌కు బదిలీపై వెళ్లి అత్యున్నత అధికారి పాత్ర కూడా ఉందని తేలడంతో సిబిఐ అధికారుల బృందం నాగ్ పూర్ వెళ్లి ఆయనను కూడా విచారిస్తున్నట్లు సమాచారం ఈ విచారణ అనంతరం ఏం చర్యలు ఉంటాయోనని స్థానిక అధికారులు, సిబ్బంది క్షణంక్షణం బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు.

## బ్యాంకర్లు ప్రోత్సహించాలి

>> రూ.87,000 కోట్లు లక్ష్యం. అంటే 6 శాతం అధికంగా రుణాలు ఇవ్వాలని ప్రణాళికలో స్పష్టీకరించినట్లు వివరించారు.గృహ నిర్మాణానికి రూ.11500 కోట్లు రుణాలు ఇచ్చేందుకు ప్రణాళిక. సాంప్రదాయేతర ఇంధన సెక్టార్ కు రూ.8000 కోట్లు రుణ ప్రాణాళిక సిద్దం. ప్రధాన అంశాలపై మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, బ్యాంకర్లతో సబ్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం. .వ్యవసాయంలో సాగు ఖర్చులు తగ్గించడం, కౌలు రైతులకు సులభంగా రుణాలు అందించడం, మెరుగైన పంటల బీమాను అందుబాటులోకి తేవడం. . పి 4 విధానం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన ప్రాజెక్టులు, ప్రణాళిక చేపట్టడం,డిజిటల్ లావాదేవీల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడం,స్కిల్ డవల్మెంట్ కు చర్యలు తీసుకోవడం, సంపద సృష్టించే, జిఎస్ డిపి పెంచే రంగాలకు తగు ప్రోత్సాహం ఇవ్వడంపై మంత్రులు, బ్యాకర్లు, ఆయా రంగాల నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసామన్నారు.గత ప్రభుత్వ అనుసరించిన ఆర్థిక విధానాలు. ఇతరంశాల కారణంగా రైతాంగం ఇబ్బంది పడిందని,ఇకపై ఆ పరిస్దితి ఉండకూడదన్నారు. కీలకంగా కౌలు రైతులకు అండగా నిలవాలన్నారు. గత ప్రభుత్వ అనుచిత విధానాలు కారణంగా కుదేళు అయిన రంగాల్లో ప్రధానమైనది వ్యవసాయం అన్నారు.ఎస్.ఎల్.బీ.సీ సమావేశంలో 4వ సారి ముఖ్యమంత్రి అయిన సీఎం చంద్రబాబు నాయుడుకు బ్యాంకర్లు శుభాకాంక్షలు తెలిపారు.వ్యవసాయ శాఖా మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు మాట్లాడుతూ ఉద్యానం,ఆక్వారంగాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలన్నారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్దిలో బ్యాంకర్లు ట్రస్టెడ్ పార్టనర్స్ కావాలన్నారు.ఈ సమావేశంలో యూనియన్ బ్యాంకు కార్య నిర్వాహక సంచాలకులు సంజయ్‌రుద్ర. ఎస్ఎల్‌బిసీ కన్వీనర్ సీవిఎన్ భాస్కర్ పాల్గొన్న తదితరులు పాల్గొన్నారు.ఇక ఏపీలో రూ.5.4 లక్షల కోట్లతో రుణప్రణాళికను అమలు చేసేం దుకు ఎస్ఎల్‌బీసీ ఆమోదం తెలిపింది.

## రాజమహేంద్రవరం అభివృద్ధికి దీర్ఘ ప్రణాళిక

>> బ్రిడ్జిపై సుందరీకరణ పనులను చేపట్టడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి పాదాచారులకు అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రతిపాదనలు సిద్ధం చేసు _న్నట్లు తెలిపారు. అంతరా _తీయ స్థాయిలో రాజమహేంద్రవరం పర్యాటకపరంగా ఒక ప్రత్యేక గురి _ంపు తీసుకొచ్చే దిశగా ఆలోచన చేపట్టడం అందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందన్నారు. పర్యాటకపరంగా తూర్పుజిల్లా ప్రధాన రాజమహేంద్రవరం రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేలా, పర్యాటక పరంగా అన్ని చర్యలు తీసుకోవడం కోసం స్థానిక ప్రజా ప్రతినిధుల సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. దక్షిణ కాశీగా పేరొందిన ఈ ప్రాంత అభివృద్ధి, గోదావరి నది పరిరక్షణ, రానున్న 2027 గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించడంలోనూ చేపట్టవల్సిన ప్రణాళికలపై ప్రజాప్రతినిధులు అధికారులతో తొలి సమావేశం నిర్వహించామన్నారు. ఎంపి పురందేశ్వరి, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసులు అధికారులతో కలిసి ఘాట్లను సందర్శించి పర్యవేక్షణ చెయ్యడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం పర్యాటక పరంగా మంచి అవకాశం ఉన్న దృష్ట్యా, పర్యాటకానికి పెద్ద పీట వేసేలా గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధి, ఇకో టూరిజం, టెంపుల్ టూరిజం, మెడికల్ టూరి జంను కలుపుకుని సమగ్ర పర్యాటక అభివృద్ధి సామర్ధ్య విధానంలో అభివృద్ధి చేసే ఆలోచన చెయ్యడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రపంచ పర్యాటకులు ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని, రానున్న రోజుల్లో దశల వారీ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆ మేరకు అడుగులు వేయనున్నట్లు తెలిపారు. 2027 నాటికి ఈ ప్రాంతాన్ని సుందరంగా తయారు చేయడమే లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తు _న్నట్లుల మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాటాడుతూ రానున్న 2027 గోదావరి పుష్కరాలను దృష్టి _లో ఉంచుకుని సాంస్కృతిక ఆధ్యాత్మిక కేంద్రం రాజమహేంద్రవరం మరింత సుందరంగా తీర్చిదిద్దే వినాయకులపై పర్యాటక శాఖ మంత్రి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ప్రాథమికంగా చర్చించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రహదారుల అభివృద్ధి, నగరానికి వచ్చే సందర్శకులకు మౌలిక సదుపాయాలపై చర్చించామన్నారు. రానున్న పుష్కరాలకు భక్తులు తాకిడి ఎక్కువ స్థాయిలో ఉండే అవకాశం ఉన్న దృష్ట్యా అందుకని చర్యలు అంశాలపై కూలంకషంగా చర్చించామన్నారు. రెవెన్యూ, పోలీస్, నగరపాలకసంస్థ, ఆర్‌అండ్‌బి, పర్యాటకశాఖ, ఇరిగేషన్ శాఖ తదితర అన్ని సమావేశాలతో సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ ఆయా శాఖలతో సమీక్ష నిర్వహించి నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా పరిరక్షణ మంత్రి సమక్షంలో సమీక్ష నిర్వహించి నిధులు విషయమై తగిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు.

కేవలం గోదావరి పుష్కరాలు నేపథ్యంలో కాకుండా రాజమహేంద్రవరం అత్యంత ప్రాధాన్యత కలిగిన నగరంగా 50 ప్రాంతాలను కూడా సమాంతరంగా అభివృద్ధి చేసి ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలాగా అడుగులు వేస్తామని దగ్గు బాటి పురందేశ్వరి తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, నగరపాలక సంస్థ కమీ షనర్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ కె.దినేష్‌కుమార్, జాయింట్ డైరెక్టర్ టూరిజం అధికారి వి.స్వామినాయుడు, ఎసీన ఆర్ఎంసి జి.పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చవితి ఉ.7.52
మఖ ఉ.10.14
వర్జ్యం రా.7.11-8.58,
దు.ఉ.11.54-12.46
శుభసమయం : ఉ.9.00-9.20,
సా.5.50-6.35
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**వృషభం :** నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** నూతన వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. పలుకబడి కలిగిన వ్యక్తులను కలుస్తారు.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**తుల :** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు. సంతానం నుండి ధనవస్తు లాభాలు.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. విద్యా, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మీనం :** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:09/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- ND 147812
2nd Prize Rs.1000000/- 478356
3rd Prize Rs.7000/- 97720
4th Prize Rs.3500/-
12085 12798 35817 44422 50619
70082 72330 84141 88998 97135
5th Prize Rs.200/-
0244 0514 3967 4730 4756
4808 5464 7499 8481 9621
6th Prize Rs.100/-
0053 0151 0949 0971 1401
2102 3724 6232 7327 8780
7th Prize Rs.50/-
061 199 275 347 410
554 670 750 842 943
8st Prize Rs.100000/- 147812
9st Prize Rs. 50000/- 47812
10st Prize Rs. 30000/- 7812
11st Prize Rs. 1000/- 812
12st Prize Rs. 100/- 12
13st Prize Rs. 10/- 2

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SA 889313
2nd Prize Rs.1000000/- 883593
3rd Prize Rs.7000/- 29672
4th Prize Rs.3500/-
01745 13327 42130 63146 69961
79011 80970 86932 90986 95027
5th Prize Rs.200/-
0457 1270 4451 4662 5131
6130 6377 7378 8479 9299
6th Prize Rs.100/-
0692 0869 2171 2326 3142
5276 5330 5453 6489 8809
7th Prize Rs.50/-
096 143 237 350 481
540 607 752 875 909
8st Prize Rs.100000/- 889313
9st Prize Rs. 50000/- 89313
10st Prize Rs. 30000/- 9313
11st Prize Rs. 1000/- 313
12st Prize Rs. 100/- 13
13st Prize Rs. 10/- 3

DrawDate on:09/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KL 927893
2nd Prize Rs.1000000/- 267517
3rd Prize Rs.7000/- 95544
4th Prize Rs.3500/-
09263 10317 10427 33076 36707
53523 53894 56707 81178 93679
5th Prize Rs.200/-
2246 3479 4383 4639 5418
5698 6675 7813 8041 9027
6th Prize Rs.100/-
1361 1921 2084 4028 4983
5674 6032 6510 7012 7942
7th Prize Rs.50/-
080 175 228 370 476
528 628 763 871 954
8st Prize Rs.100000/- 927893
9st Prize Rs. 50000/- 27893
10st Prize Rs. 30000/- 7893
11st Prize Rs. 1000/- 893
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- SK 280969
2nd Prize Rs.1000000/- 127659
3rd Prize Rs.7000/- 48261
4th Prize Rs.3500/-
04902 19509 21881 37322 44348
51365 54882 79682 87282 92573
5th Prize Rs.200/-
0481 2114 3985 4533 4683
5678 6108 6499 7269 9896
6th Prize Rs.100/-
0571 1579 2959 4808 5013
6015 6071 6928 7052 9634
7th Prize Rs.50/-
035 143 263 390 486
538 658 776 835 931
8st Prize Rs.100000/- 280969
9st Prize Rs. 50000/- 80969
10st Prize Rs. 30000/- 0969
11st Prize Rs. 1000/- 969
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

DrawDate on:09/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- EJ 418625
2nd Prize Rs.1000000/- 519805
3rd Prize Rs.7000/- 16987
4th Prize Rs.3500/-
07399 32987 52453 55685 61851
75552 83073 99802 99824 99832
5th Prize Rs.200/-
0270 0581 0700 1138 1756
2049 3191 4777 6127 8961
6th Prize Rs.100/-
1672 2546 3691 4426 5071
5513 5646 6345 7715 8663
7th Prize Rs.50/-
021 137 234 318 469
510 678 753 826 927
8st Prize Rs.100000/- 418625
9st Prize Rs. 50000/- 18625
10st Prize Rs. 30000/- 8625
11st Prize Rs. 1000/- 625
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- KB 073166
2nd Prize Rs.1000000/- 993409
3rd Prize Rs.7000/- 80267
4th Prize Rs.3500/-
03623 12783 21284 32201 38943
52780 65428 78054 80924 81396
5th Prize Rs.200/-
0187 2488 2784 3148 4754
5024 6439 8978 9583 9974
6th Prize Rs.100/-
1872 2429 2935 2962 4332
5356 8021 8606 8921 9669
7th Prize Rs.50/-
043 105 260 380 491
558 667 751 820 925
8st Prize Rs.100000/- 073166
9st Prize Rs. 50000/- 73166
10st Prize Rs. 30000/- 3166
11st Prize Rs. 1000/- 166
12st Prize Rs. 100/- 66
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:09/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 872929
2nd Prize Rs.7000/- 65610
3rd Prize Rs.3500/-
15714 22195 38201 38259 66144
69888 73877 78538 84112 94838
4th Prize Rs.200/-
1708 2956 3751 4172 5035
5130 5195 8439 8756 9798
5th Prize Rs.100/-
0103 2212 2850 4978 5030
6638 6760 7081 8959 9636
6th Prize Rs.50/-
038 180 258 337 469
520 699 770 836 923

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 714108
2nd Prize Rs.7000/- 30932
3rd Prize Rs.3500/-
17603 18423 21104 35840 38915
40814 47706 73037 86120 94632
4th Prize Rs.200/-
1225 3680 3965 4038 4760
4824 4937 5347 6585 8522
5th Prize Rs.100/-
0112 0934 2231 2368 2777
3026 4538 6036 6342 8491
6th Prize Rs.50/-
054 131 256 311 424
506 624 745 836 913

DrawDate on:09/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 955513
2nd Prize Rs.7000/- 27255
3rd Prize Rs.3500/-
10772 11177 15609 28532 48435
60243 69376 73115 76952 97386
4th Prize Rs.200/-
0853 2571 3529 3971 4608
4963 5019 7651 7759 9518
5th Prize Rs.100/-
0355 0361 1609 4341 5131
5156 6064 6578 7790 8860
6th Prize Rs.50/-
068 139 220 373 485
549 606 738 891 975

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 772604
2nd Prize Rs.7000/- 78910
3rd Prize Rs.3500/-
06388 10405 12115 12941 16292
20021 30867 47526 56251 97868
4th Prize Rs.200/-
0920 3685 3934 4474 4723
6089 6102 8263 9030 9701
5th Prize Rs.100/-
1254 1547 2245 3489 6151
6315 8314 8340 8490 9548
6th Prize Rs.50/-
010 141 271 371 497
556 678 769 869 992

DrawDate on:09/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 347925
2nd Prize Rs.7000/- 82247
3rd Prize Rs.3500/-
14736 25154 36313 47168 58709
69265 69776 71689 82658 93340
4th Prize Rs.200/-
0399 1056 2831 3584 4047
4252 8089 9104 9147 9188
5th Prize Rs.100/-
1313 2932 2946 3892 4140
4809 5596 6862 6932 7984
6th Prize Rs.50/-
044 136 241 332 482
518 674 752 863 916

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 135934
2nd Prize Rs.7000/- 79676
3rd Prize Rs.3500/-
13421 24464 35676 46332 57398
68800 79194 81968 92428 92997
4th Prize Rs.200/-
2817 2851 3609 6168 7250
7266 7274 7613 8709 9212
5th Prize Rs.100/-
0643 1177 1453 4726 5099
6570 6606 7313 7785 9711
6th Prize Rs.50/-
074 159 270 354 470
547 608 708 873 929

## సిబిఐ దాడులు.. విజిలెన్స్ తనిఖీల పర్వంలో కళంకిత రైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల బదలీలు..

- పెండింగ్ కేసులు సహా అప్పగించాలని ఆదేశం

**గుంతకల్లు రైల్వే, జూన్ 09 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో వివిధ సెక్షన్లలో పని చేస్తున్న కొందరు కళంకిత వెల్ఫేర్ఇన్స్‌పెక్టర్లను ఆఘమేఘాల మీద బదిలీలు చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లతోపాటు మరికొందరు వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లను కూడా అధికారులు బదిలీలు చేశారు. వారి ఆధీనంలో ఉన్న పరిష్కారం అయిన, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, ఫైళ్లను సైతం, రిలీవర్‌లకు అప్పగించాలని ఆదేశించారు. బదిలీలైన వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లు.. సీనియర్ డిపిఓ కార్యాలయంలోని కాన్ఫిడెన్షియల్ సెక్షన్‌లో ఎస్‌డబ్ల్యుఐగా పని చేస్తున్న ఆర్.బాలరాజు చౌదరి ఆర్‌టిఐ సెక్షన్‌కు బదిలీ చేశారు. అక్కడ పని చేస్తున్న సురేష్‌ను మట్మారీహాగరి సెక్షన్‌కు బదిలీ చేయగా, అక్కడ పని చేస్తున్న మోహనరంగ కాన్ఫిడెన్షియల్ సెక్షన్‌కు బదిలీ చేశారు. అలాగే డోన్ సెక్షన్ చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న ఆర్.రాజేష్ ప్రసాద్‌ను తాడిపత్రి సెక్షన్‌కి బదిలీ చేయగా, అక్కడ పని చేస్తున్న సుదర్శన్‌ను డోన్ సెక్షన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా మరో ముగ్గురు అంకితం వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లను కూడా బదిలీలు చేసే అవకాశం ఉన్నప్పటికీ పాలనాపరమైన కారణాల వల్ల వీరి బదిలీలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అయితే ప్రస్తుతం రైల్వే డివిజన్‌లో కొనసాగుతున్న సిబిఐ దాడులు, విజిలెన్స్ తనిఖీల పర్వం నేపథ్యంలో వీరిని కూడా బదిలీలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## మా ప్రభుత్వంలో దాడులు చేసే సంస్కృతి లేదు

- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి



**కడప, జూలై 09, ప్రభాతవార్త బ్యూరో:** ప్రభుత్వం అంటే ప్రజలకు సేవ చేసి వారి మన్ననలు పొందే విధంగా ఉండాలే కాని గత ప్రభుత్వం లాగా దాడులు చేసే విష సంస్కృతి టిడిపి ప్రభుత్వంలో ఎప్పుడు లేదని రాష్ట్ర రవాణా, ఆర్‌టీసీ,యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సభా భవనంలో సర్వసభ్య సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే 5 ఏళ్లలో ప్రజల్లో మంచి ప్రభుత్వం అనిపించుకునేల మా ప్రభుత్వ పరిపాలన ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లాల్లో యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఒకటవ తేదిన 65 లక్షల పెన్షన్లను ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైసీపీ నిరుద్యోగుల పొట్టకొట్టిందని గుర్తుచేశారు.
టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిగా డిఎస్సీ విడుదల నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా విస్మరించిందని మా ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పూర్తి చేసి మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జాతికి అంకితం చేస్తాడన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించినందుకు వారికి ఎంత చేసిన తక్కువేనన్నారు.
స్థానిక సంస్థల బలోపేతానికి రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తామన్నారు.

## నూతన ఒరవడి సృష్టిస్తున్న నారా లోకేష్ 'ప్రజాదర్బార్'



**మంగళగిరి,జూలై 9,ప్రభాతవార్త :** ఉండవల్లిలోని నివాసంలో విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" నూతన ఒరవడితో ముందుకు సాగుతోంది. మస్యలు విన్న వించేందుకు వచ్చిన ప్రజలను నమస్కారం తాతయ్య,నమస్కారం అమ్మ, నమస్కారం చెల్లీ అంటూ ఆతీ ్మయంగా పలకరి స్తున్న యువనేత..వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు.గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినవారిని బారికేడ్లతో నిలువరించి అనేక ఇబ్బందులకు గురిచేశారు. నేడు ప్రజా ప్రభుత ్వంలో ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులు స్వీకరించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది ఆదేశాలు జారీచేశారు.14వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళ గిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**-- ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలి**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కొంతమంది ఆయాలు,పారిశుద్ధ్య కార్మికులను గత ప్రభుత్వం అర్థాంతరంగా తొలగించిందని,ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని విజయవాడకు చెందిన ఏపిజిసీఏఎస్ యూనియన్ ప్రతి నిధులు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో 9ఏళ్ళుగా విధులు నిర్వహిసు ్తన్నామని పాఠశాలల విలీనం వల్ల పని ఒత్తిడి పెరిగిందని తమ సమస్యలను మంత్రిదృష్టికి తీసుకొచ్చారు.కనీసం వేతనం అమలుచేయడంతో పాటు అకారణంగా విధుల నుంచి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఆయాలు, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను విన్న మంత్రి లోకేష్..పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

**- తాగునీటి సమస్యను పరిష్కరించాలి**

పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం మెల్లంపూడికి చెందిన సీహెచ్ వెంకటేశ్వర్లు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తిచేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన సతీమణి వైద్యఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని మంగళగిరి హుడా కాలనీకి చెందిన షేక్ మౌలాలి కోరారు.దశాబ్ధాలుగా పెండింగ్‌లో ఉన్న తాడేపల్లి కృష్ణా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీతం బకాయిలను చెల్లి ్లంచేలా చర్యలు తీసుకోవాలని కేసి వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.తమ ప్రాంతంలో తాగునీటి సరఫరాతో పాటు వీధిలైట్లు ఏర్పాటుచేయాలని ఆత్మకూరులోని సీతారామా అపార్ట్‌మెంట్ వాసులు విజ్ఞప్తి చేశారు.ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి,తక్షణమే వైస్ చాన్సలర్ ను నియమించాలని విశాఖకు చెందిన ఏపి బిసి సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.తిరుపతి జిల్లా నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న తనను గత ప్రభుత్వం అకారణంగా తొలగించిందని,తిరిగి ఉద్యోగం కల్పించాలని ఎన్.మహేశ్వరీ కోరారు.
శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో అధ్యాపకుడిగా పనిచేస్తున్న తనకు మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపచేయాలని డిసి ఉసూ ్నరు సాహెబ్ కోరారు.గుంతకల్లు నియో జకవర్గ ్గం కసాపురం గ్రామంలో నిరుప యోగంగా ఉన్న వాటర్ ట్యాంక్‌కు మరమ్మత్తులు చేయించి 8గ్రామాల ప్రజలకు తాగునీటి వసతి కలి ్పంచాలని వై.జీవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.మూడేళ్ళ సర్వీస్ పూర్తిచేసుకున్న దివ్యాంగ ఉద్యోగులకు సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలని విజయవాడకు చెందిన ఏపిజిఐఎస్ డబ్ల్యుఎస్ దివ్యాంగ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. ఆర్ఎంపి,పిఎంపిలకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఇప్పటికే శిక్షణ పూర్తిచేసుకున్న వారికి పరీక్ష నిర్వహించాలని,అర్హత పత్రాలు మంజూరు చేయాలని లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు.

## దక్షిణ మధ్య రైల్వే కొత్త సిపిఆర్‌ఒగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్



**గుంతకల్లు రైల్వే, జులై 09 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే నూతన ముఖ్య పౌరసంబంధాల అధికారిగా ఎ.శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలోని రైల్ నిలయంలో మంగళశారం జరిగిన కార్యక్రమంలో ఆయన సిపిఆర్‌ఓగా బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శ్రీధర్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2011లో జాతీయ స్థాయిలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన భారతీయ రైల్వేలోని ఇండియన్‌రైల్వే ట్రాఫిక్ సర్వీసెస్ (ఐఆర్‌టిఎస్)క్యాడర్‌ను ఎంపిక చేసుకొన్నారు. బరోడాలోని రైల్వే స్టాఫ్ కాలేజ్ (నేషనల్ అకాడమీ ఆఫ్ ఇండియన్ రైల్వేస్)లో శిక్షణ అనంతరం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని భద్రాచలం, రావ ్గుండంలలో ఏరియా అధికారిగా, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలో సీనియర్ స్కేల్ హోదాలో డిసిఎంగా, సికింద్రాబాద్ డివిజన్‌లో డిఓఎంగా పని చేస్తూ, అనంతరం జెఏ గ్రేడ్ పదోన్నతిపై నాందేడ్ సీనియర్ డిఓఎంగా, జోనల్ ప్రధాన కేంద్రంలో ప్లానింగ్, ఫోయిస్ విభాగం డిప్యూటీ సిఓఎంగా, డిప్యూటీ జనరల్ మేనేజర్ (జనరల్)గా పనిచేస్తూ ప్రస్తుతం సిపిఓగా నియమితులయ్యారు. కాగా ఇక్కడ పని చేస్తున్న రాకేష్‌ను ఎస్‌డిజిఎం కార్యాలయంలో ట్రాఫిక్ విభాగం డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ అధికారిగా బదిలీ చేశారు. ప్రస్తుతం డిపూ ్యటీ సివిఓ (టి)గా పని చేస్తున్న అనితా బరిక్‌ను హైదరాబాద్‌లోని కంటైనర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాలో సీనియర్ జనరల్ మేనేజర్‌గా డిప్యూటేషన్‌పై బదిలీ చేయగా, కోట్ల ఉదయ్ నాద్‌ను జనరల్ అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో డిజిఎం (జి)గా సర్దుబాటు చేశారు.

## కిడ్నీ రాకెట్‌పై హోంమంత్రి అనిత తీవ్ర అసహనం, ఇటువంటి అమానవీయ చర్యలు సహించం

-ఆసుపత్రిపై చర్యలకు ఆదేశాలు

**విజయవాడ.జూలై 9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో కిడ్నీ రాకెట్ వ్యవహారంపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు కలెక్టర్, ఎస్పీ, విజయవాడ సీపీతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. డబ్బులు ఆశ చూపి కిడ్నీ కొట్టేసిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు నిఘా పెట్టాలని చెప్పారు. బాధితుడి ఫిర్యాదుపై హోంమంత్రి ఆదేశాలతో పోలీసులు విచారణ చేపట్టారు. విజయవాడ కేంద్రంగా ఇటీవల కిడ్నీ రాకెట్ ముఠా మోసాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్థిక ఇబ్బందులతో కిడ్నీ విక్రయానికి అంగీకరిస్తే..కిడ్నీ తీసుకున్న తర్వాత డబ్బులు ఇవ్వకుండా తనను మోసం చేశారని గుంటూరు జిల్లా కొండా వెంకటప్పటయ్యకాలనీకి చెందిన బాధితుడు మధుబాబు వాపోయారు. ఆయన గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి చర్యలు సహించమన్నారు.

## కలెక్టర్ చొరవతో మూడు సంవత్సరాల తర్వాత కన్నతల్లిని చేరిన బాలుడు

డిసిపియు, పోలీస్, ఐసిడిఎస్, సిడబ్ల్యుసి సిబ్బందిని అభినందించిన కలెక్టర్ వెట్రిసెల్వి



**ప్రభాతవార్త: ఏలూరు జిల్లా:** మూడు సంవత్సరాల క్రితం ఇంటి నుండి తప్పిపోయి హౌరాలో హాస్టల్ ఉన్న బాలుడిని గుర్తించి ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కృషితో బాలుడి తల్లికి అప్పగించిన సంఘటన వెలుగుచూసింది. ఇన్నేళ్ళకు కన్న కొడుకు తిరిగి తన చెంతకు రావడంతో ఆ తల్లి కళ్ళల్లో కోటికాంతులు కనపడ్డాయి. పశ్చిమ బెంగాల్ హౌరాకి చెందిన డిసిపియు,పోలీస్,ఐసిడిఎస్, సిడబ్ల్యుసి సిబ్బంది కృషితో మూడు సంవత్సరాల తర్వాత ఓ బాలుడు తన కన్న తల్లి వద్దకు తిరిగి చేరిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది.ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలానికి చెందిన 12 సంవత్సరాల బాలుడు అలిగి 2021లో ఇంట్లోంచి వెళ్ళిపోయాడు అయితే కొడుకు ఇంటి నుంచి వెళ్ళిపోయిన తల్లి ఎవరికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. ఎవరైనా అడిగిన బంధువుల ఇంటికి వెళ్ళాడు అని చెప్పేది.అయితే ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలోని ఇంటి నుండి వెళ్లిపోయిన ఆ బాలుడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరా రైల్వే స్టేషన్లో ప్రత్యక్షం అయ్యాడు. ఒంటరిగా, అనుమానితుడుగా ఉన్న బాలుడిని గమనించిన రైల్వేశాఖ పోలీస్ సిబ్బంది బాలుడుని చేరదీసి హౌరాలోని స్థానిక "ఐటిఐఎన్‌డిఎ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ" అనే చైల్డ్ కేర్ సంస్థలో బాలుడిని జాయిన్ చేశారు. అనంతరం ఇటీవల హౌరాలోని డిసిపియు, సిడబ్ల్యుసి అధి ్కారులు "ఘర్ పోర్టల్"లో వివరాలు నమోదు చేస్తూ ఉండ గా అతడు ఇచ్చిన అస్పష్టమైన సమాచారంతో బాలుడిది ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలోని ఏలూరు జిల్లా అని ప్రాథమికంగా గుర్తించిన హౌరా అధికారుల బృందం ఏలూరు జిల్లా బాలల సంరక్షణ అధికారి సూర్య చక్రవేణిని ఫోన్లో సంప్రదించి బాలుడు వివరాలు తెలుసుకునేలా వీడియో కాల్ ఏర్పాటు చేశారు.బాలుడుతో మాట్లాడిన ఏలూరు జిల్లా డిసిపిఓ అతని తల్లిదండ్రుల పేర్లు, ఊరు వంటి వివరాలు ఏమన్నా కొన్ని గుర్తుచేసుకోమని కోరగా తాను కె.ఆర్.పురం పరిధిలోని కోయ గిరిజన వర్గానికి చెందిన వాడినని బాలుడు తెలిపారు. దీనితో ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశాలతో జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.పద్మావతి పర్యవేక్షణలో జిల్లా డిసిపిఓ సూర్య చక్రవేణి ఆధ్వర్యంలో బాలుడి ఫోటోతో ఏలూరు జిల్లాలోని ఐసీడీఎస్, సిడిపిఓల సిబ్బంది సమన్వయంతో పాటు గిరిజన హాస్టళ్లు సహా పలు గ్రామాల్లో విచారణ చేపట్టారు చివరకు బుట్టాయిగూడెంలో బాలుడి తల్లిని గుర్తించారు. అనంతరం బుట్టాయిగూడెం చేరుకున్న సిబ్బంది బాలుడి తల్లికొడుకులతో గ్రూప్ వీడియో కాల్ ఏర్పాటు చేసారు దీనితో బాలుడు తల్లిని గుర్తించడంతో ఆ బాలుడిని ఏలూరు జిల్లా పంపేందుకు అవసరమైన పత్రాలు సమర్పించాలని హౌరా పోలీసు అధికారులను కోరగా సంబంధిత వివరాలను పంపారు.దాంతో బాలుడిని ఏలూరు జిల్లాకు పంపించేలా అనుమతి ఇస్తూ హౌరా బాలల సంరక్షణ సమితి వారు ఉత్తర్వులు జారీ చేసారు. ఈ నేపథ్యంలో జూలై,8వ తేదీ సోమవారం ఉదయం సంబంధిత అధికారుల పర్యవేక్షణలో బాలుడిని రైలు ప్రయాణం ద్వారా సిబ్బంది ఏలూరుకు తీసుకువచ్చి శనివారపుపేటలోని జిల్లా బాలల సంరక్షణ సమితి ముందు హాజరు పరిచారు.అనంతరం ఉదయం కలెక్టర్ సమక్షంలో బాలుడిని తల్లికిఅప్పగించారు.

## తిరుపతి పాస్‌మనోవికాస్ కేంద్రంలో ప్రబలిన డయేరియా

- ఇద్దరు మానసిక దివ్యాంగులు మృతి

**తిరుపతిహెల్త్,జులై 9ప్రభాతవార్త:** తిరుపతి పద్మావతిపురంలోని పాస్ స్వచ్ఛందసంస్థ పాస్ మనోవికాస్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక ఆశ్రమపాఠశాలలో డయేరియా(అతిసారవ్యాధి) ప్రబలి ఇద్దరు మానసిక వికలాంగ యువకులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం సాయంత్రం ఉన్నఫళంగా కేంద్రంలోని 16మంది డయేరియా వ్యాధి బారిన పడ్డారు. వీరిని హుటాహుటిన కేంద్రం నిర్వాహకులు సిబ్బంది చికిత్స నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు. రుయా డయేరియా వార్డులో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఇద్దరు మానసిక దివ్యాంగ అనాథ యువకులు గణపతి(30), శేషాచలం(15) మృతి చెందారు. దీంతో అక్కడ మరింత ఉద్రిక్తత ,ఆందోళనకర పరిస్థితులు మారాయి. డయేరియా బారిన మానసిక వికాస్ కేంద్రం ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలోని దివ్యాంగులు డయేరియా బారిన పడి చికిత్స పొందుతున్న సమాచారం అందుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు,ఆశ్రమ పాఠశాల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణమూర్తి రుయాకు చేరుకున్నారు. డయేరియా బారిన పడి మృతి చెందిన ఇద్దరు మానసిక దివ్యాంగుల మృతదేహాలను పరిశీలించారు. అనంతరం వార్డులో చికిత్స పొందుతున్న మరో 14మంది దివ్యాంగులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని రుయా సూపరింటెండెంట్ రవిప్రభును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ఆశ్రమపాఠశాలలో బోజనం కలుషితమై ఉంటుందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఆదివారం ఉదయం నుండి కొంతమంది దివ్యాంగులు వాంతులు,విరేచనాలతో బాధపడటంతో వారికి పాఠశాల వైద్యులు వైద్యచికిత్సలు చేశారు. అయినా కోలుకోలేకపోవడంతో సోమవారం మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత 16మంది మానసిక దివ్యాంగులు డయేరియా బారిన పడటం విచారకరం. కాగా తీవ్ర అనారోగ్యపరిస్థితులు ఉన్న మరో ఇద్దరిని మెరుగైన వైద్యంకోసం స్విమ్స్‌కు తరలించారు. జిల్లా



యంత్రాంగం ఆశ్రమపాఠశాలను సందర్శించి అక్కడ డయేరియా ప్రబలకుండా పారిశుధ్యం చర్యలు, బ్లీచింగ్ చల్లడం చేశారు. ఆశ్రమంలో ఉన్న మిగిలిన మానసిక దివ్యాంగులు డయేరియా వ్యాధిన బారిన పడకుండా ప్రత్యేక మెడికల్‌క్యాంపు ఏర్పాటుచేసి వైద్యచికిత్సలందిస్తున్నారు. 72మంది అనాథ దివ్యాంగులు ఆశ్రయ పాఠశాలలో ఆశ్రయం పొందుతున్నారు. మంగళవారం సాయంత్రానికి పరిస్థితి అదుపులోకి వచ్చిందని వైద్యులు తెలిపారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- ఉదయం 11గంటలకు సర్వదర్శనానికి అనుమతి



**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఉదయం 11గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది.

## సామాన్యభక్తులకు మరింత సంతోషకర దర్శనం అమలుచేయాలి

- ఆలయంలోపల క్యూలైన్ల తీరుపై ఇఒ శ్యామలరావు ఆరా



**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులు స్వామిని సంతోషంగా చూశామని అభిప్రాయంతో వెనుదిరగాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు అమలుచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తులకు ఏఏ దర్శనాలకు ఎంత సమయం పడుతోంది, రోజువారీగా ఎంతమందిదర్శనం చేసు కుంటున్నారు. సర్వదర్శనం, టైమ్‌స్లాట్, దివ్యదర్శనం, శ్రీవాణి ట్రస్ట్ భక్తుల సంఖ్యను ఇఒఅధికారుల నుండి తెలుసుకున్నారు. శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు ఎన్ని టిక్కె ట్లుకేటాయిస్తున్నారు, రోజువారీగా ఎంతమంది భక్తులు దర్శనం చేసుకుం టున్నారని ప్రత్యే కంగా సమాచారం సేకరించారు. ఆలయంలో త్వరగా భక్తులకు దర్శనం చేయించేలా, సంతోషకరంగా భక్తులకు స్వామివారిని చూసేలా చూడాలని ఆదేశాలిచ్చారు. సరాసరి రోజువారీగా 70వేలమంది వరకు భక్తులకు దర్శనం చేయిస్తున్నట్లు సమాచారం తెలిపారు. ఈసంఖ్యను మరింతగా పెంచి సామాన్యభక్తులకు సత్వర దర్శనం చేయించేలా ప్రణాళికలు అమలు చేయా లన్నారు. అనంతరం తిరుమల పరిశుభ్రతపై ఇఒ శ్యామలరావు జెఇఒ గౌతమితో వర్చువల్‌గా వివరాలు రాబట్టారు. ఈ సమావేశంలో జెఇఓ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విజిఒ నందకిశోర్, ఆలయ ఏవిఎస్ఓ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికి మంచిరోజులు :జనసేన ఎమ్మెల్యేలు



**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధిదిశగా అడుగులు వేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని జనసేన ఎమ్మెల్యేలు వంశీ కృష్ణశ్రీనివాస్, వెంకటేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుందన్నారు.
మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న వాళ్ళు ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో హీరాలాల్ సమారియా

**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ హీరాలాల్ సమారియా దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## మరింత నాణ్యత, రుచికరంగా అన్నప్రసాదాలు

- త్వరలో భక్తులకు అందించేలా టిటిడి ఇఒ శ్యామలరావు కసరత్తు

**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న లక్షమంది భక్తులకు మరింత నాణ్యతతో కూడిన రుచికరమైన అన్నప్రసాదాలు తయారుచేసి అందించడమే ధ్యేయంగా అన్నప్రసాదాల విభాగం పనితీరు మారనుంది. ఇందుకు అవసరమైన కార్యాచరణను టిటిడి ఇఒ జె.శ్యామలరావు రూపొందించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం తిరుమల గోకులం అతిథి గృహంలో జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ప్రత్యేక కేటరింగ్ అధికారి శాస్త్రి, చెఫ్ నిపుణుల కమిటీ విజయ్‌విక్రమ కొటాహ్, జిఆర్‌టి హోట్స్ చెఫ్ డాక్టర్ దామోదరన్, దక్షిణ భారతదేశ చెఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు త్రిలోకచందర్, ఇండియన్ క్యులోనరి చెఫ్ సీతారాంప్రసాద్, జిఆర్‌టి



హోటల్స్‌రిసార్ట్సు చెఫ్ మనోహర్, దీపక్, హోటల్ తాజ్ జిఎం రితీష్‌చౌదరి తదితరులతో సమీక్షించారు. అన్నప్రసాదం విభాగాన్ని మరింతగా బలోపేతం చేసుకుని రోజువారీగా పలురకాల అన్నప్రసాదాలను ఏ మేరకు రుచిగా నాణ్యతతో తయారు చేయవచ్చని సూచనలు తీసుకున్నారు. ఈ సూచనలతో రానున్న రోజుల్లో మరింత రుచికరంగా అన్నప్రసాదాలు తయారుచేసి భక్తులకు అందించడమే ముఖ్య ఉద్దేశ్య మన్నారు. ప్రతిమూడునెలలకోసారి ఈ సమావేశం జరిపి అన్నప్రసాదాల నాణ్యతపై సమీక్ష ఉంటుందన్నారు.


వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

-సెయింట్ థెరిస్సా

# ప్రకృతితో చెలగాటాలొద్దు

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణాలవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పు పట్టాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస వర్తులే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణాలవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకునే నాధుడే లేకుండా పోతున్నాడు. పర్యావరణాన్ని పాడు చేయడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి తీవ్ర హానికలిగిస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు నుంచి మొదలు పెడితే కొండలను తొలిచే ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలు జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్నివిధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ చేసి విధ్వంసం కొనసాగిస్తూనే ఉన్నారు. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో యేడెనిమిదేళ్లలో భారత్ జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ముఖ్యంగా అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతి రోజూ మూడువందల ఎకరాలకు పైగా అటవీభూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గుగనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం అడవుల నుంచి యథేచ్ఛగా నరికివేస్తున్నారు. మరోపక్క స్థానిక అవసరాల కోసం అటవీ సంపదను తరలించుకు పోతున్నారు. ఇలాంటి కారణాలెన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ ఒక విధ్వంసాన్నే సృష్టిస్తున్నదని చెప్పొచ్చు. ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసి పోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్నిరకాల ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి అమలు కావడంలేదు. కాగితాలకే పరిమితమైపోతున్నది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తుందో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. డీజిల్, పెట్రోల్ వంటి ఇంధనాల వాడకం ఊహించని స్థాయిలో పెరిగిపోతున్నది. వాహన కాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా పెరుగుతున్న వాహనాల సంఖ్యకు కట్టడి చేయలేకపోతున్నారు. వాహన కాలుష్యం స్థాయి ఏటేటా పెరిగిపోతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలన్నీ కలిసి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. భారత్‌తో పాటు ఎన్నోనగరాలు వాయు, నీటి కాలుష్యంతో మునిగి తేలుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు దీవులతో సహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాటి నుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతూనే ఉన్నారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకారం ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం జరిగి వేడి కాలంలో పెరిగిపోతున్నది. గత రెండు, మూడు రోజులుగా భారత్‌లో వివిధ రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న అతిభారీ వర్షాలు అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి. జనజీవనాన్ని స్తంభింపజేస్తున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో మొన్న ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం ఏడు గంటల వరకు కేవలం ఆరు గంటల్లో రికార్డు స్థాయిలో ముప్పైసెంటీమీటర్ల వర్షం నమోదు అయింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విమానాల ప్రయాణానికి అంతరాయం కలిగింది. చివరకు రోడ్లన్నీ చెరువులను తలపించడంతో శాసనసభ సమావేశాలకు గౌరవసభ్యులు హాజరు కాలేకపోవడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. అసోంలో వరదల కారణంగా అరవై ఐదు లక్షల మందికిపైగా కష్టాలపాలు కాగా అరవైమందికిపైగా మృత్యువాతపడ్డారు. ఉత్తరాఖండ్‌లో వర్షాల కారణంగానే రహదారులు నీట మునిగి కొండచరియలు విరిగిపడి అనేక ప్రాంతాల్లో రవాణా స్తంభించిపోయింది. పిడుగు పాటుతో బీహార్‌లోని ఏడుజిల్లాల్లో పన్నెండుమంది మరణించారు. మరోపక్క దక్షిణాదిలో వర్షాలు లేక పంటలు వాడుముఖం పట్టాయి. ఇంకోపక్క ప్రపంచ వ్యాప్తంగా భూకంపాలు విలయాన్ని సృష్టిస్తున్నాయి. పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న కారణంగా ఏర్పడుతున్న ప్రకృతి విపత్తులు అధికమవుతూనే ఉన్నాయి. వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయరంగం కుదేలవుతున్నది. ఏదిఏమైనా పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా కృషి జరగాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.



ప్రపంచంలో అన్నింటి కన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థం చేసుకోవడమే.

ఆలివర్ గోల్డ్‌స్మిత్



బాధ్యత తెలిసిన వ్యక్తికి పనే ప్రపంచం. బాధ్యతారహితులకు సోమరులే ఆదర్శం.

లోవెల్

# ప్రజావాక్కు



## ఫీజులపై నియంత్రణ ఏది?

**వేసవి** సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నాయి. ప్లేక్లాస్‌నుంచి అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్నారు. రవాణా, పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, బెల్టు, టైల పేరిట భారీగా నగదు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల్ని కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశపడుతున్న తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. డిమాండ్‌ను బట్టి యేటా ఇష్టారీతిన 20 శాతం వరకు ఫీజులను పెంచేస్తున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. ఫీజులపై నియంత్రణకు ప్రభుత్వ చట్టం తీసుకురావాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## నాణ్యతలేని విద్యాప్రమాణాలు

**తెలుగు రాష్ట్రాల్లో** ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీలేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్ట్ అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారంచేసి వాటిని అభివృద్ధిదిశగా నడిపించాలని అశేష విద్యార్థిలోకం కోరుతోంది. అధ్యాపకులనియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారి పట్టాయి. అభివృద్ధి, నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగులలోపడిపోతున్నాయి. ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్లలో కూడా మన ఉన్నతవిద్యాసంస్థలు క్రమంగా వెనుకపడిపోతుండడం దురదృష్టకరం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## చెట్లు, చేమలు పెంచాలి

**వృక్షోరక్షిత** రక్షితః చెట్లు మానవాళికి జీవనాధారం. ప్రాణికోటికి ఆక్సిజన్ లభించేదివృక్షాల వలనే. అటువంటి చెట్లను స్వార్థపరులువిచ్చలవిడిగా నరికేస్తున్నారు. అందువల న భూతాపం పెరుగుతుంది. అరణ్యాలు పెరిగితే పర్యావరణ సమతుల్యం ఏర్పడుతుంది. వర్షాలు కురుస్తాయి. పాడిపంటలతో దేశం మంచిగా ఉంటుంది.

-సరికొండ, రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## జగన్ తీరు సరికాదు!

**ఇవిఎం** ధ్వంసం చేసిన ఘటనలో ఎన్నికల సంఘం ఆదేశాలతో మాచర్ల మాజీ శాసనసభ్యునిపై పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు పంపించడం జరిగింది. ఆయన్ని పరామర్శించడానికి వచ్చిన పులివెందుల శాసనసభ్యులు జగన్‌మోహన్ రెడ్డి విలేఖరుల సమావేశం పెట్టి ఇవిఎంలు ధ్వంసం చేయడం వారిహక్కు అన్నట్లు ముఖ్యమంత్రికి హెచ్చరికలు చేయడం విచిత్రంగా ఉంది. అసలు ఈ అంశంలో ముఖ్యమంత్రి ప్రమేయం లేదు. జగన్ మోహన్ రెడ్డి ప్రేలాపనలు హింసను, చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టమవుతోంది. దీనిపై ఎన్నికల సంఘం వారు సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. సదరు మాజీ శాసనసభ్యులు పోలీసు అధికారి మీద దౌర్జన్యం చేస్తే హత్యాయత్నం కేసునమోదు అయింది. అందుకు జగన్‌మోహన్ రెడ్డి వక్రభాష్యాలు చెప్పడం సిగ్గుచేటు!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం చేయాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రానికి విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అన్నీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలి. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రాజధాని నిర్మాణం, రెవెన్యూలోటు భర్తీ రాయితీలు, విశాఖ రైల్వేజోన్, కేంద్రప్రభుత్వరంగ సంస్థలు, విద్యాసంస్థలు ఏర్పాటు చేసి ఎపిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ఎపి ఎంపిలు కేంద్రప్రభుత్వంలో కీలకపాత్ర వహిస్తున్న నేపథ్యంలో హామీలు అన్నీ అమలయ్యేలా ఎంపిలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

-భావన నరేష్‌చంద్ర, వానపల్లి

## గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

**అనేక** గ్రామాల్లో రోడ్లు గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాల బారిన పడే విధంగా ఉన్నాయి. గ్రామాల నుండి మండల కేంద్రాలకు వెళ్లేదారులు కూడా గుంతల మయంగా తయారయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ రోడ్లలో ప్రయాణించే వారికి ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఉద్యోగులు, గ్రామ ప్రజలు నిత్యం అనేక పనుల కోసం రోజూ ఈ రోడ్లపై ప్రయాణించాల్సి ఉంటుంది. గ్రామీణ రోడ్లను వెంటనే బాగు చేయాలి లేదా కనీస ప్యాచ్ వర్క్ చేయాలి. వర్షాల కారణంగా రోడ్లు బాగాలేకపోతే ప్రమాదాలు జరుగుతాయి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వంతెనలా! పేకమేడలా?

**విదేశాలైన చైనా, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాల్లో అవినీతి తిమింగలాలకు మరణశిక్షలు విధిస్తుంటారు. మన దగ్గరమో పొట్టపగలేలా ప్రజల సొమ్మును మేసిన మహానుభావులే మహానేతలై మననెత్తిపై మనమే కూర్చోబెట్టుకుంటున్నాము. ఈ దౌర్భాగ్యమే అన్ని రకాల అక్రమాలకు తల్లివేరైన రాజకీయ అవినీతిని పెంచిపోషినంత కాలం మనదేశం అభివృద్ధి చెందదని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టిఎక్కడ ఎలాంటి బ్రిడ్జిలైనా, వంతెనలైనా సరే రకరకాల కోణాలలో అధ్యయనం చేసి, పొంచి ఉన్న ప్రమాదాలను పరిగణనలోకి తీసుకొని అన్నింటికీ తట్టుకునే విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించి కట్టాలి. ఆమేరకు వంతె నల నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు పాటించాలి. పర్యవేక్షణ పెంచాలి.**



మేకిరి దామోదర్

ఏనాడో శతాబ్దాల కాలం నాడు రాజులు కట్టించిన కోటలు, దేవాలయాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా మనకు దర్శనమిస్తున్నాయి. ఆంగ్లేయుల పాలనలో నిర్మితమైన వంతెనలు అనేకం ఇప్పటికీ భద్రంగానే ఉన్నాయి. కానీ ఈ మధ్య పనులు పూర్తికాని వంతెనలు, ప్రారంభానికి సిద్ధమైన వంతెనలు, కొన్నాళ్ల క్రితం వినియోగంలోకి వచ్చినవి స్వల్పకాలంలోనే పేక మేడల్లా, పిచ్చుక గూళ్ల కంటే అధ్వాన్నంగా కూలిపోతున్న పరిస్థితి చూస్తుంటే పనిమంతుడు పందిరి వేస్తే కుక్కతోక తగిలి కూలిందటఅనే సామెతలా ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగంలోకి వచ్చాక కూడా ఈదుస్థితి పదేపదే పునరావృతం అవుతుందంటే సాంకేతిక పరిజ్ఞాన లోపమా? అవినీతి చీడపీడా? ఏదేమైనా వెరసి దేశానికి తలవంపుగా మారుతుంది. ఇంతకంటే దుర్మార్గం ఏముంది? ఇలా బీహార్ రాష్ట్రంలో వరుసగా పేకమేడల్లా పడిపోతున్న వంతెనలు 15రోజుల్లో కుప్పకూలిన 10, వంతెన (బ్రిడ్జి)లు కూలుతున్న ఘటనలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. నిర్మాణ నాణ్యతపై తీవ్రస్థాయిలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పాలకులు వంకలు వెతుకుతుంటే, రాజకీయ దుమారం చెలరేగుతోంది. నిర్మాణ సంస్థలు, ఇసుక తవ్వకాలు, నాణ్యతాలోపాలే కారణం అంటున్న నిపుణులు. వంతెనలు నదులను దాటేందుకు ఎంతగానో ఉపయోగపడే నిర్మాణాలు అవి లేనప్పుడు నాటు పడవలమీద వెళ్తూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోయేవారు. వంతెనలు వచ్చాక వాటి మీద నుంచి కార్లు, బస్సులు, రైళ్లతోసహా అన్ని రకాల వాహనాలలో ప్రజలు చాలా సురక్షితంగా నదులు దాటుతున్నారు. ప్రయాణ మార్గానికి దగ్గరై, కాలం ఆదా అవుతుంది. కానీ ఈ మధ్య వరుసగా హఠాత్తుగా కూలుతున్న వంతెనలను చూశాక, ఇప్పుడు ప్రజలు వంతెనని ఎక్కాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. బీహార్లో వంతెనలు కూలుతున్న పరిణామం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఫ్లైఓవర్‌లపై వెళ్లాలంటే చాలా భయపడుతున్నారు. బీహార్లో ఒకే రోజు ఐదు వంతెనలు కూలిపోయాయి. వాటిలో శివాని జిల్లాలోని చాడీ నదిపై నిర్మించినవి రెండు ఉన్నాయి. అదే నదిపై నిర్మించిన మరొక వంతెనకు వెళ్లే రోడ్డు మార్గం వర్షానికి కొట్టుకుపోవడంతో ఇప్పుడు వారదికి దారి లేదు. బీహార్ రాష్ట్రంలోని మధుబని, సుపౌల జిల్లాలమధ్య కోశీ నది మీద 10 కిలోమీటర్ల పొడవున ఒక వంతెనను కడుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకమైన 'భారత్ మాల' ప్రాజెక్టులో భాగమైన ఈ బ్రిడ్జి మొన్న మార్చిలో కూలిపోయింది. ఇలా కొన్ని పాతవి, కొన్ని నిర్మాణ దశలో, మరికొన్ని ప్రారంభోత్సవం జరిగినవి కూలిపోవడం విచారకరం. నిర్దేశిత డిజైన్ ప్రకారం పనులు చేయకపోవడం, నాణ్యతలేని సామాగ్రిని వాడటం, ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడటం తదితర కారణాలతోనే కొత్త నిర్మాణం ఉన్న



వంతెనలు పడిపోతున్నాయనేది ఇంజినీరింగ్ నిపుణుల పరిశీలన. పాత బ్రిడ్జిల నిర్మాణం బాధ్యతను గాలికి వదిలేయడం భావ్యమా! బీహార్ రాష్ట్రంలోనే కాదు, కీలక మౌలిక సదుపాయాల విషయంలో దేశమంతా ఇదేఅరాచకం. మూడు పువ్వులు, 36 కాయలుగా వర్ధిల్లుతుంది. వాస్తవంగా నాణ్యంగా నిర్మాణం చేపట్టే పనిమంతులకు మన దేశంలో లోటులేదు. ముఖ్యంగా వంతెనలు, ఫ్లైఓవర్లు వంటివి తరచూ పేకమెడల్లా కూలుతున్నాయి అంటే కారణంపాలకులు, అధికారులు, కాంట్రాక్టర్ల నడుమ పెనవేసుకుపోయిన చీకటి బంధాలు సామాన్య జనానికి యమపాశాలవుతున్నాయి. అక్రమాలలో ఆరితేరిన అవినీతి బృందాలు నాసిరకం పనులతో వందలకోట్లు ప్రజాధనాన్ని తుడిచిపెట్టుకుపోతున్నారు. మనదేశంలోనే ఎందుకిలా? న్యూఢిల్లీలోని సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో బ్రిడ్జ్ ఇంజినీరింగ్ స్ట్రక్చర్ విభాగానికి చెందిన చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ రాజీవ్ కుమార్ గార్గ బృందం మనదేశంలో వంతెన (బ్రిడ్జి)లు కూలిపోతున్న వైనంపై కొంతకాలంగా అధ్యయనం చేస్తున్నారు. భూకంపాలు, తుఫానుల వంటి ప్రకృతి విపత్తుల వల్ల మనదేశంలో కూలిపోతుందని ఆ బృందం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. వంతెనలకు సమీపంలో నదుల్లో ఇసుకను విపరీతంగా తవ్వివేయడం వల్ల వంతెన పునాదులు బలహీనపడుతున్నాయని, దానికితోడు నిర్మాణ సమయంలో వినియోగించే మెటల్, ఇసుక, సిమెంట్ నాణ్యత లేకపోవడం వల్ల కూడా వంతెనలు కూలుతున్నాయని తేల్చారు. ప్రాథమికంగా వంతెన నిర్మాణానికి ఇచ్చే డిజైన్‌కు తర్వాత కట్టేటప్పుడు పాటించడానికి ఉన్నవ్యత్యాసాలు కూడా వంతెనలు కూలడానికి కారణమని చెప్తున్నారు. దేశవ్యాప్తంగా 1977 తర్వాత 40యేళ్లలో 2130 వంతెనలు పడిపోయాయి. 2020-22 మధ్యకాలంలో జాతీయరహదారుల మీద సగటున నెలకు ఒకబ్రిడ్జి చొప్పున కూలిపోయిందని కేంద్రమే మొన్నడిసెంబరులో రాజ్యసభలో వెల్లడించింది. యేడాదిన్నర కిందట గుజరాత్‌లో మోర్బీలో తీగలవంతెన తెగిపడి 140మంది మరణించారు. పంజాగుట్ట, కోల్‌కోతా మొదలు మహారాష్ట్ర చిప్లూన్ వరకు ఎన్నోచోట్ల ఫ్లైఓవర్లు నేలమట్టమయ్యాయి. ఇటువంటి వార్తలు వినడమేతప్ప ఆయా నిర్మాణాల దుర్గతికి కారకులైనవారికి ఎప్పుడైనా శిక్షలుపడ్డాయా? ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప, తర్వాత ఎక్కడెక్కడ సర్దుకుపోతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. కానీ విదేశాలైన చైనా, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాల్లో అవినీతి తిమింగలాలకు మరణశిక్షలు విధిస్తుంటారు. మన దగ్గరమో పొట్టపగలేలా ప్రజల సొమ్మును మేసిన మహానుభావులే మహానేతలై మననెత్తిపై మనమే కూర్చోబెట్టుకుంటున్నాము. ఈ దౌర్భాగ్యమే అన్నిరకాల అక్రమాలకు తల్లివేరైన రాజకీయ అవినీతిని పెంచిపోషినంత కాలం మనదేశం అభివృద్ధి చెందదని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టిఎక్కడ ఎలాంటి బ్రిడ్జిలైనా, వంతెనలైనా సరే రకరకాల కోణాలలో అధ్యయనం చేసి, పొంచి ఉన్న ప్రమాదాలను పరిగణనలోకి తీసుకొని అన్నింటికీ తట్టుకునేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించి కట్టాలి. ఆమేరకు వంతెనల నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు పాటించాలి. పర్యవేక్షణ పెంచాలి. ఇలా జరుగుతున్న వరుస దుర్ఘటన నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సమగ్ర నిపుణులచే దర్యాప్తు జరిపించి దేశం, రాష్ట్రంలో ఉన్న అన్నింటిపై నాణ్యత, వాటి కాలపరిమితిపై అధ్యయనం చేసి, కాలంతీరిన వాటినిపునర్నిర్మాణం, నూతన నిర్మాణాల్లో నాణ్యతల అంశం ముమ్మాటికీ ప్రజాజీవనానికి, ప్రజాధనానికి భద్రత, బాధ్యత పాలకుల పైనే ఉందనే వాస్తవాన్ని విస్మరించరాదు. ●

# జనారణ్యంలో క్రూర మృగాల సంచారం

కనుమ ఎల్లారెడ్డి

ఇటీవల కాలంలో జన సంచారం కలిగిన ప్రాంతాలలో క్రూరమృగాలైన చిరుత పులి, పులి, ఎలుగుబంటి మొదలగు జంతువులు జనవాసాలలో వచ్చి అందుబాటులో ఉన్న పెంపుడు జంతువులను అనగా నక్క, మేక, పాడి పశువులను సైతం భక్షిస్తున్నాయి. వాటి ఉనికి తెలిసి మనుషులు భయకంపితులు అవుతున్నారు. ఒక్కోసారి మనుషులపై దాడిచేసి గాయపరచి, హతమార్చిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా పొలం పనులకు వెళ్లే రైతులు ఒంటరిగా వెళ్లాలి అంటే వణికిపోతున్నారు. అందుకని గుంపులుగా పొలం పనులకు వెళుతున్నారు. మేము చిరుతను చూశాం అని జనాలు చెబుతుండడంతో అటవీశాఖ అప్రమత్తమైంది. వెంటనే క్రూరమృగాలు సంచరించిన చోట వివరాలు సేకరించి వాటిని పట్టుకోవడానికి బోనులు సిద్ధం చేసింది. ఇంతవరకు పర్వాలేదు. కాని అవి మనుషులను చంపితే ఎవరు బాధ్యులు. ఒక్కోసారి వాటిని మనుషులు హతమారిస్తే అటవీ చట్టాల ప్రకారం కేసు బుక్ అవుతుంది. వన్యప్రాణులు కావచ్చు. క్రూరమృగాలు కావొచ్చు. వాటిని వేటాడి చంపితే జరిమానా, జైలు శిక్ష సదరు వ్యక్తికి పడతాయి. ఇక ఆ వ్యక్తి కోర్టు చుట్టూ తిరగవలసి వస్తుంది. ఇది తలకు మించిన భారంగా వ్యక్తులకు తోస్తుంది. దీన్ని అంటే అటవీ చట్టాలను సవరించాలి అని ప్రజలు కోరుతున్నారు. అటవీ శాఖ వారు క్రూరమృగాలను బంధించడానికి బోనులు ఏర్పాటు చేస్తున్నారు బాగానే ఉంది. అయితే బోనులో పడిన క్రూర జంతువులను ఏ జంతు ప్రదర్శన శాలలోవదిలితే బాగుంటుంది. అలాకాక వాటిని మళ్లీ దట్టమైన అడవులలో స్వేచ్ఛగా వదిలి పెడుతున్నారు. దీనితో సమస్య మళ్లీ మొదటికే వస్తోంది. బోనులో చిక్కిన వాటిని ఎందుకు అడవులలో వదలాలి. వాటిని 'జూ'లో వదలండి అనే వారి సంఖ్య మిక్కుటంగా ఉంది. అవి



మంచినీటి కోసమో, ఆహారం కోసమో అడవుల గుండా శివారు ఊర్లల్లోకి వచ్చి మనుషులు, పెంపుడు జంతువుల ప్రాణాలు తీస్తున్నాయి. కొందరు ధైర్యంతో వాటిని చంపితే కేసులు, అదే మనుషులను చంపితే ఇక ఆ కుటుంబానికి దిక్కు ఎవరు. క్రూరమృగాల బారినపడిన వారికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాల్సిందే. పుణ్యక్షేత్రాలలో ముఖ్యంగా తిరుమల అడవులలో ఇవి దారితప్పి వస్తున్నాయో, మరో కారణంగా వస్తున్నాయో తెలీదు. కాని పాదచారులను హడలెత్తిస్తున్నాయి. ఆ విధంగా ఓ చిన్నారిని పొట్టన పెట్టుకున్న సంగతి విదితమే. తరువాత మరెన్నోమార్లు క్రూరమృగాలు మనుషుల కంట పడిన సందర్భాలు ఉన్నాయి. వాటిని ఎదుర్కోవడానికి తిరుమల దేవస్థానం వారు కట్టెలు భక్తులకు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు కాలిబాటన నడిచి వెళ్లే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిందని భోగట్టా. మహానంది పుణ్యక్షేత్రంలో కూడా చిరుత కనిపించింది. ఇదిలా ఉండగా ఈ మధ్య ఎలుగుబంట్లు దర్శనం ఇచ్చిన విషయం వెలుగులోకి వచ్చింది. ఇవి ఎందుకు జనవాసాలలోకి వస్తున్నాయి. వచ్చిన వాటిని అతికష్టంతో బోనులో బంధించి మళ్లీ అడవులలోకి పంపుతున్నారు. ఇలాగే బంధించిన వాటిని వదిలిపెడితే మళ్లీ జనవాసాలలోకి వచ్చి బెంబేలు కలిగిస్తున్నాయి. ఇవి నీళ్లు, ఆహారం లేక వస్తున్నాయి అని అటవీశాఖ వారు అంటున్నారు. కాని ఈ సమాధానంతో జనాలు అంగీకరించడం లేదు. వాటిని 'జూ'కు తరలించడమే శ్రేయస్కరం అని వాదిస్తున్నారు. పర్యావరణం రక్షించాలి. జంతువులు స్వేచ్ఛగా సంచరించాలి. అప్పుడే పర్యావరణ రక్షణ అని కొందరి వాదన. జూలో స్వేచ్ఛగా సంచరిస్తాయి అని ఎక్కువ మంది జనాల మాట. ఏదిఏమైనప్పటికీ క్రూర జంతువులను వివిధ జంతు ప్రదర్శన శాలలోనే స్వేచ్ఛగా వదిలి, అవి మళ్లీ జనవాసాలలోకి రాకుండా ఉండాలని, అప్పుడే ప్రజలకు రక్షణ ఉంటుందని ఎక్కువ మంది అభిప్రాయంగా ఉంది. దీనిపై అటవీ శాఖ, ప్రభుత్వ స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి. ●

# సస్పెన్షన్లు సరే.. శిక్షలు పడతాయా?

ఫిరోజ్ ఖాన్

రాష్ట్రంలో అధికార మార్పిడి తర్వాత ఎసిబి దాడులు పెరిగిపోయాయి. ఆరు నెలల్లో 70 మందికిపైగా లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు. మరికొందరిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేశారు. ఎసిబి అధికారులు పక్కా ప్రణాళికతో దాడులుచేస్తున్నారు. సాక్ష్యాధారాల కోసం వీడియోలు రికార్డు చేస్తున్నారు. అరెస్టులతో సరిపెట్టకుండా వారి ఆస్తులు, బినామీల వివరాలు ఆరా తీస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బులు, బంగారం, భూములు, స్థిర, చరాస్తులను లెక్కగడుతున్నారు. ఎసిబి కేసు నమోదు కాగానే సంబంధిత శాఖలు వారిని సస్పెండ్ చేస్తున్నాయి. అయితే ఎసిబి కేసుల చరిత్రను పరిశీలిస్తే అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన వారిలో కొందరికి మాత్రమే శిక్షలు పడుతుండగా, మరికొందరు ఎలాంటి చర్యలు లేకుండా మళ్లీ ఉద్యోగంలో చేరుతున్నట్లు తెలుస్తున్నది. మరికొందరిపై విచారణకు అసలు ప్రభుత్వం అనుమతికూడా ఇవ్వడం లేదు. దీంతో లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డ వారిపై కచ్చితంగా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం, ఎసిబి వ్యవహరించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. సాధారణంగా ఎసిబి అధికారులు రెండు రకాల కేసులు నమోదు చేస్తారు. ఇందులో మొదటిది లంచం అడుగుతున్నారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత ఉద్యోగులను లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం. దీన్ని ట్రాప్ కేసు అని పిలుస్తారు. రెండోది ఆదాయానికి మించిన ఆస్తుల కేసు. అవినీతి చేసి ఆస్తులు సంపాదించినట్టు కంప్లయింట్ వస్తే మొదట వివరాలు సేకరించి, ఆ తర్వాత వారి ఇండ్లు, బంధువులు, బినామీల ఇండ్లపై ఒకేసారి దాడులు చేశారు. డబ్బు, పత్రాలు, బంగారం అన్నీ స్వాధీనం చేసుకుంటారు. ఆ తర్వాత వారి జీతం, ఇతర అధికారిక ఆదాయాలూఅన్నీ లెక్కవేసి, అంతకంటే ఎక్కువ ఉంటే అది ఎలా వచ్చిందో విచారణ జరుపుతారు. సరైన కారణాలు చెప్పకుంటే ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని కేసు పెడతారు. రెండేళ్ల క్రితం వరకు ఎసిబి ట్రాప్ కేసుల సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు తెలుస్తున్నది. 2016లో ఎసిబి 89 ట్రాప్ కేసులు నమోదు చేస్తే 2017లో 65 ట్రాప్‌లు నమోదు చేసింది. 2018లో 152, ఇంకా 2019లో 168 ట్రాప్ కేసులు పెట్టింది. ఆ తర్వాత ట్రాప్ కేసుల సంఖ్య బాగా తగ్గింది. 2020లో 65, ఇంకా 2021లో 68 ట్రాప్ కేసులు మాత్రమే నమోదయ్యాయి. మరోవైపు పూర్తిస్థాయి వివరాలు అందించడానికి ఎసిబి అధికారులు నిరాకరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తున్నది. లంచం తీసుకుంటూ లేదా ఆదాయానికి మించి ఆస్తుల వ్యవహారంలో ఎసిబికి పట్టుబడుతున్న వారిలో చాలా మందికి శిక్షలు పడడం లేదనే చర్చ జరుగుతున్నది. సగంమందిపైనే నేర నిరూపణ జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. అప్పటికప్పుడు శాఖాపరంగా సస్పెన్షన్‌కు గురైనా ఆ తర్వాత ఏడాదికో, రెండేళ్లకో ఎలాగోలా విధుల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి వంద మందిలో 52 మందిపై కేసులు రుజువు అవుతుండగా, తెలంగాణలో



వందలో 63 మంది కేసులు రుజువు అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా వుంటే ట్రాప్ కేసుల్లో 65 శాతం శిక్షలుపడుతుంటే ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో 12 శాతం కూడా శిక్షలు పడనట్లు తెలుస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి సుమారు రెండువేలకు పైగా ఎసిబి కేసులు ఇంకా పెండింగ్‌లోనే ఉండడం గమనార్హం. ఎసిబి కేసుల్లో చిన్నస్థాయి ఉద్యోగులకే శిక్షలు పడుతున్నాయని, వారిపైనే చర్యలు తీసుకుంటున్నారనే అభిప్రాయాలున్నాయి. ప్రభుత్వ అధికారులపై ప్రాసిక్యూషన్ జరపాలంటే సర్కారు అనుమతి కావాలన్న నిబంధన కొందరికి వరంగా మారుతున్నదని, ఎసిబికి పట్టుబడినవారు తమ పలుకుబడిని ఉపయోగించి, రాజకీయనేతల ద్వారా ఒత్తిళ్లు చేయించి ఉన్నతాధికారులు ప్రాసిక్యూషన్‌కు అనుమతివ్వకుండా చూసుకుంటున్నారనే చర్చ సైతం ఉన్నది. దీనివల్ల కేసులు ఏళ్లతరబడి పెండింగ్లో పడిపోతున్నాయి. కొన్ని కేసులైతే కోర్టు విచారణకు వెళ్లకుండానే మూసివేస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో ఒక్క రెవెన్యూశాఖలోనే 50కిపైగా ఎసిబి కేసులను మూసివేశారనే చర్చ ఉన్నది. నిబంధనల ప్రకారం ఎసిబి నివేదికపై ట్రాప్‌కేసులో పట్టుబడ్డవారిపై మూడు నెలల్లో ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆరునెలల్లో ప్రభుత్వం విచారణ జరిపిచర్యలు తీసుకోవాల్సిఉంటుంది. కానీ చాలా సందర్భాల్లో నెలల తరబడి విచారణ సాగుతుండడంతో చాలామంది తప్పించుకుంటున్నారనే చర్చ ఉన్నది. యేడాదికిపైగా విచారణ కొనసాగితే కేసు వీగిపోయేఅవకాశాలే ఎక్కువగా ఉంటాయని నిపుణులుచెబుతున్నారు. సాక్ష్యాలు తారుమారు కావడం, సాక్ష్యులు ఏటో వెళ్లిపోవడం, బాధితులు, నిందితులమధ్య ఒప్పందాలు కుదరడం, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి విచారణను ప్రభావితం చేయగలగడం ఇలా అనేక కారణాలతో కేసులు నీరుగారిపోతాయని పేర్కొంటున్నారు. మరోవైపు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడి ఎసిబి కేసులున్నా అవి తేలకుండానే కొందరు మళ్లీవిధుల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. కోర్టుల్లో కేసులు నడుస్తున్నా సర్వీసు నిబంధనల వంకతో ఎసిబి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులు తిరిగివిధుల్లో చేరిపోతుండటం విమర్శలకు తావిస్తున్నది. ఎసిబి దాడులను పరిశీలిస్తే కొన్నిశాఖల్లో అవినీతి పేరుకుపోయినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. అవినీతి కేసుల్లో ఎక్కువగా రెవెన్యూశాఖ అధికారులు, సిబ్బంది పట్టుబడుతుండగా మున్సిపల్ శాఖ రెండో స్థానంలోఉంది. పోలీసు, పంచాయతీరాజ్ ఉద్యోగులూ ఎసిబికి చిక్కుతున్నారు. అంతేకాకుండా దేవాదాయ, కమర్షియల్ ట్యాక్స్, వ్యవసాయశాఖ అధికారులుకూడా అధిక సంఖ్యలో ఎసిబికి పట్టుబడుతున్నారు. 2017లో ఎసిబి65 కేసులు పెట్టగాఅందులో 17 రెవెన్యూశాఖకు చెందినవే. 2018లో 147 ఎసిబి కేసులు నమోదైతే 34కేసుల్లో పట్టుబడ్డవారు రెవెన్యూఉద్యోగులే కావడంగమనార్హం. ప్రతియేటా రెవెన్యూ ఉద్యోగుల సంఖ్యనే ఎక్కువగా ఉండట విశేషం. 2018లో 173కేసులు నమోదైతే ఇందులో54మంది రెవెన్యూ శాఖకు చెందినవారు ఉండగా, 25మంది మున్సిపల్, 18మంది పోలీసు డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఉద్యోగులున్నారు. తెలంగాణ అవినీతి నిరోధకశాఖ హెల్ప్‌లైన్ సేవలు ప్రస్తుతం 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. లంచంకోసం అధికారులు వేధిస్తే ఈ నంబర్‌కుఫోన్ చేసి ఫిర్యాదుచేయవచ్చు. అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు యేటేటా తమ ఆస్తిపాస్తులను రిటర్న్సు రూపంలో చూపించాల్సి ఉండగా అది జరగడం లేదు. దీన్ని కచ్చితంగా పాటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అవినీతికి పాల్పడేఅధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసివేసేచట్టం తీసుకురావాలనే డిమాండ్ ఉన్నది. ●

# మూడు రెట్లు వేగంతో పని చేస్తా

## రష్యాలో ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ

## టీమ్ ఇండియా విజయ రహస్యం కూడా అదే: ప్రధాని



**మాస్కో, జులై 9:** ప్రస్తుత రష్యా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ప్రవాస భారతీయుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. మన ఎదుగుదలను ప్రపంచం గుర్తిస్తోందని అన్నారు. రాబోయే ఈ ఐదేళ్ల పదవీకాలంలో భారతను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోడీ అన్నారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారని, మూడు రెట్ల వేగం తో పనిచేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను వచ్చినప్పుడు 140 కోట్లమంది ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. 'ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారతను ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్టమైంది' అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మ విశ్వాసం దేశానికి అతి పెద్ద ఆయుధమని అన్నారు. సవాళ్లను సవాల్ చేయడం తన డీఎన్ఏలోనే ఉందన్నారు. 'ఇటీవల టీమ్ ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భాన్ని మీరు ఇక్కడ సెలబ్రేట్ చేసుకొని ఉంటారు. గెలుపుకోసం వారు పడిన ఆరాటం.. అందుకు సాగించిన ప్రయాణమే వారి విజయం వెనుక ఉన్న అసలు కథ. ఈరోజుల్లో యువత చివరి క్షణం వరకు ఓటమిని అంగీకరించడం లేదు. అలా ముందుకు సాగే వారినే విజయం వరిస్తుంది' అని రోహిత్ సేనను ప్రధాని కొనియాడారు. అలాగే మన ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడంలో సినిమాలది కీలకపాత్ర అని చెప్పారు. ఈ సందర్భంగా అలనాటి ప్రముఖ నటులు రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి ప్రస్తావన తీసుకొచ్చారు. వారి సినిమా రష్యాలో ప్రజాదరణ పొందాయని చెప్పారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థుల్ని చిక్కుకుపోతే వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోడీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. 'భారత్- రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యా చలి కాలంలో ఉష్ణోగ్రతలు ఎంత మైనస్‌లోకి పడిపోయినా సరే.. మన రెండు దేశాల మధ్య బంధం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. అది మన స్నేహాన్ని ఆహ్వాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను' అని తెలిపారు.



# రష్యా కళాకారులకు మోడీ ప్రశంసలు

## రష్యన్ కల్చరల్ ట్రూప్ కళాకారులతో ప్రధాని సంభాషణ

**మాస్కో, జులై 9:** ప్రధాని నరేంద్ర మోడీ రష్యా పర్యటనలో భాగంగా మాస్కోలోని భారతీయులను కలిశారు. వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రవాస భారతీయులతో పలు ప్రశ్నలడిగి, వారితో ఉత్సాహంగా ముచ్చటించారు. తనకు స్వాగతం పలికేందుకు ప్రదర్శించిన రష్యన్ కల్చరల్ ట్రూప్ కళాకారులతో ప్రధాని మోడీ సంభాషించారు. మాస్కోలో భారతీయ కమ్యూనిటీని ఉద్దేశించి చేసే ప్రసంగానికి ముందు త్రివర్ణ పతాకాన్ని చేబూనిన భారతీయులు చప్పట్లతో మోడీ, మోడీ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం తన ప్రసంగంలో మోడీ ఒక శుభవార్త పంచుకున్నారు. రష్యాలో కొత్త కాన్సులేట్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారు. కజాన్, యెకటెరిన్‌బర్గ్‌లలో భారత కాన్సులేట్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇది పర్యాటకం, వ్యాపార వాణిజ్యాన్ని మెరుగు పరుస్తుందన్నారు. ఎన్నాళ్ల నుంచి డ్యాన్స్ నేర్చుకుంటున్నారని కళాకారులను ప్రధాని మోడీ ప్రశ్నించారు. కొంతమంది పదేళ్లు, మరికొంత మంది 30ఏళ్లు అని సమాధానమిచ్చారు. కొంత మంది భారతదేశంతో, మోడీతో తమకున్న అనుభవాన్ని పంచుకున్నారు. ఇస్కాన్ మాస్కో ప్రెసిడెంట్, సాధు ప్రియాదాస్, రామ్ కృష్ణ మిషన్ నుండి స్వామి ఆత్మలోకానంద తదితరులు మాట్లాడారు. రష్యాలోని మాస్కోకు చేరుకున్న ప్రధాని మోడీ తన పర్యటనను కొనసాగిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా రష్యా ఉప ప్రధాని డెనిస్ మంత్రోవ్ స్వాగతి పలికారు. ఈ సందర్భంగా తన ఇంటికి వచ్చిన మోడీకి పుతిన్ ఘనస్వాగతం పలికారు. మోడీని ప్రశంసల్లో ముంచెత్తారు.



# బెంగళూరులోని విరాట్ కోహ్లీ పబ్‌పై పోలీసు కేసు

**బెంగళూరు, జులై 9:** నిబంధనలు ఉల్లంఘించి అర్ధరాత్రి దాటిన తర్వాత నడుపుతున్న పబ్‌లపై బెంగళూరు పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇందులో విరాట్ కోహ్లికి చెందిన పబ్ కూడా ఉంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి చెందిన పబ్‌పై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా దానిని నిర్వహిస్తుండటంతో ఈ చర్యలు తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటకలోని చిన్నస్వామి స్టేడియం సమీపంలో కోహ్లికి చెందిన వన్‌8 కమ్యూన్‌తో పాటు మరి కొన్ని పబ్‌లు నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వాటి నుంచి పెద్ద శబ్దంతో సంగీతం వినిపిస్తోందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకే వాటికి అనుమతి ఉన్నప్పటికీ, ఆ తర్వాత కూడా నిర్వాహకులు వాటిని తెరిచే ఉంచినట్లు గుర్తించామని పోలీసుల తెలిపారు.

'దీనిపై మేం దర్యాప్తు చేస్తు న్నాం. బాధ్యుల్ని గుర్తించి చర్యలు తీసుకుంటాం' అని వెల్లడించారు. ప్రస్తుతం వన్‌8 కమ్యూన్ మేనేజర్‌పై కేసు నమోదైంది. ఇతర మెట్రో సిటీ లైన ఢిల్లీ, ముంబయి, పుణె, కోల్‌కత్తాలో కూడా వన్‌8 కమ్యూన్ బ్రాంచ్‌లు ఉన్నాయి.

# లైసెన్స్‌రద్దయిన 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేశాం : పతంజలి ఆయుర్వేద్



**న్యూఢిల్లీ, జులై 9:** లైసెన్స్ రద్దు అయిన 14 రకాల ఉత్పత్తుల అమ్మకాలను ఆపేశామని పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ సుప్రీంకోర్టుకు వెలడించింది. ఈ యేడాది ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్ ప్రభుత్వం పతంజలి ఉత్పత్తుల లైసెన్స్‌లు రద్దు చేసిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 5,606 ఫ్రాంచైజీ స్టోర్లకు 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పతంజలి మంగళవారం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. ఈ ఉత్పత్తులను వెనక్కి పంపించాలని స్టోర్లకు సూచించినట్లు చెప్పింది. అదేవిధంగా లైసెన్స్ రద్దు అయిన ఈ 14 ఉత్పత్తులకు సంబంధించి ప్రకటనలు సైతం నిలిపివేయాలని పలు మీడియా సంస్థలకు తెలిపామని పతంజలి అఫిడవిట్‌లో పేర్కొంది. ఇక తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ సంస్థ సుప్రీంకోర్టు విచారణను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. పతంజలి నకిలీ ప్రకటన కేసు విషయంలో బాబా రాందేవ్, బాలకృష్ణ చెప్పిన క్షమాపణలను సుప్రీంకోర్టు తిరస్కరించింది. తప్పుదోవ పట్టించేలా పతంజలి వాణిజ్య ప్రకటనలు ఇచ్చిందని నిర్ధారణ కావడంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆ సంస్థపై చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఈ సంస్థకు సంబంధించి 14 రకాల ఉత్పత్తుల తయారీ లైసెన్సును ప్రభుత్వం రద్దు చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వం లైసెన్స్ రద్దు చేసిన 14 రకాల తమ ఉత్పత్తుల అమ్మకాలు నిలిపి వేసినట్లు పతంజలి సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది.

# హత్రాస్ తొక్కిసలాటకు అసలు కారణం? సిట్ నివేదిక ఏం చెప్పిందంటే!

**లక్నో,జులై 9:** సంచలనం సృష్టించిన హత్రాస్ తొక్కిసలాట ఘటనపై సిట్ నివేదిక సమర్పించింది. ఇందులో కుట్ర కోణాన్ని కొట్టిపారేయలేమని పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లోని హత్రస్‌లో బోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందం విస్తృత విచారణ జరిపింది. ఆ నివేదికను మంగళవారం యూపీ ప్రభుత్వానికి సమర్పించింది. తొక్కిసలాటకు నిర్వాహకులదే బాధ్యత అని, స్థానిక యంత్రాంగం కూడా ఉదాసీనంగా వ్యవహరించిందని పేర్కొంది.' తొక్కిసలాట ఘటననై ప్రత్యక్షసాక్షులు చెప్పిన వివరాలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా ప్రమాదానికి ఈవెంట్ ఆర్గనైజర్ల నిర్వహణ వైఫల్యమే కారణమని ప్రాథమికంగా తెలిసింది. వాస్తవాలను దాచిపెట్టి నిర్వాహకులు సత్సంగ్ కార్యక్రమానికి అనుమతులు తీసుకున్నారు. షరతులు పాటించలేదు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలను ఆహ్వానించి.. వారికి కనీస ఏర్పాట్లు చేయలేదు. ఎలాంటి పోలీసులు వెరిఫికేషన్ లేకుండా వాలంటీర్లను నియమించుకున్నారు. భద్రతాపరమైన ఏర్పాట్లు కూడా లేవు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు వారు బయటకు వెళ్లేందుకు బారికేడ్లు కూడా పెట్టలేదు. ప్రమాదం జరగ్గానే నిర్వాహకుల కమిటీలోని సభ్యులు అక్కడి నుంచి పారిపోయారు' అని సిట్ తన నివేదికలో వెల్లడించింది. అటు స్థానిక పోలీసులు, యంత్రాంగం కూడా ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోలేదని సిట్ తెలిపింది. సత్సంగ్ జరిగే వేదిక ప్రాంగణాన్ని తనిఖీ చేయకుండా కనీసం సీనియర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సబ్‌డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఆ కార్యక్రమానికి అనుమతులిచ్చారని సిట్ తెలిపింది. సర్కిల్ ఆఫీసర్, రెవెన్యూ అధికారి, ఇన్‌స్పెక్టర్, ఔట్ పోస్ట్ ఇన్‌ఛార్జ్ అందరూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపింది. వీరిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. అయితే ఈ ఘటనలో కుట్రకోణాన్ని కూడా తాము కొట్టిపారేయలేమని, దానిపై సమగ్ర దర్యాప్తు అవసరమని సిట్ అభిప్రాయపడింది.



ఈ నివేదిక ఆధారంగా యూపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్థానిక సబ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, సర్కిల్ అధికారితో పాటు మరో నలుగురిని మంగళవారం సస్పెండ్ చేసింది.

# అత్త ఇంటికి జగన్నాథుడు..రథయాత్రలో అద్భుత ఘట్టం

**భువనేశ్వర్, జులై 9:** ఒడిశాలోని పూరీలో జరిగే రథయాత్రకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. మంగళహారతితో రథయాత్ర ప్రారంభమయింది. జై జగన్నాథ్ అంటూ భక్తులు నినాదాలు చేస్తుండగా రథయాత్ర మొదలయింది. భక్తులు రెట్టించిన ఉత్సాహంతో రథాల తాళ్లను ముందుకు లాగారు. డప్పు దరువుల మధ్య బలభద్రుడి రథంతో జగన్నాథుడు తన అత్త అయిన గుండిచా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. కొద్దిసేపటికి జగన్నాథుని పూజలు అందుకున్న జగన్నాథుడు, సుభద్రలు గుండిచా ఆలయంలోకి ప్రవేశించనున్నారు. 53 ఏళ్ల తర్వాత ఈ సారి పూరీలో రథయాత్ర రెండు రోజుల పాటు జరుగుతోంది. కాగా ఒడిశాలోని ఝూర్సుగూడ జిల్లాలో రథయాత్ర సందర్భంగా శ్యామ్ సుందర్ కిషన్ (45) అనే భక్తుడు రథం చక్రాల కింద పడి మృతి చెందాడు. కుకుజుంఘా గ్రామంలో జగన్నాథ రథాన్ని లాగుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మరోవైపు పూరీలో జరిగిన రథయాత్రలో కొంతమంది



సోదరి దేవి సుభద్ర ఆశీనురాలైన రథం కూడా గుండిచా ఆలయానికి చేరుకుంది. మంగళవారం తెల్లవారుఝాము వరకు రథాలపైనే ఆశీనులై పోలీసులతో సహా 130 మంది గాయపడ్డారు. వారిలో సగం మంది చికిత్స తర్వాత డిశ్చార్జి కాగా, 40 మందికి చికిత్స కొనసాగుతోంది.

# అమెరికాలో వెట్టి చాకిరి.. నలుగురు తెలుగువారు అరెస్టు



**వాషింగ్టన్,జులై 9:**అమెరికాలో నలుగురు తెలుగు వాళ్లు అరెస్టయ్యారు. మానవ అక్రమ రవాణాతో పాటు పలువుర్ని నిర్భందించి తమ కంపెనీల్లో వెట్టి చాకిరి చేయిస్తున్నందుకు వారిని అదుపులోకి తీసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో దాదాపు 100 మందికి పైగా నిర్భదించింది వారితో బలవంతంగా పనిచేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. టెక్సాస్‌లో రాష్ట్రం గిన్స్‌బర్గ్ లేన్‌లోని 1000వ బ్లాక్‌లో ఓ ఇంట్లో అనుమానాస్పద కార్యక్రలాపాలు జరుగుతున్నాయని కొద్దిరోజుల క్రితం ప్రిన్స్‌టన్ పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో ఈ ఏడాది మార్చి 13న వధ్యాహ్నం 3గం.ల ప్రాంతంలో సంతోష్ కట్కూరి నివాసంలో ప్రిన్స్‌టన్ పోలీసులు, సీఐడీ విభాగం సోదాలు నిర్వహించారు. 15 మంది యువతులను ఆ ఇంట్లో గుర్తించారు. వారితో కట్కూరి ఇతరషెల్ కంపెనీల్లో సంతోశ్ భార్య ద్వారక గుండా బలవంతంగా పనిచేయిస్తున్నట్లు నిర్ధారించారు. వారి నుంచి సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఇతర కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ సోదాల అనంతరం జరిపిన విచారణలో ప్రిన్స్‌టన్‌తో పాటు మెలిసా, మెక్‌కిన్నీ తదితర ప్రాంతాల్లోనూ ఇలాగే బాధితులతో బలవంతంగా వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు గుర్తించారు.

ఆయా ప్రాంతాల్లోనూ ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, ఇతర కీలక డాక్యుమెంట్లను సీజ్ చేశారు. వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం.. నిందితులు అక్రమంగా కంపెనీలు నెలకొల్పి కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అరెస్టు వారెంట్ జారీచేశారు. దీంతో వారిపై హ్యూమన్ ట్రాఫికింగ్, గృహ నిర్బంధం తదితర కేసులు నమోదు చేశారు.

# ట్రంప్‌ను ఓడించాలంటే నేనే ఉత్తమం

## నాటకాలాపండి.. ముమ్మాటికీ నేనే అభ్యర్థిని

### డెమోక్రాట్లకు బైడెన్ లేఖ



**వాషింగ్టన్, జులై 9:** డెమోక్రటిక్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిని తానేనని జో బైడెన్ పునరుద్ఘాటించారు. తన అభ్యర్థిత్వంపై పార్టీలో అంతర్గత నాటకాలు, వదంతులను ఇక కట్టిపెట్టాలన్నారు. బరి నుంచి తాను వైదొలగాలని డిమాండ్ చేస్తున్న దాతలు, కొందరు డెమోక్రాట్ సభ్యులకు ఆయన సోమవారం ఈ మేరకు రెండు పేజీల లేఖ రాశారు. తన విషయంలో వీరు వ్యక్తపరుస్తున్న ఆందోళనలు ఏమిటనేది తెలుసుకున్నానని, వాటినేమీ గాలికి వదిలేయలేదని స్పష్టం చేశారు. ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఓడించేందుకు తానే ఉత్తమం అనే గట్టి నమ్మకంతో ఉన్నానని, అలాంటి విశ్వాసం లేకపోతే ఎన్నికల గోదాలోకి దూకేవాడిని కాదని చెప్పారు. బరిలో తాను ఉన్నానని, వెనుదిరిగిపోయేదే లేదని తేల్చి చెప్పారు.

**మూడున్నరేళ్ల పనితీరును 90 నిమిషాల చర్చతో తీసేయలేరు:** మూడున్నరేళ్లుగా తాను కనపరిచిన పనితీరును 90 నిమిషాల చర్చా కార్యక్రమంతో తీసిపారేయలేరని బైడెన్ అన్నారు. 'నేను వైదొలగాలని అంటున్న వారు కొద్దిమంది మాత్రమే. ఆర్థిక రంగాన్ని గాడిలోపెట్టి, నిరుద్యోగాన్ని తగ్గించి, ప్రపంచంలో అమెరికా స్థానాన్ని పునరుద్ధరించగలిగాను. 'ప్రైమరీల' ఎన్నికల్లో నాకు అనుకూలంగా ఇంతవరకు లక్షల మంది ఓట్లు వేశారు. మరి వైదొలగాలని కొంతమంది శాసనకర్తలు నన్ను ఎలా డిమాండ్ చేస్తున్నారు? నేను తప్పుకోను. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నా ధర్మం. పార్టీ అభ్యర్థిని నిర్ణయించాల్సింది వారే గానీ మరొకరు కాదు. సొంత పార్టీలో ప్రజాస్వామ్యాన్ని పట్టించుకోకుండా దేశంలో ప్రజాస్వామ్యానికి అండగా మనం ఎలా నిలబడగలం? నేను అలా చేయను. చేయలేను' అని స్వరం పెంచి స్పష్టం చేశారు. ట్రంప్‌ను ఓడించడమే ఇప్పుడు తమ ఏకైక కర్తవ్యమని చెప్పారు. సంకల్పం ఏమాత్రం సడలినా అది ట్రంప్‌నకు లబ్ధి కలిగిస్తుందన్నారు.

**తప్పుకోవాలంటున్న సొంత పార్టీ**

పోటీ నుంచి బైడెన్ తప్పుకోవాలని పాలక డెమోక్రటిక్ పార్టీ ముఖ్యులే భావిస్తున్నారు. పార్లమెంట్‌లో కీలక కమిటీల నాయకులైన అయిదుగురు డెమోక్రటిక్ పార్టీ ప్రముఖులు తాజాగా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి అభిప్రాయాన్ని బహిరంగంగా కానీ, పరోక్షంగాగానీ వ్యక్తపరిచిన డెమోక్రటిక్ నాయకుల సంఖ్య పదికి చేరింది. వీరంతా న్యాయవ్యవస్థ, సాయుధ దళాలు, ఇంటెలిజెన్స్ కమిటీలలో సభ్యులే.

## పర్వతారోహణకు వెళ్లి అదృశ్యం.. 22 యేళ్ల తర్వాత చెక్కుచెదరని స్థితిలో మృతదేహం లభ్యం

**లిమా, జులై 9:** 22 యేళ్ల క్రితం పర్వతారోహణకు వెళ్లి అదృశ్యమైన ఓ అమెరికా పర్వతారోహకుడి మృతదేహం ఇటీవల బయటపడింది. ఈ ఘటన పెరులో చోటుచేసుకుంది. వాతావరణంలో మార్పుల కారణంగా మంచు కరిగిపోవడంతో అతడి మృతదేహం బయటపడిందని పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం 2002లో అమెరికాకు చెందిన విలియం స్టాంప్‌ఫ్ల్ (59) అనే పర్వతారోహకుడు పెరూలోని హుస్కరన్ పర్వతాన్ని అధిరోంచారు. దీని ఎత్తు 6,700 మీటర్లు (22,000 అడుగులు). పర్వతం ఎక్కుతుండగా, కొంతసేపటి తర్వాత అతడు అదృశ్యమయ్యాడు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా అతడి ఆచూకీ దొరకలేదు. దీంతో పర్వతారోహకుడి కుటుంబం అతడిపై ఆశలు వదులుకుంది. కాగా తాజాగా వాతావరణంలో మార్పులువల్ల పర్వతం మీద ఉన్న మంచు కరుగుతూ వస్తోంది. అలా కరుగుతున్న సమయంలో 22యేళ్ల క్రితం అదృశ్యమైన పర్వతారోహకుడి మృతదేహం బయటపడింది. అయితే ఇన్నేళ్లు పర్వతారోహకుడి శరీరంపై మంచు దట్టంగా పేరుకుపోవడంతో అతడి శరీరం మునుపటిలానే ఉంది. ఒంటిపైన ఉన్న దుస్తులు, షూ, పాస్‌పోర్టు ఏమాత్రం చెక్కుచెదరలేదు. మృతదేహం వద్ద దొరికిన పాస్‌పోర్టు ఆధారంగా వారి కుటుంబసభ్యులను సంప్రదించామని, మృతదేహాన్ని వారికి అప్పగిస్తామని పోలీసులు పేర్కొన్నారు. ఈశాన్య పెరూలోని హుస్కరన్, కాషాన్ వంటి పర్వతాలను దేశీయ, విదేశీ పర్వాతారోహకులు అధిరోహిస్తుంటారు. కాగా ఇటీవల ఇజ్రాయెల్, ఇటలీకి చెందిన ఇద్దరు పర్వతారోహకులు హుస్కరన్ పర్వతాన్ని అధిరోహిస్తూ మృతి చెందారు.

# రాయబరేలీ హనుమాన్ ఆలయంలో రాహుల్ పూజలు



**రాయబరేలీ, జులై 9:** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తన సొంత నియోజకవర్గమైన రాయబరేలిలో మంగళవారంనాడు పర్యటించారు. బచ్రావాన్‌లోని చురువా హనుమాన్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తనసొంత నియోజకవర్గమైన రాయబరేలి మంగళవారం నాడు పర్యటించారు. బచ్రావాన్‌లోని చురువా హనుమాన్ ఆలయాన్ని దర్శించి ప్రత్యక పూజలు చేశారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాయబరేలి నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతారని, పార్టీ కార్యకర్తలతో కూడా సమావేశమవుతారని కాంగ్రెస్ జిల్లా విభాగం అధ్యక్షుడు పంకజ్ తివారీ తెలిపారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడుగా నియమితులైన తర్వాత రాహుల్‌గాంధీ తన సొంత నియోజక వర్గానికి రావడం ఇదే మొదటిసారి. కాగా, ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో రాయబరేలి నుంచి 3.90 లక్షల ఓట్ల ఆధిక్యంతో రాహుల్ గెలిచారు. కేరళలోని వయనాడ్ నుంచి కూడా భారీ మెజారిటీతో గెలిచినప్పటికీ ఆ నియోజకవర్గాన్ని ఆయన వదులు కున్నారు. వయనాయడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సొంతంగా 99 సీట్లు గెలుచు కోగా, వయనాడ్‌కు రాజీనామా చేయడంతో కాంగ్రెస్ సంఖ్యాబలం 98కి తగ్గింది.

# ఎన్డీయే నెలరోజుల పాలనపై కాంగ్రెస్ ఫ్యాక్ట్‌షీట్

**న్యూఢిల్లీ,జులై 9:** ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రధానిబాధ్యతలు స్వీకరించి సరిగ్గా నెలరోజులు పూర్తిచేసుకుంది. ఈ నేపథ్యంలో మోడీ పాలనపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈనెలరోజుల్లో మోడీ పాలనలో దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న పది కీలక అంశాలు రైలుప్రమాదం నీట్ పేపర్‌లీక్, జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు ఇలా పలు అంశాలను కాంగ్రెస్ పార్టీ ఈసందర్భంగా సోషల్ మీడియాలో ప్రస్తావించింది. పశ్చిమబెంగాల్‌లో ఘోర రైలుప్రమాదం, జమ్ముకాశ్మీర్‌లో వరుసగా ఉగ్రవాద దాడులు, ఎనిమిది మంది సైనికులు మృతి, పదిమందిప్రజలు దుర్మరణం, నీట్‌పేపర్ లీక్, నీట్‌పీజీ రద్దు,యుజిసి, నెట్‌ఫేపర్ లీక్, జాయింట్ షిఎస్ఐఆర్ నెట్‌రద్దు, పాలు కూరగాయలు,పప్పులు, ఉప్పులు, గ్యాస్‌ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కాంగ్రెస్ పార్టీ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది. అలాగే రికార్డుస్థాయిలో రూపాయి పతనం అయిందని, నిరుద్యోగం ఈ ఎనిమిది నెలల్లో రికార్డుస్థాయిని తాకిందని, ద్రవ్యోల్బణం గత 15 నెలల రికార్డును అధిగమించిందని వెల్లడించింది. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయేకు ఓటర్లు పట్టం కట్టారు. దీనితో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం కొలువు తీరింది. జూన్9న ప్రధానిగా మోడీతో పాటు 72 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. అయితే లోక్‌సభలో మొత్తం 543 స్థానాల్లో ను తమ పార్టీకి 400కిపైగా స్థానాలు గెలుచుకుంటుందని బిజెపి ఎన్నికల్లో ప్రచారంచేసుకుంది. కానీ ఆపార్టీకి ఎన్నికల్లో కేవలం 240 స్థానాలుమాత్రమే వచ్చాయి. ఇక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలంటే 293 స్థానాలు గెలవాల్సి ఉంది. దీనితో ఎన్డీయేభాగస్వామ్య పక్షం తెలుగుదేశం, జెడిఎస్, జెడియు, ఎల్జేపీ పార్టీలమద్దతో మోడీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ఇదే ఎన్నికల్లో ఇండియా కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ సొంతంగా 99 స్థానాలు గెలుచుకుని దశాబ్దం అనంతరం ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. మరోవైపు దేశంలో వరుసగామూడుసార్లుప్రధాని పదవిని అధిష్టించిన వ్యక్తిగా ప్రధాని మోడీ నిలిచారు.

# బహుబాషా గాయని ఉషాఉతుప్ భర్త కన్నుమూత



**కోల్‌కత్తా, జులై 9:** బహుబాషా గాయని ఉషా ఉతుప్ భర్త జానీచాకో ఉతుప్ సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. 78 ఏళ్ల ఉతుప్ కోల్‌కత్తాలోనే ఆయన నివాసంలో గుండెపోటుతో మరణించారు. టివి చూస్తున్న సమయంలో ఆయనకు ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు హుటాహుటిన అసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన కన్నుమూసినట్లు వైద్యులు ధృవీకరించారు. మంగళవారం ఆయన అంత్యక్రియలు పూర్తిచేసారు. ఉషా ఉతుప్‌కు కుమారుడు సన్నీ, కుమార్తె అంజలి ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ చొరవతో కన్న తల్లి ఒడికి చేరిన బాలుడు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ చొరవతో మూడేళ్ళ తర్వాత కన్న తల్లి ఒడికి చేరడంతో డీసీసీయు, పోలీస్, ఐసీడీఎస్, సీడబ్ల్యూసీ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ వెట్రి సెల్వి అభినందించారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలానికి చెందిన 12 ఏళ్ళ బాలుడు అలిగి 2021లో ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు. అయితే, కొడుకు ఇంటి నుంఇచ వెళ్ళిపోయినా తల్లి ఎవరికీ ఎలాంటి ఫిర్యాదుచేయలేదు. ఎవరైనా అడిగినా, బంధువుల ఇంటికి వెళ్ళాడుఅని చెప్పేది. అయితే, ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలంలోని ఇంటి నుంచి వెళ్ళిపోయిన ఆ బాలుడు పశ్చిమబంగా రాష్ట్రంలోని హౌరా రైల్వే స్టేషన్‌లో ప్రత్యక్షమయ్యాడు. ఒంటరిగా అనుమానితుడిగా ఉన్న బాలుడిని గమనించి రైల్వే శాఖ పోలీస్ సిబ్బంది బాలుడిని చేరదీసి హౌరాలోని స్థానిక ఐటెండ్ కమ్యూనిటీ డవలప్‌మెంట్ సొసైటీ అనే చైల్డ్ కేర్ సంస్థలో చేర్పించారు. అనంతరం ఇటీవల డీసీపీయు, సీడబ్ల్యూసీ అధికారులు ఘర్‌పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తూ ఉండగా అతడు ఇచ్చిన అస్పష్టమైన సమాచారంతో బాలుడిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా అని ప్రాథమికంగా గుర్తించిన హౌరా అధికారుల బృందం ఏలూరు జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్యచక్రవేణిని ఫోన్‌లో సంప్రదించి బాలుడి వివరాలు తెలుసుకునేలా వీడియో కాల్ చేశారు. బాలుడితో మాట్లాడిన ఏలూరు జిల్లా డీసీపీవో అతని తల్లిదండ్రుల పేర్లు, ఊరు వంటి వివరాలు ఏమన్నా కొన్ని గుర్తు చేసుకోవాలని కోరగా, తాను కేఆర్.పురం పరిధిలోని కోయ గిరిజన వర్గానికి చెందిన బాలుడినని వివరించాడు. దీంతో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాలతో జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కే.పద్మావతి పర్యవేక్షణలో జిల్లా డీసీపీవో సూర్యచక్రవేణి ఆధ్వర్యంలో బాలుడి ఫొటోతో ఏలూరు జిల్లాలోని ఐసీడీఎస్, సీడీపీవో సిబ్బంది సమన్వయంతో పలు గిరిజన హాస్టళ్లు సహా పలు గ్రామాల్లోవిచారణ చేపట్టారు. చివరకు బుట్టాయగూడెంలో బాలుడి తల్లిని గుర్తించారు. అనంతరం బుట్టాయగూడెం చేరుకున్న సిబ్బంది బాలుడి తల్లి, కొడుకులతో గ్రూపు వీడియో కాల్ ఏర్పాటు చేశారు. దీనిలో బాలుడు తల్లిని గుర్తించడంతో ఆ బాలుడిని ఏలూరు జిల్లా పంపేందుకు అవసరమైన పత్రాలు సమర్పించాలని హౌరా పోలీసు అధికారులను కోరగా సంబంధిత వివరాలను పంపారు. దీంతో బాలుడిని ఏలూరు జిల్లాకు పంపించేలా అనుమతినిస్తూ హౌరా బాలల సంరక్షణ సమితి వారు ఉత్తర్వులు జారీ చేశారు. ఈనేపథ్యంలో జులై 8వ తేది ఉదయం సంబంధిత అధికారుల పర్యవేక్షణలో బాలుడిని రైలు ప్రయాణం ద్వారా సిబ్బంది ఏలూరు తీసుకొచ్చి శనివారపుపేటలోని జిల్లా బాలల సంరక్షణ సమితి ముందు హాజరుపరిచారు. అనంతరం మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి సమక్షంలో బాలుడిని అతని తల్లికి క్షేమంగా అప్పగించారు.




## అంజన్న ఆలయంలో మొక్కు తీర్చుకున్న నాయకర్



ప్రభాతవార్త నరసాపురం: మొగల్తూరు రోడు లో ఉన్న భక్తాంజనేయ స్వామి వారి ఆలయాలంలో 108 కొబ్బరికాయల మొక్కుబడి చెల్లించుకున్న నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ . ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ కు రాజ్యాంగం పుస్తకాన్ని అందజేసిన దళిత నాయకులు



భీమవరం జులై 9 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ను దళిత నాయకులు కలిసి భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందజేశారు. దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్, ఇంటింటా రాజ్యాంగం పుస్తకాన్ని జిల్లా అధికారులందరికీ అందిస్తున్నామని, ప్రతి ఒక్కరికీ రాజ్యాంగంపై అవగాహన ఉండేందుకు ఈ పుస్తకాన్ని అందిస్తున్నామని అన్నారు. అణగారిన వర్గాలకు చెందిన ప్రజలకు రాజ్యాంగంలో అనేక హక్కులున్నాయని, వీటిపై జిల్లాలో సభలు సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాలపర్తి జొనా, గొల్లా రాజ్ కుమార్, ఆలమూరి బాబ్జీ, మరపట్ల మునియ్య దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైవే లో గుంతలు పూడ్చాలి



ప్రభాత్ వార్త నరసాపురం :నరసాపురం ఎమ్మెల్యే కార్యలయంలో నియోజకవర్గ శాసన సభ్యులు లిబొమ్మిడి నాయకర్ టాటా ప్రాజెక్ట్ లిమిటెడ్ హైవే భద్రత అధికారుల తో మంగళవారం సమిక్ష సమావేశం నిర్వహించారు. నర్సాపురం నియోజకవర్గం మీదుగా వెళ్తున్న నేషనల్ హైవే 216ను నిర్మించిన టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క ప్రస్తుత దశ, ప్రణాళికాబద్ధమైన నిర్వహణ, సిసి రోడ్లకు కనెక్టివిటీ మరియు హైవేపై వర్షాల సమయంలో నిలిచిపోతున్న నీటి గురించి ఆయన అడిగారు. ప్రాజెక్ట్ చివరి దశలో భద్రతా చర్యలను పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే పట్టుబట్టారు మరియు హైవే అంతటా భద్రతను పెంచడానికి వారి సిఫార్సులను కోరారు. ఈ సమావేశంలో హెచ్ఆర్ &లీగల్ ఎం.కె.రామరాజు,అడ్మిన్ ఇంచార్జ్ కిరణ్,ప్రాజెక్ట్ మేనేజర్ కె.వి.గోపాల్ కిరణ్, హైవే ఇంచార్జ్ పి.శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు

## డాక్టర్ రాజ్యలక్ష్మిని పరామర్శించిన టిడిపి నేతలు



ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం పట్టణం కు చెందిన టిడిపి నాయకురాలు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు టిడిపి పార్లమెంట్ మహిళా విభాగం అధ్యక్షురాలు డా.సిరిగినిడి రాజ్యలక్ష్మి ఇటీవల కాలంలో కంటి ఆపరేషన్ చేయించుకున్నారు.వారి ఇంటికి వెళ్లి రాజ్యలక్ష్మి ని కలిసి కాసేపు మట్లాడి ఆరోగ్య యోగక్షేమాలు అడిగితెలుసుకున్న నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాదికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ నర్సాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ కొలచన శ్రీ పద్మ బొర్రా చిన్నయమ్మ బొమ్మి రాజేశ్వరి మాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు అందే రామకృష్ణ పెండ్రా శ్రీను ఎండీ .మౌలాలి ఖాన్ యర్రంశెట్టి నాగేశ్వర్ రావు ముక్కు బాబూరావు కొప్పిరెడ్డి నాగు భూపతి బాబ్జీ జెండా రాజు మాసెన్ తదితరులు పాల్గొన్నారు ఆమె త్వరగా కోలుకోవాలని రామరాజు ఆశాభవం వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులను దారి మళ్లించిన వైసిపి

- ఈ నాలుగేళ్లలోనే అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తాం
- గత తప్పిదాలు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం
- కేంద్రఉక్కు,భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ



భీమవరం జులై 9 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించిందని, నిధులను దుర్వినియోగం చేసిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విమర్శించారు.

భీమవరం బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందని, స్వల్ప సమయంలో కొన్ని విషయాలపై అవగాహన చేసుకున్నానని, కేంద్ర మంత్రులను ఇతర అధికారులను రాష్ట్ర అభివృద్ధిపై కలిసి చర్చించడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రానికి అందరూ సహకరిస్తున్నారని అన్నారు. గతంలో జరిగిన తప్పిదాలను వివరించారని, ఇచ్చిన నిధుల అరా తీసిన వివరాలు తెలియడం లేదన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం మళ్లింపు చేశారని, నిబంధనల ప్రకారం నిధులను ఖర్చులు చేయాలని అటువంటి ఏమి లేకుండా నిధులు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ఐదేళ్లు కాకుండా ఈ నాలుగేళ్లలోనే అభివృద్ధి కార్యక్రమాలన పూర్తి చేస్తామని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్ట్ లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరడం జరిగిందని, ప్రత్యేక హొదా, పోలవరం, స్టీల్ ప్లాంట్ తదితర విషయాలపై కేంద్ర పెద్దలతో మాట్లాడటం జరుగుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోది కట్టుబడి ఉన్నారని, అదే విధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు నార్నీ తాతాజీ, పేరిచర్ల సుభాష్, కాగిత సురేంద్ర, జుత్తిగ నాగరాజు, కోమటి రవికుమార్, కోట రాంబాబు, పీవీ రాఘవులు, అల్లూరి సాయి దుర్గరాజు, కొవ్వూరి వెంకట రెడ్డి, రావూరి సుధ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ తోనే దివ్యాంగులకు ఆరోగ్యం

ముసునూరు, జూలై09 ప్రభాతవార్త: ఫిజియోథెరపీ తోనే దివ్యాంగులకు ఆరోగ్యమని డాక్టర్ ప్రశాంతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రమణక్కపేట ఎం.పీ. పి .ఎస్ పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లలకు ఫిజియోథెరపీ చేయించాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే జాగ్రత్తలను పాటిస్తూ ఫిజియోథెరపీ సమయానుకూలంగా చేయించినట్లయితే పిల్లలకు పూర్తిగా అంగవైకల్యం తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. రక్త ప్రసరణ సక్రమంగా జరిగి దివ్యాంగుల అవయవాలు చక్కగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి ఎం వి ఎల్ నారాయణరావు, జె .నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పేద మధ్యతరగతి ప్రజలకు ఓ వరం....

- మాట నిలబెట్టుకోవడంలో చంద్రన్న నెంబర్ వన్
- రెండు నెలల లోపు లోనే వేగంగా సర్కారు ముందడుగు
- పోలవరం అమరావతి కదలిక చైతన్య భరితం
- టిడిపి ఇన్చార్జి రామరాజు



నరసాపురం ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇంకా రెండు నెలలు కాకుండానే అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని ప్రజల్లో నమ్మకం మరింత ప్రతిష్టమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పని వేగం రాష్ట్రానికి శుభసూచకంగా మారాయని ఇందుకు ఉచిత ఇసుక అమలు చేయడమే గొప్ప ఉదాహరణ అని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పి రామ రాజు అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత ఇసుకతో భవన నిర్మాణం పనులు మరింత వేగం పుంజుకుంటాయని బాగున్నారా నిర్మాణ కార్మికులకు చేతినిండా పని దొరుకుతుందని జగన్ హయాంలో భవన నిర్మాణం రాష్ట్రంలో పూర్తిగా చదిగలబడిందని ఆయన అన్నారు, ఉచిత ఇసుక పేద సామాన్య కుటుంబాలకు వరమన్నారు. పోలవరం అమరావతి పనులను కూడా చంద్రబాబు పరుగులు తీస్తున్నారని ప్రతి రంగాన్ని ఆయన స్వయంగా పరిశీలించి జగన్ హయాంలో నాశనం అయిన తీరును శ్వేత పత్రం విడుదల చేస్తూ ఆ రంగాలకు జవసత్వం కల్పించేలా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర మత్స్య కార్మిక నాయకుడు కొప్పాడా రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ ఇసుక వల్ల మార్కెట్ రంగం పరుగులు తీస్తుందన్నారు. గతంలో ట్రాక్టర్ ఇసుక 5000 నుండి 6000 వరకు పలికేదని ఇప్పుడు 2000 మూడు వేల మధ్యలో



దొరుకుతుందన్నారు. పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ మొగల్తూరు నాయకులు జోగి పండు గుబ్బల నాగరాజు అధికారి అనంతరామారావు తదితరులు మాట్లాడారు.మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు కొలచన శ్రీ పద్మ గుడాల సునీత బొర్రా చిన్నయమ్మ బొమ్మి రాజేశ్వరి షేక్ యూనిస్ బేగం చెల్లబోయిన కనకదుర్గ శంకు భాస్కర్ నాయుడు (తుమ్మ) 31వ వార్డు టీడీపీ కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ) మాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు జోగి రాధాకృష్ణ నర్సాపురం మండల కార్యదర్శి అందే రామకృష్ణ మల్లాడి మూర్తి పెండ్రా శ్రీను బొల్ల చంటి పాల రాంబాబు జక్కంశెట్టి బాలాజీ యర్రంశెట్టి నాగేశ్వర్రావు ముక్కు బాబూరావు కోరాడ పాపారావు నాగిడి రాంబాబు వాటలా శేఖర్ కొప్పిరెడ్డి నాగు కటకంశెట్టి పెద్దిరాజు గుడాల నాని చెల్లబోయిన రమేష్ మావూరి ఆనంద్ జి సత్యన్నారాయణ మాసెన్ భూపతి బాబ్జీ సత్యన్నారాయణ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## స్కానింగ్ సెంటర్లపై నిఘా పెంచండి - చట్టరీత్యా నేరం....

- గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయవద్దు
- తనిఖీలులిముమ్మరంలి చేయాలి...
- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ఏలూరు, ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టం – 1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహాకమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ, రెవిన్యూ, పోలీస్, అధికారులు



సమన్వయంతో పనిచేసి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసి పీఎన్ డిటి) చట్టం పటిష్ట అమలుకు పటిష్టమైన చర్యలు


7వ పేజీలో

## ప్రపంచ జనాభా దినోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ



భీమవరం జులై 9 ప్రభాతవార్త : జనాభా నియంత్రణ సామాజిక బాధ్యత అని, ఏ దేశ ప్రగతి అయిన ఆ దేశ జనాభాపై ఆధారపడి ఉంటుందని భీమవరం ఐఎంఎ అధ్యక్షులు డా జి బాలకృష్ణంరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ బ్రోచర్ ను ఆవిష్కరించారు. బాలకృష్ణంరాజు మాట్లాడుతూ అధిక జనాభా గల దేశాలు అభివృద్ధి కుంటిపడి అనేక ఇబ్బందుల్లో ఉంటున్నారని, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న దేశాలలో చైనా తరువాత మన భారతదేశమేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నేపథ్యంలో కుటుంబ నియంత్రణ అమల్లో చిత్తశుద్ధిగా ఆపరేషన్లు చేయిస్తున్నారని అన్నారు.

## జిల్లాకు కొత్తగా న్యాయమూర్తులు



ఏలూరు సిటీ ప్రభాతవార్త : : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కొత్తగా వివిధ కోర్టులలో న్యాయమూర్తులుగా నియమింపబడిన న్యాయమూర్తులు పి .వి. నాగరంజిత్ కుమార్ (తణుకు), కాళహస్తి రాజరాజేశ్వరి తేజస్వి (జంగారెడ్డిగూడెం), వి.ఎస్. ఎన్ . లక్ష్మి లావణ్య (పాలకొల్లు), బండి రచన (ఏలూరు) మంగళవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రెవిన్యూ అంశాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో న్యాయమూర్తులు పాల్గొన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, ఏలూరు రెవిన్యూ డివిజినల్ అధికారి ఎన్ .ఎస్. కె. ఖాజావలి, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన డ్వాక్రా మహిళలు



ప్రభాతవార్త నరసాపురం రూరల్ : నర్సాపురం ఎమ్మెల్యే కార్యాలయంలో మొగల్తూరు మండలం కాళీపట్నం (క్లస్టర్) డ్వాక్రా మహిళలు నర్సాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ గారిని కలిసి వారి క్లస్టర్ యొక్క సమస్యలను డ్యాక్రా అభివృద్ధి విధానం మెరుగు పరచాలని నాయకర్ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు విరమహిళలు తదితరులు పాల్గొన్నారు

## సొంత నిధులతో అభివృద్ధి పనులు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఇటీవల కురిసిన వర్షాలకు ధర్మాజీగూడెం ప్రభుత్వ జూనియర్‌కళాశాల సమీపంలో రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రయాణీకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ స్వగ్రామానికి తన వంతు సహకారం ప్రభుత్వం, ప్రజల భాగస్వామ్యంతో రోడ్డుకు మరమ్మతు పనులు చేయించారు. 2009 నుంచి గుంతలు పడినా ఇప్పటి వరకు సరైన చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. దీంతో చింతలపూడి నుంచి ఏలూరు వెళ్ళే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. ఎమ్మెల్యే రోషన్‌కుమార్ చొరవతో ప్రయాణీకుల అవస్థలు తొలగిపోయాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌ను కళాశాల యాజమాన్యం, గ్రామస్తులు, ప్రయాణీకులు అభినందనలు తెలిపారు.

**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

## ప్రతీ ఒక్కరూ మొక్కను నాటి ప్రకృతిపై ప్రేమను చాటుకోవాలి

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ప్రతీ ఒక్కరూ ప్రతీ సందర్భంలో ఒక మొక్కను నాటి ప్రకృతిపై తమకున్న ప్రేమ, బాధ్యతను చాటుకోవాలని జంగారెడ్డిగూడెం సీఐ వి.రాజేష్ అన్నారు.జంగారెడ్డిగూడెంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూలులో మంగళవారం గోగ్రీన్ కార్యక్రమంలో భాగంగా నేచర్ ఆఫ్ నేచర్ – పర్యావరణం అవగాహన ర్యాలీన ఇర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను, ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు ప్రధాన పాత్ర వహిస్తాయని, వాటిని నాటడం, పరిరక్షించడం, పోషించడం దైవ కార్యమేనని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ద్వారా ప్రకృతి రుణాన్ని ఎంతో కొంత తీర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారిచ్చిన మొక్కలను ప్రతీ షాపులో పంచుతూ వాటిని పోషించి పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. స్థానిక మసీదు సెంటర్‌లో మానవ హారంగా ఏర్పడి పర్యావరణాన్ని, మట్టిని వాతావరణాన్ని రక్షించడమే భావి భారత పౌరుల ప్రధాన



కర్తవ్యమని నినాదాలిచ్చారు. సీఐ రాజేష్, అటవీ, పోలీస్ శాఖల సిబ్బంది, ఏలూరు జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు లకణవరపు భోగేశ్వరరావు, ప్రిన్సిపల్ వి.లక్ష్మీనారాయణరెడ్డి, వృక్షాభిమానులు పాల్గొన్నారు.

## వాణిజ్య పంటలపై అవగాహన పెంపొందించుకోవాలి.
## సి టి ఆర్ ఐ హెడ్ శాస్త్రవేత్త డా.సుబ్బయ్య వెల్లడి

జీలుగుమిల్లి–ప్రభాతవార్త :వాణిజ్య పంటలు పండించే రైతులకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహాలు ఇవ్వడమే కాకుండా ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎందుకు అవకాశం ఉంటుందని ప్రతి రైతు వాణిజ్య పంటల వైపు అవగాహన పెంపొందించు కోవాలని సి టి ఆర్ ఐ హెడ్ శాస్త్రవేత్త డాక్టర్ వై సుబ్బయ్య రైతులకు సూచించారు. మంగళవారం ఐ కార్– సి టి ఆర్ ఐ కేంద్ర పొగాకు పరిశోధన కేంద్రం రైతు విభాగంలో 2024– 25 ఆర్థిక సంవత్సరం గాను ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా పసుపు విత్తనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. సుబ్బయ్య మాట్లాడుతూ సిటిఆర్ఐ డైరెక్టర్ డా. మాగంటి శేష మాధవ్ ఆదేశాల మేరకు ఎస్సీ ఎస్టీ రైతులకు పసుపు విత్తనాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సిటిఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పసుపు, మినుము, మొక్కజొన్న, మునగ తదితర వాణిజ్య పంటలు నాటిన దగ్గర నుండి పంట వచ్చే సమయం వరకు చేయాల్సిన సస్యరక్షణపై అవగాహన కల్పించారు. మండల ఉద్యాన శాఖ అధికారి ఎం నవీన మాట్లాడుతూ వాణిజ్య పంటలకు, అంతర పంటలకు ఎస్సీ ఎస్టీ రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని వాటిని ఏ ఏ పంటలకు



వినియోగించుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 80 మంది రైతులకు ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా 80 మంది రైతులకు పసుపు విత్తనాన్ని ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సి టి ఆర్ ఐ శాస్త్రవేత్త ఎం వెంకటేశ్వరరావు, సిటిఆర్ఐ ఫారం మేనేజర్ టి వెంకటేశ్వరరావు, టి రమేష్, సిహెచ్ సుధాకర్ బాబు, వై వెంకటేశ్వరరావు, బి దుర్గారావు, జి ఎస్ ఎం అన్నపూర్ణ, డి దేవానంద్ రైతులు మహిళలు పాల్గొన్నారు.

## ఉసులుమర్రు లో ఉచిత ఇసుకహో కార్యక్రమాన్ని ప్రారంభించిన
## - పెరవలి మండల తహాశీల్దార్ డి.సుధ





ప్రభాత వార్త పెరవలి మండలం :పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామంలో మంగళవారం ఉచిత ఇసుక కార్యక్రమాన్ని పెరవలి మండలం తహాశీల్దార్ డి.సుధ ప్రారంభించారు ఆమె మాట్లాడుతూ.ఒక వ్యక్తి ఒక రోజులో కేవలం 20 టన్నులకు మాత్రమే అనుమతి అని. ఏమైనా ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ 180042 నెంబర్‌హొకి ఫిర్యాదు చెయ్యవచ్చు. ఉచిత ఇసుకహొ విధానాన్ని కీ 24/7 కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రస్తుతం ఉసులుమర్రు వద్ద నిల్వా ఉన్న 33065 టన్నులు, అందుబాటు ఉన్నదని తెలిపారు కార్యక్రమ%శీ% లో ఎంపిడిఓ హీమ మహేశ్వరి, దీనికి మండల సర్వేర్ ఇంచార్జి ఉంటారని తెలిపారు ఈకారక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, మరియు గ్రామ విఆర్వో విఆర్ఎ మొదలైనవారు పాల్గొన్నారు

## పనిచేసే ప్రదేశాలలో మహిళలపై అకృత్యాల నివారణ కు కొత్తచట్టం
## తాహిశీల్దర్ దాసరి సుధ

### - మండల కమిటీ నోడల్ ఆఫీసర్గా ఎంపీడీవో
### - మండల కమిటీ సభ్యుడిగా సలాది ఉదయ భాస్కరరావు

ప్రభాత వార్త :పెరవలి మండలం :మండలం లో పనిచేసే మహిళా ఉద్యోగినుల రక్షణార్థం వారు పనిచేసే కార్యాలయాల్లో మిగిలిన ఉద్యోగస్తుల వలనగాని మరి ఏ ఇతర కార్యాలయంలో పనిచేయుచున్న ఉద్యోగస్తుల వల్ల గాని ఏదైనా వేధింపులు తులనాడటం బెదిరించటం వంటి సంఘటనలు ఎదురైన ఎడల బాధితులకు మానసికంగా సపోర్టుగా ఉండుటకు గాను మండల స్థాయిలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు పెరవలి తాసిల్దార్ డి సుధ తెలియజేశారు జూలై 9వ తేదీ మంగళవారం పెరవలి తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ పెరవలి మండల కమిటీ సభ్యులుగా డిప్యూటీ తహసిల్దార్ ఏ కనకదుర్గ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ మురళీకృష్ణ వశిష్ట వినియోదారుల సంఘం అధ్యక్షులు సలాది ఉదయభాస్కరరావు లను కమిటీ మెంబర్లుగా నియమించినట్లు ఆమె తెలియజేశారు. పైన తెలిపిన కమిటీ సభ్యులు ఈ కార్యాలయంలో కానీ లేదా పెరవలి మండల పరిధిలో ఏ కార్యాలయం అయినా కానీ ఎవరైనా మహిళా ఉద్యోగినుల పట్ల అవమానకర లేదా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లుగా తెలిసిన యెడల లేదా మహిళా ఉద్యోగులే నేరుగా ఫిర్యాదు చేసిన యెడల బాధితురాలను మరియు బాధకు గురి చేసిన వారిని ఇరువురిని కలిసి వారి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టవలెను లేదా సదరు సమస్య విషయంపై సంబంధిత మండల నోడల్ ఆఫీసర్ ను గానీ పోలీసు వారిని గాని కలిసి రిపోర్ట్ చేయవలెను. ఈ కమిటీ సభ్యులు మండలంలోని అన్ని గ్రామాలలో కార్యాలయాల్లో వారి సమస్యల నివారణకు అవగాహన కల్పించవలెను అన్నారు. పదిమంది కానీ అంతకుమించి కానీ ఉద్యోగులు పనిచేస్తున్న ప్రభుత్వ కార్యాలయాలైన ప్రైవేటు కార్యాలయాల్లో అయినా మహిళా ఉద్యోగుల మీద ఏదైనా మిస్ బిహేవ్ చేయడం గాని వాళ్ళ మీద వేరే రకంగా ఏదైనా ఎరాస్మెంట్ కానీ గాని ఏదైనా ఉన్నట్టయితే అలాంటి వాళ్ళకి సపోర్ట్ చేసి సేవ్ చేయడం కోసం కొత్తగా గవర్నమెంట్ పెట్టిన చట్టం ప్రకారం మనం ఇంటర్నల్ గా లోకల్ గా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ అని ఒకటి



ప్రతి ఆఫీసులో ఏర్పాటు చేసుకోవాలని ఆమె అన్నారు. అలాగే డిస్ట్రిక్ట్ లెవెల్లో డిస్టిక్ ఆఫీసర్స్ తో లోకల్ కమిటీ అక్కడ ఉంటుంది అన్నారు. ఈ కమిటీ ద్వారా వచ్చిన సమస్యలు చూసుకోవడం కోసం నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయిలో ఎంపీడీవో ఉంటారు అన్నారు. ఈ కమిటీ ఏర్పాటు చేసిన కార్యాలయంలో సీనియర్ ఎంప్లాయి ప్రిసైడింగ్ ఆఫీసర్ కింద ఉంటారు అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన ఒక మహిళా ఉద్యోగిని పెట్టుకోవాలి. ఈ కమిటీలలో ఒక ఎన్జీవో కంపల్సరీ అంటే సోషల్ సర్వీస్ చేసే కన్స్యూమర్స్ అసోసియేషన్స్ వారు ఉంటారు. ఏదైనా సమస్యలు ఉన్నప్పుడు వాళ్ళని ఈ కమిటీ వారు కూర్చోబెట్టి మాట్లాడటం సాల్వ్ చేయగలిగితే సాల్వ్ చెయ్యడం లేదంటే వారి వల్ల కూడా కాకపోతే జిల్లా స్థాయి కమిటీ దృష్టికి వెళ్తారు అన్నారు. తదుపరి చర్యలలో భాగంగా వాళ్ళ మీద యాక్షన్ తీసుకోవడం కూడా ఉంటుంది అది లేడీస్ లేడీస్ కంప్లైంట్స్ అయినా సరే లేకపోతే జెంట్స్ లేడీస్ కంప్లైంట్ అయిన సరే ఈ కమిటీ ద్వారా తగు పరిష్కార మార్గాలు చూపించడం జరుగుతుందని ఆమె అన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని పంగిడిగూడెం గ్రామం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు,పుస్తకాలను స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేతులు మీద గా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,జనసేన ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు, తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ ను కలిసిన ప్రధానోపాధ్యాయుల సంఘం



అత్తిలి – జులై 9 ( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘము వారు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ని కలిసి పాఠశాల విద్యావ్యవస్థలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తెలియజేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు నాయకత్వములో రాష్ట్రములోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులతో మంత్రి దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లా మని పశ్చిమ గోదావరి జిల్లా సంఘం అధ్యక్షుడు నే ల పా టి వెంకట రమణ తెలిపరు. విద్యాశాఖమంత్రి లోకేష్ ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, సమీక్ష చేపట్టి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమైన సమస్య 117 జిఓ 4,5 తరగతుల ను ఉన్నత పాఠశాలలో కలపడం, రెండు సంవత్సరాల నుండి పాఠశాలల కు నిర్వాహణ నిధులు విడుదల కాకపోవడం, నాడు– నే డు పనులు ప్రధానోపాధ్యాయుల కు అప్పగించడం తదితర సమస్యలు తెలిపారు. లోకేష్ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రతి ప్రధానోపాధ్యాయునితో అభిమానముగా పలకరించారని పశ్చిమ గోదావరి జిల్లా సంఘం అధ్యక్షుడు నే ల పా టి వెంకట రమణ తెలిపరు. అనంతరం సంఘము ప్రతినిధులు అందరూ సెక్రటేరియట్ కు వెళ్లి అధికారులకు సమస్యల విజ్ఞాపనలను అందజేశారు.

## స్కంద పంచమి పూజలు

అత్తిలి – జులై 9 ( ప్రభాత వార్త ): అత్తిలి గంటా వారి పుంతలో గల కొండలరాయుడుకు ఈ నెల 11 న స్కంద పంచమి సందర్భంగా విశేషం పూజలు హోమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల సత్యనారాయణరాజు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొనాలని ఆయన కోరారు.

### బుడగ, బెడజంగాలను ఎస్సీలుగా గుర్తించి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి. సిపిఐ ఏరియా కార్యదర్శి వెంకట్రావు విజ్ఞప్తి.



ఉండి .జులై 9.ప్రభాతవార్త : బుడగ, బేడా జంగాలను ఎస్సీలుగా గుర్తించి కుల ధృవీకరణ పత్రాలను ఇవ్వాలని సీపీఐ ఉండి ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు కోరారు. ఈమేరకు బుడగ బేడా జంగాలతో సీపీఐ ఆధ్వర్యంలో ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజుకు వినతిపత్రం మంగళవారం సమర్పించారు. ఈసందర్భంగా కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ తీవ్ర వెనుకబాటుతనంతో వున్న బుడగ, బేడా జంగాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం వీరిని ఎస్సీ జాబితాలో చేర్చుతామని చెప్పి మోసం చేసిందన్నారు. ప్రస్తుతం వీరికి ఏవిధమైన కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్నారు. ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు స్పందిస్తూ బుడగ, బేడా జంగాల సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ నాయకులు సనపల శ్రీనివాస్,కొమరాని శ్రీను, జంగాల సంఘం అధ్యక్షుడు వీరన్నపల్లి పెద్దులు,నెళ్ళగంటి చెంచు,కె.వెంకన్న, శివరాత్రి పెదవెంకన్న,వంటెద్దు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 11న ఉచిత మెగా వైద్య శిబిరం

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం జెమిని ఆసుపత్రి, కామినేని ఆసుపత్రి (విజయవాడ) వారి ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక జెమిని ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నామని జెమిని ఆసుపత్రి వారు ఒక ప్రకటనలో తెలిపారు. కామినేని ఆసుపత్రి స్పెషలిస్ట్ కన్సల్టెన్సీ డాక్టర్ కే.కిరణ్‌కుమార్, డాక్టర్ పి.సుధీర్, డాక్టర్ కొడాలి రామ్‌ప్రసీన్, డాక్టర్ కే.స్వాతి రోగులకు పరీక్షిస్తారని జెమిని ఆసుపత్రి వారు తెలిపారు.

## మొక్కులు తీర్చుకుంటున్న యువత



**చాట్రాయి, జులై 9, ప్రభాతవార్త : చాట్రాయి మండలం ఆరుగొలను పేట గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకుడు ఇజ్జిగాని మురళి ద్వారకా తిరుమల కాలినడకన మంగళవారం బయలుదేరారు. కూటమి ఘనవిజయం సాధించాలని ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నామని యువకులు తెలియజేశారు. ఆ వెంకటేశ్వర స్వామి దయవల్లే కూటమి ఘనవిజయం సాధించిందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.**

## మండల సర్వసభ్య సమావేశం
## అధికారులతో ఎమ్మెల్యేమద్దిపాట

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ద్వారకా తిరుమల మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరం నందు మండల పరిషత్ అధ్యక్షురాలు బొండాడ మోహిని వెంకన్న బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దానికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని మండల పరిషత్ అభివృద్ధి గురించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో 23 శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సంఖ్య పెరగాలి

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సంఖ్య పెరగాలని, అడ్మిషన్లు పెంచే బాధ్యత కాలేజీ యాజమాన్యానిదేనని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుష్మా కౌముది, వారి అధ్యాపక సిబ్బందితో మంగళవారం ఎమ్మెల్యే రోషన్‌కుమార్ చింతలపూడి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్‌కుమార్ మాటాల్డఉతూ ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, పోలీస్, టీచర్స్ ఇంకా ఎన్నో ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు సాధించగలుగుతున్నారన్నారు. దీనికంతటికి కారణం ప్రైవేట్‌గా చదివే విద్యార్థులలో పోటీ పడి నాణ్యమైన విద్యను చదివి మెరిట్‌లో ఉద్యోగాలు సాధించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కళాశాల అధ్యాపకులు నాకెందుకులే అనే ఉదాసీనత వీడి విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలాన్నరు. మౌలిక సదుపాయాలు కళాశాలలకు అన్ని విధాల ప్రభుత్వం కల్పిస్తోందని



ఎమ్మెల్యే రోషన్‌కుమార్ పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కనీసం 30కి తగ్గకుండా విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచాలని, కళాశాల అధ్యాపకుల బాధ్యత ఈ విషయంలో ఉందన్నారు. ప్రభుత్వ కళాశాలపై ఇంతటి శ్రద్ధ చూపించిన ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు కళాశాల అధ్యాపకుల బృందం కృతజ్ఞతలు తెలిపింది.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు ఘన స్వాగతం



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఏలూరు పార్లమెంట్ సభ్యునిగా భారీ మెజార్టీతో గెలుపొంది ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసినఅనంతరం తొలిసారిగా ఏలూరు వస్తున్న ఎం.పీ మహేష్ యాదవ్ మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టులో జంగారెడ్డిగూడెంకు చెందిన పలువురు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం పట్టణం నుంచి పట్టణ ఉపాధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, సీనియర్ నాయకులు మద్దిపాటి నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీధర్, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు కోనేటి చంటి, నంగులూరి జగత్, గెడా సుబ్రహ్మణ్యం, పాకనాటి అంజిబాబు, వరికూటి ధర్మయ్య, రాంబాబు, నాని క్రిష్, తెలగారపు సాయి, సాయిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బ్యారన్‌కు రూ.9లక్షలు పంట రుణం ఇవ్వాలి


**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** 2024–25 రాబోయే సీజన్‌కు బ్యారన్ ఒక్కింటికి రూ.9లక్షలు పంట రుణం ఇవ్వాల్సిందిగా జంగారెడ్డిగూడెం రెండవ వేలం కేంద్రాల రైతు సంఘాల నాయకులు మంగళవారం జంగారెడ్డిగూడెంలోని బ్యాంకర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. 2023–24 సీజన్లోఓ వర్జీనియా పొగాకు పంటకు ఒక ఎకరాకు సుమారు రూ.3లక్షలు ఉత్పత్తి వ్యయం అయిందని, 2024–25 రాబోయే సీజన్‌కు బ్యానర్‌కు ఇంకా ఖర్చు పెరిగే అవకాశాలుఉన్నాయని రైతు సంఘాల నాయకులు బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు రైతు సంఘం రెండవ కేంద్రంలో అధ్యక్షుడు సత్రం వెంకట్రావు, ఉపాధ్యక్షుడు



అట్లూరి సతీష్, సెక్రటరీ వీవీఎన్.ప్రకాష్‌రావు (చంటిబాబు), మొదటి వేలం కేంద్రం 18 రైతు సంఘం నుంచి వామిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవాలయం

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** మండలంలోని గుర్వాయిగూడెంలోని శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయం మంగళవారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారు జాము నుంచి ఆలయ అర్చకులు స్వామివారికి వివిధ పూజ ఆకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారికి ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఏలూరు జిల్లా చాట్రాయికి చెందినశ్రీరామదూతహనుమాన్ భక్త బృందం వారు హనుమాన్‌చాలీసా పారాయణ నిర్వహించారు. మధ్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా రూ.1,46,395లు సమకూరింది. సుమారు 1200మంది భక్తులకు స్వామివారి



నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## ఉచిత ఇసుక విధానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన నెలకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేశారని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. చింతలపూడి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మంగళవారం ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక దందా నడిచిందని విమర్శించారు. దాదాపు 50వేల కోట్లకు పైగా ఇసుక దందా జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఇసుక దందాతో 10లక్షలకుపైగా గృహాలను నిర్మించుకోవచ్చునని, అంటే ఏ విధ:గా ఇసుక దోపిడి జరిగిందో ప్రజలు గమనించాలన్నారు. ఉచిత ఇసుక పాలసీ ద్వారా బడుగు, బలహీనవర్గాలలో ఆనందం కలుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఒకప ఏదవాడు ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు అయితే, అందులో రూ.3లక్షలు ఇసుకకే ఖర్చయిందన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఏదైతే



హామీనిచ్చారో ఆ హామీ మేరకు జీవో నెంబ.43ను విడుదల చేసారన్నారు. ఇసుక పాలసీని అమలు చేయడమే కాకుండా జిల్లాస్థాయిలో కమిటిని వేసి, ఆ కమిటిని మానిటరింగ్ చేస్తున్నారన్నారు. ప్రజలకు ఉచితంగా సిఉక అందే విధ:గా సీఎం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, మోదీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, తాటి అప్పారావు, కనమతరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ధర్మరాజు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లపై నిఘా పెంచండి - చట్టరీత్యా నేరం...

చేపట్టాలన్నారు. పీసి పీఎన్ డిటి చట్టం అమలుతీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్ జివోల ప్రతినిధుల సమన్వయంతో సంబందిత అధికారులు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లలో అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. స్కానింగ్ ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. మరి ముఖ్యంగా మెడికల్ షాపుల్లో ప్రభుత్వం నిర్ధేశించిన ఆదేశాలు ప్రకారం మందుల విక్రయం నిర్వహణ చేపడుతున్నదీ లేనిదీ డ్రగ్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. వైద్యులు ఇచ్చిన మందుల చీటీ ప్రకారమే మెడికల్ షాపుల్లో సంబంధిత మందులు విక్రయించాలన్నారు. దీనిపై సంబంధిత అదికారులు ముమ్మర తనిఖీలు చేపట్టాలని తనిఖీలలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎట్ట పరిస్థితిలోను డాక్టర్ సలహా మేరకే మందులను వేసుకోవాలే తప్పా షాపుల్లో మందులు కొని వేసుకోవడం వల్ల వచ్చే అనర్థాలపై సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమంలో వివరించాలని సూచించారు. అదే విధంగా గ్రామాల్లో ఆర్ఎంపి డాక్టర్ల యొక్క వైద్య చికిత్సపై కూడా సంబంధిత అధికారులు ఆరా తీయాలని తెలిపారు. ఈ సందర్భంగా గత కమిటీ సమావేశంలో ఆమోదించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. బాలిక సంరక్షణకు గ్రామస్థాయిలో ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీల సిబ్బంధిని బాగస్వామ్యం చేయాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాలు దాటిన బాలికలకు, గర్భిణీస్త్రీలకు లింగ నిర్ధారణ స్కానింగ్ పై అవగాహన కల్పించాలని తరచూ క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. సమావేశంలో అధనపు ఎస్పీ స్వరూపరాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎస్. శర్మిష్ట, డిఐవో డా. నాగేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, డిసిపివో సూర్యచక్రవేణి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ డా. రాజేష్, పలువురు వైద్యులు, ఎన్ జివోలు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో మురుగే మురుగు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రంగా, రెవెన్యూ డివిజన్ కార్యాలయం కేంద్రంగా ఉన్న జంగారెడ్డిగూడెం పట్టణంలో మంగళవారం కురిసిన వర్షానికి పల్లపు ప్రాంతాలన్నీ నీట మునిగిపోయాయి. గత ప్రభుత్వంలో మాజీ ఎం.పీ కోటగిరి శ్రీధర్ తన ఎం.పీ గ్రాంటు నుంచి రూ.30లక్షలను పట్టణంలోని మురుగు నీరు, వర్షపు నీరు ప్రవహించడానికి పక్కా డ్రెయినేజీ కట్టించారు. ఈ డ్రెయిన్ పక్కనే ఉన్న కల్వర్టును తీసివేసి స్థానిక మున్సిపల్ అధికారులు రూ.5లక్షలతో నూతనంగా కల్వర్టును నిర్మించారు. మేజర్ డ్రెయిన్, కల్వర్టు నిర్మాణాలు సక్రమమైన పద్దతిలో, ప్లాను ప్రకారం నిర్మించకపోవడంతో స్థానిక 15వ వార్డులోని మునసబు గారి వీధిలోని మురుగు నీరు, వర్షపు నీరు ముందుకు వెళ్ళకపోవడంతో ఆ మురుగు నీరంతా వీధిలోని ఇళ్ళల్లోకి వస్తోందని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్ని పర్యాయాలు మున్సిపల్ అధికారులకు తెలియజేసినా మురుగు నీరు పోవడానికి ఇంత వరకు చర్యలు చేపట్టలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

# ఈ సచివాలయ భవనాల సంగతి ఏమిటి

- ఏళ్లు గడిచినా మొండి గోడలతో దర్శనం
- గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి అనువాళ్లు
- మంత్రి సారధి చొరవతోనే భవనాల పురోగతి

చాట్రాయి,జులై9, ప్రభాతవార్త : ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన సచివాలయాల భవన నిర్మాణాలు మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి. చాట్రాయి మండలంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో సచివాలయాలు భవన నిర్మాణాలు ప్రారంభించగా కేవలం తొమ్మిది గ్రామాల్లోని సచివాలయ భవనాలు మాత్రమే పూర్తయ్యాయి. అట్టహాసంగా శంకుస్థాపన చేసినప్పటికీ మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిధులు కొరతతో నిలిచిపోయిన సచివాలయ భవనాల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థంగా మారింది. సచివాలయ భవనాలు పూర్తి చేస్తారా లేదా అనేది పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ధనం వృధా కాకుండా ఉండాలంటే సచివాలయాలు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తే మంచిదనే అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క సచివాలయ భవన నిర్మాణానికి 45 లక్షలు మంజూరు చేసినప్పటికీ సగం బిల్లు కూడా రాకపోవడంతో చాలా గ్రామాల్లో మొండి గోడలతోనే ఉన్నాయి. అంతేకాకుండా రైతు భరోసా కేంద్రాలు కూడా అటహాసంగా కట్టడాలు మొదలుపెట్టినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందాన దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో గ్రామస్తులు భూములు దానంగా ఇచ్చినప్పటికీ నిర్మాణాలు పూర్తీ చేయకపోవడంతో దాతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ తల్లిదండ్రుల పేరుతో భూములు ఇచ్చామని భవనాలు నిర్మాణాలు పూర్తిచేస్తే స్థల దాతలుగా మా తల్లిదండ్రుల పేర్లు ఉంటాయని ఆశించమని పలువురు అంటున్నారు. కొన్ని గ్రామాల్లో సచివాలయం భవనాలు సంచార జీవులకు నివాసంగా మారాయి. సచివాలయ



వ్యవస్థ గురించి ప్రభుత్వం ఎంతగానో ప్రచారం చేసుకున్నప్పటికీ ఆచరణలో పెట్టలేక పోయిందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ దీనిపై ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నూజివీడు నియోజకవర్గంలో నిలిచిపోయిన సచివాలయ భవనాల వివరాలను మంత్రి పార్ధసారథి జోక్యం చేసుకొని భవన నిర్మాణాలు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలు, గత ప్రభుత్వం హామీలు అమలు చేయాలంటూ వినతి:సీఐటీయూ

పోడూరు, జులై 09,ప్రభాత వార్త : గత ప్రభుత్వం హామీలను అమలు చేయాలని అంగన్వాడి కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పాలకొల్లు ప్రాజెక్టు అధ్యక్షురాలు పీతల రాజమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై 10 అఖిల భారత కోర్కెల దినోత్సవం పురస్కరించుకుని అఖిలభారత సంఘం పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు సంయుక్తంగా పోడూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ నిరసన తెలిపి తాసిల్దార్ మురళీకృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజమణి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ 26,000 పింఛన్, పిఎఫ్, ఈ ఎఫ్ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 42 రోజుల సమ్మె



కాలంలో ప్రభుత్వం మినిట్స్ కాపీలో అంగీకరించిన అంశాలను జీవోలుగా ఇవ్వాలన్నారు. అంగన్వాడి ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా సర్కులర్ ఇవ్వాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ప్రైవేటీకరణ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల తర్వాత జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో అంగన్వాడీ కార్యకర్తలను బలవంతంగా రాజీనామాలు, కేంద్రాల తాళాలు వేయడం, రాజకీయ వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను బలోపేతం చేసి బడ్జెట్ ను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కేతా గోపాలం, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పిల్లి ప్రసాద్, అంగన్వాడి నాయకులు దొమ్మేటి నాగలక్ష్మి , ఎల్.జగదీశ్వరి, మండల నాయకులు, జిల్లా ఆశా నాయకులు జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## అనుచిత వ్యాఖ్యలు చేసిన కర్రి శ్రీనివాస్ యాదవ్ పై చర్యలు తీసుకోవాలి.

ఉండి. జులై9. ప్రభాతవార్త. : తూర్పు కాపు కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి శ్రీనివాస్ యాదవ్ పై తగు చర్యలు తీసుకోవాలని పలువురు తూర్పు పెద్దలు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో భాగ్యరాజుకు, రెవెన్యూ కార్యాలయంలో ఆర్. ఐ. కార్తీక్ చర్యలు తీసుకోవాలని వినతిపత్రం మంగళవారం అందించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు గల్లవిల్లి ధనుంజయ, రణస్థల మహంకాళి, కరిమేరక నాగరాజు, ఆకుల పైడియా, కరీమేరక శివ నాగరాజు మాట్లాడుతూ మండల పరిధిలో ఇసుక దొడ్డిలో రెండు వర్గాల మధ్య జరిగిన చిన్నపాటి చిన్నపాటి వివాదాన్ని అసరా చేసుకుని తూర్పు కాపు కులస్తులకు కించిపరిచే విధంగా మాట్లాడటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ యాదవ్ తూర్పు కాపు కులస్తుల ఇళ్లల్లోకి వెళ్లి ఇంట్లో ఉన్న వారి నీ బయటకు లాగి తంతామని మాట్లాడటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన కర్రి శ్రీనివాస్ యాదవ్ పై విచారణ చేసి చట్టపరమైన



చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణంలో అన్నదమ్ముల ఉన్న ఉండి ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి చిచ్చుపెట్టే విధంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. శ్రీనివాస్ యాదవ్ తన వ్యాఖ్యల నువ్వు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు తూర్పు కాపు పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.

### శ్రీబాలత్రిపుర సుందరిదేవికి అషాడం సారె



భీమవరం జులై 9 ప్రభాతవార్త : భీమవరంమెంటేవారితోటలోని శ్రీబాలత్రిపుర సుందరిదేవి అమ్మవారికి భక్తులు అషాడం సారె అందించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో పట్టణానికి చెందిన తోటకూర కృష్ణ, ఫణిలక్ష్మి దంపతులచే ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి కుంకుమ పూజలు, పంచామృతాలతో అభిషేకాలను వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం 108 మహిళ భక్తులచే 108 రకాల స్వీట్స్, పండ్లు, పూలతో మెంటేవారి తోటలోని పలు వీధిల్లో ఊరేగింపు నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి సారె అందించి భక్తులకు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డయేరియా పొంచి ఉంది అందుకే పేరెంట్స్ డే మధ్యాహ్నం వరకే

నూజివీడు, జూలై09 ప్రభాతవార్త: ముసునూరు గురుకుల పాఠశాలలో వచ్చే ఆదివారం పేరెంట్స్ డే కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే నిర్వహించబడుతుందని , ఆ తర్వాత తల్లిదండ్రులు పిల్లలను విడిచిపెట్టి పాఠశాల ఆవరణ నుంచి వెళ్లిపోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కొండా బత్తుల ప్రవీణ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ముసునూరు పరిసర ప్రాంతాలలో డయేరియా( అతిసార వ్యాధి) వ్యాపించి ఉండటంతో ఈ నిర్ణయం ఉన్నతాధికారుల సూచనలతో తీసుకోవడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ సహృద్భావంతో అర్థం చేసుకొని తమ పాఠశాల సిబ్బందికి సహకరించాలని ఆమె పేర్కొన్నారు. పాఠశాలకు వచ్చే తల్లిదండ్రులు విద్యార్థులు తినడానికి ఏ విధమైన ఆహార పదార్థాలు తీసుకురావద్దని సూచించారు. పేరెంట్స్ డే సందర్భంగా చాలామంది తల్లిదండ్రులు బిర్యానీలు, నాన్ వెజ్ వంటకాలు ఎక్కువమంది తీసుకువస్తుంటారని, ఈ నెలకు అటువంటి పదార్థాలు ఏమి తీసుకురావద్దన్నారు. విద్యార్థులకు పాఠశాలలోనే వారందరికీ తామే భోజనం పెడతామన్నారు. తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చిన తర్వాత చాలా పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులతో ఏ విధమైన వివాదాలకు దిగకుండా సామరస్యంగా తమకు సహకరించాలన్నారు. కొంతమంది పాఠశాలకు తరగతులు జరిగే సమయాల్లో వస్తు తమ పిల్లలను చూపించాలని ఇతండవాదం చేస్తూ సిబ్బందితో వివాదానికి దిగుతున్నారని, ఇలాంటి పరిస్థితులు విద్యాలయాల్లో ఉండకూడదని తమ పిల్లల కోసమే పాఠశాల నిబంధనలు తప్పనిసరిగా ఏ స్థాయి వ్యక్తులైన పాటించాల్సిందే అన్నారు. పాఠశాలలో నీ నా అనే బేధాలు లేకుండా అందరికీ ఓకే నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు.

## ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నిడమర్రు దుస్థితి

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు గ్రామంలో చెరువులను తలపిస్తున్న ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పట్టించుకోని అధికారులు నిడమర్రు పోలీస్ స్టేషన్ నుండి అడవికొలను వెళ్లే ప్రధాన రహదారి పెద్ద పెద్ద గోతులతో కాలువ లా మారిన రహదారి పట్టించుకోవాలంటూ ప్రజలు వేడుకోలు ఆర్ అండ్ బి అధికారులు మాత్రం కనీసం మురుగునీరువెళ్లే ఏర్పాటు కూడా చేయకుండ ఉ ఒడటంతో ఆ రోడ్డును పెళ్లి ప్రయాణికులు అడవికొ లను ఎనికేపల్లి గ్రామాలకు వెళ్లే వాళ్ళు కొల్లేరు వెళ్లేవాళ్లు ఆగసాట్లు పడుతున్నారు మహిళలతో వెళ్లే వాళ్లు ఇంటికి వెళ్లే వరకు భయంగానే వెళ్తున్నారు నిడమర్రు పంచాయతీ అధికారులను కచ్చాడ్రెన్లు ఏర్పాటు చేసే పరిస్థితి కూడా కనపడటం లేదు పంచాయతీలో నిధులు లేకపోవడంవల్ల చేయలేకపోతున్నామని అంటున్నారు దీంతో ఈ రహదారిని ఆర్ అండ్ బిలో కలిపారు. గడిచిన 15 సంవత్సరాలుగా ఈ రహదారిని పట్టించుకునే నాథుడే లేడు. పోలీస్ స్టేషన్ నుండి గ్రామంలో వెళ్ళటానికి సుమారు కిలోమీటర్ దూరం అర కిలోమీటర్ దూరం గొ తులతో నిండిపోయి కాలవను తలపిస్తుంది. రహదారి కు ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షం నీరు రోడ్డుపైనే నిల్వ ఉంటుంది. వర్షాకాలం మూడు నెలలు నీటితోను బురద మయంగా ఉంటుంది. గ్రామస్తులు ఈ బురదలోనే నిత్య ప్రయాణం చేయవలసి వస్తుంది. గ్రామంలో అన్ని రోడ్లు సిసి రోడ్లు గా మారిన ఈ రహదారి ఆర్ అండ్ బి పరిధిలోకి ఉ ఒడటంతో ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం మానేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఈ రహదారి పై వర్షపు నీరు వెళ్లడానికి ఇరువైపులా కచ్చ డ్రైన్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. గతంలో ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైన నిర్మాణానికి కాంట్రాక్టులు ఎవరు ముందుకు రాలేదు. దీంతో ఏళ్ల తరబడి సమస్య వర్షాకాలం



వచ్చినప్పుడు ప్రారంభం అవుతూనే ఉంది గ్రామస్తులు బాధపడుతూనే మురుకు నీటిలోనే ప్రయాణం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు అభినందనలు

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం ( ఉంగుటూరు ) నారాయణపురం గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. రామచంద్రపురం నుండి అమరావతి వెళుతూ మార్గమధ్యలో ఉంగుటూరు మండలం ఆర్ అండ్ బి రోడ్డున వెళు తుండగా చేబ్రోలు గౌడ శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు పల్లె శ్వరరావు ఉపాధ్యక్షులు మారిశెట్టి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి శీల బోయిన కిషోర్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాశుకు శిరు సత్కారం చేశారు కాలువ కప్పి పుష్పగుచ్చం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరణగా అందజేశారు తెలిపిన చేబ్రోలు గౌడ శెట్టి బలిజ సంఘంవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రాపురం నుండి అమరావతి వెళ్ళుతూ మార్గం మధ్యలో ఉంగుటూరు మండలం నారాయణ పురంలో ఆగిన సమయంలో చేబ్రోలు గౌడ శెట్టి బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు శీలం పల్లేశ్వరరావు,ఉపాధ్యక్షులు మారిశెట్టి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి. శీలబోయిన కిషోర్. సాలువా కప్పి.సిరు సత్కారం చేసి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించినరు. ఈ కార్యక్రమంలో సహాయకార్యదర్శి దొంగల లక్ష్మీ నారాయణ రాజు ,కోశాధికారి కట్టా వెంకట్, కముజు గంగాధర రావు, సంఘ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ ఉంగుటూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సమిష్టి కృషితో డెంగ్యూ ని అరికడదాం

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం పెదనాండ్రుకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పెదనిండ్రకొలను నందు వైద్యాధికారి ని డాక్టర్ భాగ్య శ్రీ ఆధ్వర్యంలో ర్యాలీజరిగినది అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ డెంగ్యూ నివారణే ఉత్తమ రక్షణ పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు మార్గంసమిష్టి భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని అరికడదాం డెంగ్యూ నివారణ మాసొత్సవాలలో భాగముగా మంగళవారం పి.ఎస్.కొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ,తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణ రావు ఆరోగ్య పర్యవేక్షణ అధికారి డి.కృపావరం డెంగ్యూ మాశోత్సవాలు ప్రారంభించబడినవి.సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ డెంగ్యూ నివారణ మాసో త్సవాలు 01.07.24 నుండి ప్రారంభించబడి 31.07.24 వరకు ప్రతి సచివాలయం పరిధిలో డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు లార్వా బ్రీడింగ్ ప్రదేశాలను కనుగొనుట తద్వారా శానిటేషన్ మరియు పంచాయితీ వారి సహకారంతో కీటక నియంత్రణ చర్యలు చేపట్టుట ,డెంగ్యూ జ్వరలక్షణాల్ను బట్టి చికిత్స అందించూ,ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో అందుబాటు లో ఉంటాయని అందరూ సద్వినియోగ



పర్చుకోవాలని సమిస్తికృషితో డెంగ్యూ వాడిని అరికడ దాం అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమములో పి.హెచ్.ఎన్. ఓ.మరియమ్మ,ఆరోగ్య పర్యవేక్షకులు చంద్రరావు సీనియర్ నర్సులు నర్సులు ఎం ఎం ఎల్ హెచ్ పి లు,ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలపై రైతు సేవా కేంద్రం బాధ్యులకు శిక్షణ.

ఆగిరిపల్లి జూలై 9 ప్రభాతవార్త : వార్షిక ప్రణాళికలో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలు గురించి రైతు సేవ కేంద్రం ఇన్చార్జెస్ కి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా కొత్తగా పండ్ల తోటలు మామిడి, నిమ్మ, కోకో, కొబ్బరి,ఆయిల్ పామ్ మరియు కూరగాయ మొక్కలు వేసుకునే రైతుల పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వెళ్లి సబ్సిడీ పొందడం కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఉద్యాన శాఖ అధికారి కే జ్యోతి ప్రియాంక కోరారు. మండలంలోనికనసానపల్లి లో ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి ప్రియాంక క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి కూరగాయ తోటలు , ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది.



మరిన్ని వివరాల కోసం రైతు సేవా కేంద్రం ఇన్చార్జెస్ గాని, ఆగిరిపల్లి మండల ఉద్యానవన శాఖ అధికారిణి సంప్రదించవలసినదిగా కోరారు.

## సురేష్ దాతృత్వం అభినందనీయం: వైద్యాధికారి సరాబు సునీల



కాళ్ల జూలై 9, (ప్రభాతవార్త) : దాతృత్వంతో రోగులకు అవసరమైన రెండు సిమెంట్ బెంచిలు, రెండు బెడ్స్ , 6 సీలింగ్ ఫాన్స్ వీరమల్లు సురేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విరాళంగా అందజేయడం అభినందనీయమని వైద్యాధికారి సరాబు సునీల్ అన్నారు. మండల కేంద్రమైన కాళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 40,000 లు విలువైన వస్తువులను సురేష్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సునీల్ మాట్లాడుతూ ఆసుపత్రికి వస్తువులు ఇవ్వడమే గాక గర్భిణీ స్త్రీలకు వాళ్ళ తో వచ్చిన సహాయకులకు సురేష్ పోషకాహారం, పండ్లు వంపిణీ చేయుటం అభినందనీయమన్నారు. పి.ఎం.ఎస్.ఎం.ఎ.లో భాగంగా వైద్యధికారి సరాబు సునీల్ ఆధ్వర్యం లో 54 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేసి లెబరెటరీ పరీక్షలు నిర్వహించి ఉ చితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సునీల్ , వైద్య సిబ్బంది దాత సురేష్ ను ఘనంగా సత్కరించారు. దాత సురేష్ మాట్లాడుతూ రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. రోగులకు సేవ చేయాలని ఉ ద్దేశంతో వారికి అవసరమైన వస్తువులు సమకూర్చడానికి తాను తన స్నేహితులు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డీ.సునీత, వైద్య సిబ్బంది హెల్త్ సూపెర్వైజర్స్, ఎం.ఎల్.హెచ్.పీ.లు, ఏ.ఎన్.ఎం. లు , ఆశాలు కాళ్ళకూరు గ్రామస్థులు పాల్గొన్నారు.


## ఉచిత ఇసుక విధానం పట్ల కొవ్వూరి సీత హర్షం

పెనుమంట్ర, జూలై-09, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత ఇసుక విధానం పట్ల టిడిపి మహిళా నేత కొవ్వూరి సీతా వెంకట నాగలక్ష్మి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనార్ధం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని అన్నారు. దీని పైనా సోషల్ మీడియా వేదికగా అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు మేలు కలిగే నిర్ణయాలను హేళన చేయడం మానుకోవాలని వైసీపీ నేతలకు హితవు పలికారు. ఇప్పుడిప్పుడే ఈ పాలసీ అమలులోకి వచ్చిందని, దశలవారీగా ప్రజలకు చేరువ అవుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి హామీ ఇచ్చిన పలు సంక్షేమ పథకాలను అతి కొద్ది సమయంలోనే అమలు చేస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో రాష్ట్రం పరుగులు తీయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రయోజన నిర్ణయాలు తీసుకుంటున్నారని, రాష్ట్ర ప్రజలందరూ ఏకతాటిపై బాసటగా నిలవాలని కొవ్వూరి సీత కోరారు.



## వైద్యం అందరికి అందించాలి: డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ


పోడూరు, జూలై- 09, ప్రభాత వార్త : ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవ నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రసాద్ సూచించారు. పోడూరు పి హెచ్ సిలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (పీఎం ఎస్ఎంఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్భిణీ స్త్రీలను వైద్య పరీక్షలు అందించి మందులు అందజేశారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షల నిమిత్తం అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని అందించగా ఆయన పరిశీలించి పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో మూడు, నాలుగు సార్లు గైనకాలజిస్ట్ ఆసుపత్రికి విచ్చేసి గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు



ఆసుపత్రిలోనే సమగ్రంగా పరీక్షలు నిర్వహించేందుకు ఈ యంత్రాన్ని అందించడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీ వాసవి, సుప్రజ, సి హెచ్ ఓ సత్యనారాయణ, సూపర్వైజర్ నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యంగులకు అభాగ్యులకు అన్నదానం

భీమవరం జులై 9 ప్రభాతవార్త : దివంగతుల పేరిట కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలను నిర్వహించడం సమాజానికి ఆదర్శమని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి అన్నారు. భీమవరం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మెంటే కాశీ విశ్వేశ్వరరావు (గోపి) సోదరులు పూర్ణ హరి కుటుంబ సభ్యులు వారి మాతృ మూర్తి మంగతాయారు పేరిట భీమవరం కొత్త బస్టాండ్ లో 100 మంది దివ్యంగులకు అభాగ్యులు, పేదవారికి అన్నదానం చేశారు. రంగసాయి మాట్లాడుతూ మంగతాయారు పేరిట వారి కుటుంబ సభ్యులు రెండు రోజులుగా అన్నదానం, వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం భగవత్ సేవతో సమానమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను



నిర్వహించడం గొప్ప విశేషమని లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరి శెట్టి కృష్ణ అన్నారు.

## బ్యాంకర్లు నూరుశాతం రుణాలు మంజూరుచేయాలి :కలెక్టర్ నాగరాణి

భీమవరం జులై 9 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాల మేరకు లబ్ధిదారులకు నూరు శాతం రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లంతా లక్ష్యాలను చేరుకోవడం చాలా ముఖ్యమని, రైతులు, మహిళలకు, వివిధ వర్గాల ప్రజలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కలిగించామనేది ఆలోచించాలని, కొన్ని బ్యాంకులు రుణాలు మంజూరులో తాత్సారం చేయడం తగదన్నారు. బ్యాంకులకు లక్ష్యాలు ఉంటాయని, రుణాల మంజూరులో నూరు




శాతం లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ముద్ర వీవర్స్ రుణాలకు సంబంధించి అన్ని బ్యాంకులు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

## ఉచిత ఇసుక అభినందనీయం - తోట సీతారామలక్ష్మి.

భీమవరం జులై 9 ప్రభాతవార్త :ఏపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నెల రోజులలోపే అమలులోకి తెస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేసి బడుగు బలహీనవర్గ సామాన్య ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రగతికి బాట వేశారన్నారు.నాణ్యమైన ఇసుకను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గత వైసిపి ప్రభుత్వం ఒక్క ఇసుక కుంభకోణం ద్వారా 50 వేల కోట్లకుపైగా కొల్లగొట్టారని వైసిపి నాయకులే ఇసుకాసుర అవతారం ఎత్తి పెద్ద ఎత్తున దోపిడీ చేశారని విమర్శించారు.పేదల ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఖర్చు అయితే అందులో 3 లక్షల రూపాయలు ఇసుకకే ఖర్చు చేయాల్సి వచ్చేదని ఎన్డీఏ ప్రభుత్వ ఉచిత ఇసుక విధానంతో సామాన్య ప్రజలకు నిర్మాణ భారం తగ్గుతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# చక్కెరతో ఎన్నో రకాల ఉపయోగాలు



నిత్య జీవితంలో చక్కెర పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే కేవలం ఆహార పదార్థాల్లోనే కాకుండా ఇతరత్రా వివిధ సందర్భాలలో చక్కెరను ఎన్నో రకాలుగా ఉపయోగించవచ్చు. తెలుసుకుందాం..

**మరకలు మాయం..** చేతులకు గ్రీజు అంటుకున్నప్పుడు ఒక్కోసారి ఎంత కడిగినా వదలదు. అలాంటప్పుడు లిక్విడ్ హ్యాండ్‌వాష్‌లో కాస్త చక్కెర వేసి ఆ మిశ్రమంతో చేతుల్ని శుభ్రం చేసుకుంటే నగ్రీజు మరకలు పోతాయి. ఇక మనం గార్డెన్‌లో పని చేసునతన్న ప్పుడు దుస్తులకు మట్టిఅంటుకోవడం సహజం.దీన్ని సులభంగా వదిలించుకోవాలంటే గోరువెచ్చటి నీటిలో కాస్త చక్కెర వేసిపేస్ట్‌గా కలుపుకోవాలి.



దీన్ని మరక ఉన్న చోట పూసి గంట పాటు పక్కన పెట్టాలి.ఆ తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుంది,

**వెండి వస్తువులు మెరవాలంటే....** ఉప్పు గాలి, నీరు కారణంగా వెండి వస్తువులు కొన్ని రోజులకు మెరుపును కోల్పోతాయి. మరి, అలాంటి వాటిని తిరిగి మెరిపించడానికి చక్కెర ఉపయోగపడుతుంది. ఇందుకోసం.. ఒక పాత్రలో మూడు టేబుల్ స్పూన్ల చక్కెర తీసుకొని అందులో టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ వేసి చక్కెర కరిగేంత వరకు బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని వెండి వస్తువులు కడగడానికి ఉపయోగిస్తే సరి. అవి తళతళా మెరిసిపోవడం ఖాయం.



**దుర్వాసనను పోగొట్టడానికి.....** మిక్సీ జార్లు, కాఫీ గ్రైండర్స్, ఇతర డబ్బాలు.. వంటివన్నీ ఎక్కువ రోజులు వాడకుండా మూతపెట్టె అలాగే ఉంచడం వల్ల కొన్ని రోజులకు వాటి నుంచి అదో రకమైన వాసన వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు ఆ వాసనను తొలగించడానికి చక్కెర బాగా ఉపయోగ పడుతుంది. ఇందుకోసం కాఫీ గ్రైండర్స్, మిక్సీ .జార్ల.. వంటి వాటిలో పావు కప్పు చక్కెర వేసి కాసేపు గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల అందులోని వాసనను చక్కెర గ్రహిస్తుంది. ఇక ఇతర డబ్బాల విషయంలో అయితే ఒక టీస్పూన్ చక్కెరను వాటిలో వేసి మూత పెట్టాలి, తరిగి ఆ బాక్కులను ఉపయోగించుకునే ముందు శుభ్రంగా కడిగితే వాటి నుంచి ఎలాంటి వాసన రాకుండా ఉంటుంది.

**తుప్ప వదలగొట్టండిల..** సామాన్లకు పట్టిన తుప్పును వదలగొట్టే శక్తి చక్కెరకు ఉంది. ఒక నిమ్మకాయ రసాన్ని తీసుకొని అందులో మూడు టేబుల్‌స్పూన్ల చక్కెర వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తుప్పు పట్టిన వస్తువులపై వేసి కడిగితే అవి సులభంగా శుభ్రపడతాయి.

**ఫ్లోర్‌పై మరకలు పడ్డాయా?...** టైల్స్ పై ఏదైనా మరక పడితే అంత సులభంగా వదలదు. అలాంటప్పుడు ఆ మరకను చక్కెరతో శుభ్రపరిస్తే సరి. ఇందుకోసం ఒక గిన్నెలో నాలుగు టేబుల్‌స్పూన్ల వెనిగర్, కద్దిగా చక్కెర తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమంలో దూదిని ముంచి, మరక ఉన్న చోట రుద్దాలి. అంతే మరక ఇట్టే వదిలిపోతుంది.

**మరిన్నీ ...** • ఉల్లిపాయలు కట్ చేసిన తర్వాత చేతులకు అంటుకున్న వాసన పోవాలంటే.. టేబుల్‌స్పూన్ చక్కెరకు టీస్పూన్ లిక్విడ్ హ్యాండ్‌వాష్ కలిపి ఆ మిశ్రమంతో చేతుల్ని రుద్దుకోవాలి. ఫలితంగా చేతుల నుంచి వాసన రాకుండా జాగ్రత్తపడచ్చు.

• మూడు టేబుల్ స్పూన్ల చక్కెరకు టేబుల్ స్పూన్ బేకింగ్ పౌడర్ కలిపి కొన్ని నీళ్లు పోసి చిక్కగా చేసుకోవలి. ఈ మిశ్రమంతో పాత్రలను శుభ్రం చేస్తే అవి మరింతగా శుభ్రపడతాయి. ఇది సహజసిద్ధమైన డిటర్జెంట్‌లా పనిచేసి వాటిని మెరిపిస్తుంది. ◻

# చూపు లేకున్నా ఫుట్‌బాల్ ఆడేస్తోంది!



ఆ స్టేడియంలో ఫుట్‌బాల్ క్రీడ జరుగుతోంది. అయితే ఆడేవాళ్లు కళ్లకి గంతలు కట్టుకుని ఉన్నారు. అయినా బడుపుగా బంతిని కాళ్లతో తోస్తూ గోల్ దిశగా నడిపిస్తున్నారు. వాళ్లలో ఒకరు.. 26 ఏళ్ల నిర్మా మనుభాయ్ ఠాకర్డా. ఆమె గాలిలో వస్తోన్న బంతి వేగాన్నీ నేలపై అది కదిలే శబ్దాన్నీ అంచనావేస్తూ సునాయాసంగా ఫుట్‌బాల్ ఆడేస్తోంది. సాధనతో కొద్దికాలంలోనే అంతర్జాతీయ క్రీడాకారిణిగా నిలిచింది.

గుజరాత్, సబర్‌కాంతా జిల్లాలోని రెహదా గ్రామంలో ఓ పేద కుటుంబంలో పుట్టింది నిర్మా. తండ్రి మనుభాయ్‌రైతు. తల్లి లఖూబెన్ గృహిణి. మనుభాయ్ పుట్టుకతోనే అంధురాలు. ఆమెకు చూపు తెప్పించడం కోసం ఆసుపత్రులన్నీ తిప్పారు. కంటిలోని రక్త నాళం దెబ్బ తినడంతో అది కష్టసాధ్యమని చెప్పారు వైద్యులు. దాంతో తీవ్ర వేదనకు గురయ్యారు తల్లి దండ్రులు. ఎలాగో గుండె దిటవు చేసుకుని చదివించాలని అనుకున్నారు. అందుకుని స్కూల్లో చేరుద్దామని తీసుకెళ్తే అంధులకి ప్రవేశం లేదన్నారు. గ్రామ సర్పంచి సిఫార్సుతో ప్రాథమిక పాఠశాలలో నిర్మాకు చోటిచ్చారు. స్కూల్‌లో తోటి విద్యార్థుల్లా బోర్డుపై అక్షరాలు చదవలేను. వినడం తప్ప రాయలేను. దీంతో చాలా ఇబ్బంది పడేదాన్ని. టీచర్ పాఠం చెబుతుంటే త్వరగా అర్థం చేసుకోలేకపోయేదాన్ని. దాంతో తోటిపిల్లలను అడిగి తెలుసుకుందామని ప్రయత్నించేదాన్ని. కానీ క్లాసులో వాళ్లెవరికీ నేనొకదాన్ని ఉన్నాన్న ఆలోచనే ఉండేది కాదు. కష్టంగా అనిపించేది. అప్పుడు నాలాంటి వారి కోసం నడుపుతున్న ఒక ఎన్జీవో గురించి కనుక్కున్నారు నాన్న. అది నా జీవితాన్ని ఊహించని మలుపు తిప్పింది అంటోంది నిర్మా.

**బ్రెయిలీ నేర్చుకున్నా....** నిర్మా ఉండే గ్రామానికి 13 కిలోమీటర్ల దూరంలో 'నేషనల్ అసోసియేషన్ ఫర్ ద బ్లైండ్' అనే ఓ సేవాసంస్థ ఉంది. అంధులు, వైకల్యం ఉన్నవారికి చేయూతని అందిస్తోన్న ఆ సంస్థలో ఆమెను చేర్చాడు తండ్రి. అక్కడే బ్రెయిలీ నేర్చుకుంటూ చదువు కొనసాగించి పదో తరగతి పాసయ్యా. ఆ తర్వాత అహ్మదాబాద్ వెళ్లి చదువుకున్నా. గుజరాత్ యూనివర్సిటీలో బిఎ పూర్తిచేశా. టీచర్ అవ్వాలనే కలతో బిఇడి చదువుతున్నా. మూడేళ్ల క్రితం నాన్న చనిపోతే, అమ్మ ఒంటరిగానే ఇంటి బాధ్యతలు చూసుకుంటూ నన్ను చదివిస్తోంది అంటుందీమె.

**ఫుట్‌బాల్ గురించి విని.....**కాలేజీలో తనలాంటి అంధ విద్యార్థి విష్ణు వఘేలా ఫుట్‌బాల్ ఆడుతున్నాడని తెలిసి, ఓసారి వివరాలు అడిగింది నిర్మా. ఫుట్‌బాల్ ఆడే విధానం నచ్చి, ఆసక్తి పెంచుకుంది. అప్పటివరకు ఫుడ్‌బాల్ గురించి తెలీదు. విష్ణుని నేర్పమని అడిగారు. తీరా పాస్, కిక్ నేర్చుకున్నప్పుడు కిందపడి దెబ్బలు తగలడం, తోటి క్రీడాకారుడిని ఢీకొనడం జరిగేవి. కంగారు పడేదాన్ని, మొత్తమ్మీద ఎలాగో నానా కష్టాలూ పడి ఈ క్రీడలో శిక్షణ తోసుకున్నా. బాగా ఆడగలను అని నా మీద నాకు నమ్మకం వచ్చాక పోటీల్లో పాల్గొంటున్నా. మూడేళ్ల నుంచి పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఆడాను. రోజూ దాదాపు నాలుగైదు గంటలు ఆట ప్రాక్టీస్ చేస్తా. అందులో భాగంగా యోగా, రన్నింగ్, వర్కవుట్లు తప్పనిసరిగా ఉంటాయి అని చెబుతున్న నిర్మా. 'ద ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ (ఐబిఎస్ఎ)' ఛాంపియన్‌షిప్‌లో అయిదు మ్యాచ్‌లు ఆడింది. మాతృదేశం తరఫున ఇటీవల అంతర్జాతీయస్థాయి పోటీలకు ఇంగ్లండ్, జపాన్ వెళ్లింది. 'విమానమెలా ఉంటుందో కూడా తెలియని నేను విదేశాలకి వెళ్లడంకన్నా, దేశం కోసం ఆడుతున్నందుకు గర్వంగా ఉంది. ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాన్ని సాధించాలన్నదే నా లక్ష్యం అని చెబుతున్న నిర్మా కల నెరవేరాలని కోరుకుందాం. ◻



# వర్షాకాలంలో వ్యాధులు రాకుండా !

తొలకరితో వాతావరణం కాస్త చల్లబడింది. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఈ కాలంలో గాలిలోని అధిక తేమ వల్ల హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఇది మన రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపి వివిధ రకాల వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.



**విటమిన్-డి' లోపం ..** ఎముకల దృఢత్వానికి విటమిన్ 'డి' చాలా అవసరం. మరి, ఈ విటమిన్ పొందాలంటే ఉదయాన్నే లేలేత ఎండలో కాసేపు నిలబడాలి. అయితే ఈ కాలంలో ఆకాశం మబ్బులు పట్టడం వల్ల ఉదయాన్నే ఎండ వచ్చే రోజులు తక్కువ. ఫలితంగా శరీరానికి సరిపడా విటమిన్ 'డి' అందకపోవడం వల్ల కూడా వివిధ రకాల వ్యాధులు దాడిచేయచ్చు. అందుకే ఈ కాలంలో సూర్యరశ్మి లేకపోయినా విటమిన్-డి కోసం ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకోవాలి. ఈ విటమిన్ అధికంగా లభించే చేపలు, గుడ్లలోని పచ్చసొన, పుట్టగొడుగులు, ఛీజ్, కమలాఫలం..వంటి ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. మరీ అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్స్ కూడా వాడచ్చు.



**దోమల నుంచి రక్షణకు ...** వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువ! వీటి కారణంగా మలేరియా, డెంగ్యూ, చికన్‌గునియా.. వంటి వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో వీటి బారిన పడకూడదంటే ఇంట్లో దోమల బెడద లేకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో ఇంట్లోని చెత్తను ఎప్పటిప్పుడు తొలగించడం, ఆరుబయట నీళ్లు నిలవకుండా జాగ్రత్తపడడం, ఇంటి చుట్టూ క్రిమిసంహారకాలను స్ప్రే చేయడం, తులసి-బంతి-లావెండర్.. వంటి మొక్కలను ఇంటి చుట్టూ కుండీల్లో పెంచుకోవడం, ఇంట్లో అక్కడక్కడా కొన్ని అత్యవసర నూనెలు, కర్పూరం, వంటివి ఏర్పాటుచేయడం వల్ల దోమల బెడదను తగ్గించుకోవచ్చు.



**ఆహారం విషయంలోనూ.!,,,,,,,** బయట వర్షం పడుతుంటే. వేడివేడి స్నాక్స్ పైకి మనసు లాగడం సహజమే. అయితే వీటిని మరీ ఎక్కువగా తినడం, బయటతయారుచేసే వాటికి ప్రాధాన్యమివ్వడం.. వల్ల అజీర్తి, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటివి ఇంట్లోనే పరిశుభ్రంగా తయారుచేసుకొని తినడం మంచిది. అది కూడా మితంగానే! పైగా ఈ కాలంలో జీర్ణక్రియ నెమ్మదిగా సాగుతుంది కాబట్టి తేలిగ్గా జీర్ణమయ్యే కాయగూరలు, సూప్స్, బ్రెడ్, పెరుగన్నం.. వంటివి తీసుకోవడం మంచిది. వీటితో పాటు మరిగించి చల్లార్చిన నీళ్లు తాగడం, తాజా కాయగూరలు-పండ్లు, ఆకుకూరల్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. తద్వారా ఆరోగ్యంగా ఉండచ్చు.

**సీజనల్ అలర్జీలకు దూరంగా..!** వాతావరణంలోని మార్పుల వల్ల జలుబు, దగ్గు..వంటి సీజనల్ సమస్యలు తలెత్తడం సహజం. అయితే ఆస్తమా వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలున్న వారిలో ఇవి మరింత ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఒక్కోసారి ఇంట్లో ఉండే కంటికి కనిపించని క్రిమికీటకాలు కూడా ఇలాంటి సీజనల్ అలర్జీలకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. కాబట్టి వీటి బారిన పడకుండా ఉండేందుకు..ఇంట్లోని గాలిని శుద్ధి చేసే మొక్కల్ని పెంచుకోవాలి. మనీ ప్లాంట్, స్నేక్ ప్లాంట్, పీస్ లిల్లీ, స్పైడర్ ప్లాంట్.. వంటివి మేలు చేస్తాయి. అలాగే డాక్టర్ సలహా మేరకు ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవడం, రోగనిరోధక శక్తిని పెంచే డ్రైఫ్రూట్స్ 'సి' విటమిన్ ఎక్కువగా ఉండే పదార్థాలు, పెరుగు, ఆకుకూరలు, మొదలైనవి తీసుకోవడం, ఆవిరి పట్టడం..వంటివి క్రమం తప్పకుండా పాటించడం వల్ల ఇలాంటి సీజనల్ అలర్జీలకు దూరంగా ఉండచ్చు. వర్షా కాలంలో అంటేనే వ్యాధుల కాలం. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అప్పుడప్పుడూ పలు అనారోగ్యాలు తలెత్తుతూనే ఉంటాయి. అలాగని వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదిస్తే తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే ఆయా అనారోగ్యాల్ని నయం చేసుకోవచ్చు. ◻

# నేర్చుకుంటేనే గెలవగలం !

తమ కలల్ని నెరవేర్చుకుంటూ కోరుకున్న ఉద్యోగంలో కుదురుకున్నా.. పదోన్నతులు అందుకోవడంలో కొందరు వెనకబడుతుంటారు. ఇలాంటప్పుడు పనితీరుని సమీక్షించుకోవడం చాలా అవసరం అదెలాగంటే..

**లక్ష్యాలకు తగ్గ ప్రణాళిక:** ప్రతి ఒక్కరికీ కొన్నిన లక్ష్యాలు ఉండాలన్నది నిజమే అయినా.. వాటిని సాధించడానికి మీ దగ్గర సరైన ప్రణాళిక ఉండో లేదో చూసుకోండి. ఎందుకంటే విజయ తీరాలకు చేరిన వారందరికీ స్పష్టమైన ఆలోచన, ప్లాన్ తప్పనిసరిగా ఉంటాయి మరి. అదీ డాక్యుమెంటేషన్ అయి ఉండాలి. లేదంటే మీ ఆలోచనలన్నీ నీటి మీద రాతలే అవుతాయి.




కాలంతో పోటీపడాలి:. ప్రణాళిక వేసుకోగానే విజయం మీ చెంతకి వచ్చేయదు. కాలంపై పట్టు, పనిపై అవగహన కూడా ఉండాలి. ఎంత కష్టమైనా సరే, అనుకున్న గడువు కంటే ముందు చేయగలగాలి. ఇది ఒక్కసారిగా అలవడకపోవచ్చు. కానీ, ప్రయత్నిస్తే సాధ్యమే. ఎందుకంటే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ కాలం కంటే వేగంగా పరుగెడితేనే గమ్యాన్ని చేరుకునేది.

**నేర్చుకోండి:** ఉద్యోగంలో చేరాం హమ్మయ్య అనకుని సరిపెట్టేసుకోకండి. ఎప్పటికప్పుడు మార్కెట్ పోకడల్ని తెలుసుకుంటూ నైపుణ్యాలను ఒంట పట్టించుకోవాలి. ప్రముఖ సంస్థలు అప్పుడప్పుడూ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంటాయి. అలాంటి వాటిని వినియోగించుకుని నైపుణ్యాలతో పాటు జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి.

**విశ్లేషించుకోండి..** చిన్న విజయానికే పొంగిపోవడం, వెనకబడి నప్పుడు కుంగిపోవడం సరికాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. పొరపాటు జరిగితే కారణాలను నిశితంగా పరిశీలించుకోవాలి. విశ్లేషించుకుని.. మరోసారి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే పనిలో నైపుణ్యం సాధించడంతో పాటు పదోన్నతులూ అందుకోగలుగుతారు. ◻

# అధరాల కోసం.. స్క్రబ్స్ !

చర్మం తేమను కోలోనపవడం వల్ల ఆ ప్రభావం పెదాలపై కూడా పడుతుంది. తద్వారా పెదాలు పొడిబారిపోయి నిర్జీవమైపోతాయి. అలాంటప్పుడు ఈ న్యాచురల్ లిప్ స్క్రబ్స్‌ని ఉపయోగిస్తే పెదాలు తిరిగి మెరుపును సంతరించుకుంటాయి.



◆ అర టీస్పూన్ చొప్పున దాల్చిన చెక్క పొడి, తేనె, ఆలివ్ నూనె తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదాలపై రాసి మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. కాసేపటి తర్వాత గోరువెచ్చటి నీళ్లతో కడిగేసుకొని లిప్ బామ్ రాసుకుంటే సరిపోతుంది.

◆ రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున కమలాఫలం తొక్కల పొడి, బ్రౌన్ షుగర్ తీసుకొని అందులో కొన్ని చుక్కల బాదం నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో 30 సెకన్ల పాటు పెదాలపై మర్దన చేసుకొని కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుంది.

◆ తేనె, బ్రౌన్ షుగర్.. వీటిని టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకోవాలి. ఇందులో కొన్ని చుక్కల లావెండర్ నూనె కలిపి పెదాలపై రాసుకోవాలి. రెండు నిమిషాల పాటు నెమ్మదిగా మర్దన చేసి ఆపై కడిగేసుకుంటే పెదాలు మృదువుగా మారతాయి.

◆ బరకగా ఉన్న కాఫీ పొడి, తేనె.. ఈ రెండింటినీ టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో పెదాలపై నెమ్మదిగా మర్దన చేసుకొని రెండు నిమిషాల తర్వాత కడిగేసుకుంటే పొడి బారిన పెదాలు మెరుపును సంతరాంచు కుంటాయి.

◆ కొన్ని గులాబీ రేకల్లో పచ్చి పాలు పోస్తూ పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమంతో పెదాలపై కాసేపు మృదువుగా రుద్దుకొని కడిగేసుకుంటే ఇటు పెదాలు తేమను తిరిగి పొందడంతో పాటు అటు మంచి రంగులోకి వస్తాయి. ◻

# కర్మ ఫలం

కర్మ ఫలం

కౌండిన్య మహర్షి ఓసారి వైకుంఠానికి వెళ్లాడు. మార్గమధ్యంలో తాను చూపిన కొన్ని విచిత్ర దృశ్యాల గురించి శ్రీమహావిష్ణువు వద్ద ప్రస్తావించాడు.

'స్వామీ! ఒక మామిడిచెట్టు విరగ కాసింది. సమృద్ధిగా ఆకులు, ఫలాలున్నా దాని మీద ఒక్క పక్షీ లేదు. కొంత దూరం వచ్చాక ఓ ఆవు కనిపించింది. పచ్చని పొలంలో తిరుగాడుతూ కూడా.. అది గడిని తినలేకపోతోంది. ఆ ఆశ్చర్యం నుంచి తేరుకోకముందే గంతులేస్తున్న ఏనుగు, నేలపై దొర్లుతున్న గాడిద కనిపించాయి. వీటి అంతరార్థమేంటో బోధపడలేదు! మీరైనా చెప్పండి అన్నాడు. అప్పుడు ఆ వైకుంఠధాముడు మందహాసంతో మునివర్యా తమరు చూసిన మామిడిచెట్టు గత జన్మలో వేదవిద్వాంసుడు. అతడు పాండిత్యాన్ని తన వరకూ పరిమితం చేసుకున్నాడు. తన జ్ఞానాన్ని ఎవరితోనూ పంచుకోలేదు. అందుకే ఈ జన్మలో పక్షులు వాలని చెట్టుగా మిగిలాడు. ఆ ఆవు పూర్వజన్మలో బీడుభూమి ఎవరికీ ఉపయోగపడని కారణంగా, ఈజన్మలో ఆకుపచ్చని గడ్డి కళ్లెదురుగా ఉన్నా తినలేని దైన్యస్థితిలో ఉంది. ఏనుగు, గాడిదలు గతించిన జన్మలో విశృంఖల జీవనాన్ని గడిపిన ఉద్వేగ స్వభావులు. వారి తుంటరితనం, దుడుకు ప్రవర్తనల వల్ల ఈ జన్మలో ఇలా గంతులేస్తూ, రంకెలేస్తూ బతికాల్సి వచ్చింది. పరులకు ఉపయోగపడని జీవమైనా, జడపదార్థమైనా కర్మఫలాల్ని అనుభవించాల్సిందే అని వివరించాడు.



ఆధ్యాత్మికం

# చకా చకా తినేస్తారిక !



సెలవుల్లో ఇంట్లో ఉంటారు. ఇప్పుడు తినకపోతే మరికసేపాగి తినపిస్తాం. అవి చేసిపెడతాం, ఇవి కొనిపెడతామని తాయిలాలిచ్చి.. కథలు చెప్పి బుజ్జగించో కడుపు నింపేస్తాం. మరి స్కూలు కెళితే? లంచ్‌బాక్స్ తెరవడానికీ ఆలోచిస్తుంటారు. అందుకే వాళ్లకి నచ్చేలా ఇలాంటివి తీసుకోండి. ఒకేదానిలో రెండు మూడు రకాలు పెట్టేలా ఇప్పుడు బెంటో బాక్స్‌లు వస్తున్నాయి. వాటిని ఇపల్లలను ఆకర్షించేలా ఇలా భిన్న డిజైన్లలో తీసుకొస్తున్నారు. వాటిని ఎంచుకోండి. లేదూ ఇంకాస్త ప్రత్యేకంగా ఉండాలి అనిపించిందా.. పిల్లల పేర్లు, అభిరుచులకు తగ్గ స్టిక్కర్లు వేసిస్తున్న 'జామ్, టాట్‌డాట్, ఫొటోల్యాండ్ లాంటి సంస్థలు ఎలాగూ ఉన్నాయి. వాటినైనా ఆశ్రయించొచ్చు. చిన్నారులను ఊహాలోకంలో విహరిస్తూ తినేలా చేసే వీటిని తెచ్చేయాలని మీకూ అనిపిస్తోందా మరి? ◻






# నిద్రలేమికి చెక్‌పెట్టే వాల్‌నట్స్



వాల్ నట్స్ మనదేశంలో పండే పంట కాదు కనుక. ఇంగ్లీష్ పేరుతోనే ప్రసిద్ధం. మన నిఘంటువుల్లో కొండగోగు, ఆేలచెట్టు.. అన్నారు కానీ అలా చెబితే ఎవరికీ అర్థం కాదు. పేరు ఏదైతేనేం. ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. బాదం పప్పుల్లా వీటిలో పోషకాలు అధికం. వాల్ నట్స్‌లో సోడియం, పీచు, క్యాల్షియం, ఐరన్ పొటాషియం, విటమిన్లు, గుడ్ కొలెస్ట్రాల్..ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రక్తపోటు తగ్గుతుంది. టైప్-2 డయాబెటిస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. ఎముకలు, దంతాలు దృఢంగాఉంటాయి. జీర్ణప్రక్రియ బాగుంటుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మతిమరుపు రాదు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. కురులు ఆరోగ్యంగా ఉంటాయి. అధిక బరువుతో బాధపడేవారికి ఇవి మంచి ఆహారం ఊబకాయం రాకుండా, తగినంత బరువు ఉండేలా సాయపడతాయి. శరీరంలో చేరిన హాని కలిగించే బ్యాక్టీరియాను నశింపచేసి, నారోగ్యాల పాలు కాకుండా కాపాడతాయి.క్యాన్సర్‌ను నిరోధిస్తాయి. చర్మం ముడతలు పడదు, నిగారిస్తుంది. వీటిలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె జబ్బులను నిరోధిస్తాయి. నిద్రలేమితో బాధపడేవారు వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల ప్రయోజనం ఉంటుంది. ◻

# వరల్డ్ సెకండ్ ర్యాంకర్ కోకో గాఫ్ ఓటమి



**ఢిల్లీ:** వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో మరో సంచలనం నమోదైంది. మహిళల సింగిల్స్ విభాగంలో ఇప్పటికే ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ పోలాండ్‌కు చెందిన స్వియాటెక్ ఇంటి ముఖం పట్టగా, తాజాగా ప్రపంచ రెండో ర్యాంకర్, రెండో సీడ్ అమెరికాకు చెందిన కోకోగాఫ్ కూడా ఈ జాబితాలో చేరింది. గత ఏడాది యూఎస్ ఓపెన్ టైటిల్ నెగ్గిన 20 ఏళ్ల కోకో గాఫ్‌కు వింబుల్డన్ టోర్నీ మరోసారి కలిసిరాలేదు. ఐదో ప్రయత్నంలోనూ ఆమె ప్రిక్వార్టర్ ఫైనల్‌ను దాటలేదు. అమెరికాకే చెందిన 23 ఏళ్ల ఎమ్మా నవారో ధాటికి కోకో గాఫ్ టోర్నీ నుండి నిష్క్రమించింది. 74 నిముషాల పాటు జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 17వ ర్యాంకర్ ఎమ్మా నవారో 6-4, 6-3తో కోకో గాఫ్‌ను ఓడించి తన కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. నెట్ వద్దకు దూసుకొచ్చిన 9 సార్లూ పాయింట్లు నెగ్గిన నవారో ప్రత్యర్థి సర్వన్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో నాలుగో సీడ్ కజకిస్తాన్‌కు చెందిన రిబాకినా6-3, 3-0తో రష్యాకు చెందిన కలిన్‌స్కాయాపై 13వ సీడ్ లాతేవయాకు చెందిన ఓస్టాపెంకో 6-2, 6-3తో కజకిస్తాన్‌కు చెందిన పుతింత్‌సెవా, ఉక్రెయిన్‌కు చెందిన స్వితోలినా 6-2, 6-1తో చైనాకు చెందిన జిన్‌యువాంగ్‌పై గెలిపి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు.

# భారత్, పాక్ హై ఓల్టేజ్ మ్యాచ్ ఖరారు




## వచ్చే మార్చి 1న లాహోర్ వేదికగా ఢీ.. 8 దేశాలు, 15 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** దాయాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్‌ట్రోఫీ-2025 జరగనుంది. ఇందులో భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. దీనికి సంబంధించి పాకిస్థాన్ షెడ్యూల్ విడుదల చేసింది. దీని డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పంపించింది. ఛాంపియన్ ట్రోఫీ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9వ తేదీ వరకూ జరగనుంది. ఇందులో మొత్తం ఎనిమిది దేశాలు పాల్గొంటున్నాయి. భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఎలో టీమిండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లు, గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్థాన్‌లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లన్నింటినీ పాకిస్థాన్‌లోని మూడు ప్రాంతాల్లో నిర్వహించనుంది. లాహోర్, రావల్పిండి, కరాచీవేదికగా టోర్నమెంట్ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 15 మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో 7 మ్యాచ్‌లు లాహోర్‌లో జరగ్గా, 3 కరాచీ, 5 రావల్పిండిలో నిర్వహించేలా షెడ్యూల్ డిజైన్ చేసింది. సెమీ ఫైనల్స్‌కు కరాచీ, రావల్పిండి వేదికలుగా, ఫైనల్‌కు లాహోర్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కరాచీ, లాహోర్, రావల్పిండిలోని తన స్టేడియంలను మరమ్మతు చేయడం ప్రారంభించింది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో జరిగే మ్యాచ్‌ల్లో భారత్ సెమీ ఫైనల్స్, ఫైనల్స్ కాకుండా, మూడు దేశాలతో తలపడనున్నట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విడుదల చేసిన షెడ్యూల్‌లో పేర్కొంది. భారత్, పాకిస్థాన్ మధ్య మార్చి 1వ తేదీన హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. అలాగే ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌తో పాటు, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లతో టీమిండియా తలపడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీప్రతిపాదిత షెడ్యూల్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ఫిబ్రవరి 19వ తేదీన కరాచీలో న్యూజిలాండ్-పాకిస్థాన్‌కు మధ్య మ్యాచ్ జరగనుంది. అలాగే 20వ తేదీన లాహోర్‌లో బంగ్లాదేశ్-భారత్, 21న కరాచీలో ఆఫ్గనిస్తాన్- దక్షిణాఫ్రికా, 22న లాహోర్‌లో ఆస్ట్రేలియా-ఇంగ్లండ్, 23న లాహోర్‌లో న్యూజిలాండ్-భారత్, 24న రావల్పిండిలో పాకిస్థాన్-బంగ్లాదేశ్, 25న లాహోర్‌లో ఆఫ్గనిస్థాన్-ఇంగ్లండ్, 26న రావల్పిండిలో ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా, 27న లాహోర్‌లో బంగ్లాదేశ్-న్యూజిలాండ్, 28న రావల్పిండిలో ఆఫ్గనిస్థాన్-ఆస్ట్రేలియా, మార్చి 1వ తేదీన లాహోర్‌లో పాకిస్థాన్-భారత్, 2వ తేదీన రావల్పిండిలో దక్షిణాఫ్రికా-ఇంగ్లండ్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. అలాగే మార్చి 5వ తేదీన కరాచీలో సెమీ ఫైనల్స్-1, 6వ తేదీన రావల్పిండిలో సెమీ ఫైనల్స్-2, మార్చి 9వ తేదీన లాహోర్‌లో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే పాక్ పర్యటనకు టీమిండియా వెళ్లే అవకాశం లేదనేది ఇప్పటికే స్పష్టమైంది. దీంతో భారత్, పాక్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు హైబ్రిడ్ మోడల్ తదితన ప్రత్యమ్నాయ మార్గాలపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దృష్టి సారించింది. చివరిగా 1996లో పాక్ ఐసీసీ వన్డే వరల్డ్ కప్ పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ మాదిరిగానే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై సమాలోచనలు జరుగుతున్నాయి.

# ఐసిసి బాస్ పోస్టుకు జై షా



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బాస్ పదవికి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సెక్రటరీ జై షా పోటీలోకి దిగనున్నారు. తన హయంలో భారత్ క్రికెట్‌ను ఉన్నత శిఖరాకు తీసుకెళ్లే ప్రయత్నం చేసిన జైషా ఇప్పుడు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అధ్యక్ష పదవిపై కన్నేశారు. వాస్తవానికి వచ్చే నవంబరులో ఐసీసీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రస్తుత కార్యదర్శిగా వ్యవహరిస్తునన జై షా ఈ పదవికి బలమైన పోటీదారుగా పరిగణించారు. ఈ పదవికి జై షా ఎంపికైతే క్రికెట్ కౌన్సిల్‌కు అత్యంత పిన్న వయస్కుడైన ప్రసిడెంట్‌గా గుర్తింపు లభించనుంది. కాగా గత నాలుగేళ్లుగా ఐసీసీ అధ్యక్ష పదవిని న్యూజిలాండ్ ఆటగాడు గ్రెగ్ బార్క్లే నిర్వహిస్తున్నాడు. బార్క్లే మరో పర్యాయం అధ్యక్షునిగా కొనసాగడానికి అర్హులు. అయితే జై షా ఎన్నికల్లో పోట చేస్తే మాత్రం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యే అవకాశాలు ఉన్నాయి. మరోక్క ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడి పదవీ కాలాన్ని సవరించింది. గత మూడు పర్యాయాల నుండి ఐసీసీ అధ్యక్షుని పదవీ కాలాన్ని 3 సంవత్సరాలకు మార్చారు. అలాగే ఒకే అధ్యక్షుడు రెండు పర్యాయాలు మాత్రమే ఈ పదవిని చేపట్టే వీలుండేలా నిబంధనలను మార్చారు. జై షా ఎంపికైతే క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షునిగా మూడేళ్లు పాటు కొనసాగనున్నారు.

# పారిస్ ఒలింపిక్స్ చెఫ్ దే మిషన్‌గా షూటర్ నారంగ్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ చెఫ్ దే మిషన్‌గా షూటర్ గగన్ నారంగ్ నియమితులయ్యారు. ఇప్పటి వరకూ చెఫ్ దే మిషన్‌గా ఉన్న బాక్సర్ మేరీ కోమ్ స్థానంలో నారంగ్‌ను ఎంపిక చేస్తూ భారత్ ఒలింపిక్స్ సంఘం నిర్ణయం తీసుకుంది. నారంగ్ గత ఒలింపిక్స్‌లో నాలుగు పతకాలు సాధించాడు. అలానే ఈ ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత జాతీయ పతాకాన్ని చేతపట్టి ముందు వరుసలో నడిచే గొప్ప అవకాశాన్ని పివి సింధు కూడా దక్కించుకుంది. భారత్ జట్టు తరపున మహిళా ఫ్లాగ్ బేరర్‌గా సింధు వ్యవహరించనుంది. పురుషుల్లో శరత్ కమల్ కూడా ఫ్లాగ్ బేరర్‌గా వ్యవహరించనున్నాడు ఈ విషయాన్ని ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిటి ఉష వెల్లడించారు.

# టీమిండియా కోచ్ నుండి వైదొలగిన రాహుల్ ద్రవిడ్



**ఢిల్లీ:** టీమిండియా హెడ్ కోచ్ పదవి నుడి రాహుల్ ద్రవిడ్ వైదొలగాడు. టీమిండియాకు వరల్డ్ అందించడంలో సఫలమైన కోచ్‌గా ప్రశంసల మధ్య తన పదవి నుండి తప్పుకున్నాడు. రవిశాస్త్రి తర్వాత 2021 నంబరులో టీమిండియాకు కోచ్‌గా వచ్చిన ద్రవిడ్ తన మార్క్ చూపించాడు. రొటేషన్ పద్దతిలో కుర్రాళ్లను ప్రోత్సహిస్తూ లైనప్‌ను పటిష్టం చేశాడు. అంతే కాదు రోహిత్ శర్మతోతో సమన్వయంతో జట్టును ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు తీసుకెళ్లాడు. ఆ తర్వాత శ్రీలంక గడ్డపై ఆసియా కప్ విజేతగా నిలిపాడు. అయితే సొంతగడ్డపై జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ సేన ఆఖరి మెట్టుపై తడబడి ఆస్ట్రేలియాకు ట్రోఫీ అప్పగించింది. ఆ ఓటమితో ద్రవిడ్ ఇక కోచ్‌గా ఉండకూడదని డిసైడ్ అయ్యాడు. అతడి పదవీ కాలం 2023 వన్డే ప్రపంచ కప్ వరకూ ఉండేది. అయితే టీ 20 ప్రపంచ కప్-2024 దృష్ట్యా అతడిని పొడిగిస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. దీనికి రాహుల్ కూడా అంగీకరించాడు. టీ 20 ప్రపంచ కప్‌ను టీమిండియా కైవసం చేసుకున్న దదుపరి ద్రవిడ్ పదవీ కాలం ముగుస్తోంది. ఇక ఆ తర్వాత రోహిత్, ద్రవిడ్ అనుకున్నట్లుగానే కరీబియన్ గడ్డపై టీ 20 వరల్డ్ కప్ గెలిచి చూపించారు. దీంతో హెడ్ కోచ్ పదవి నుండి గౌరవంగా వైదొలగాడు. ఇక కొత్త హడ్ కోచ్ కోసం ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇంటర్వ్యూలు నిర్వహించింది. హెడ్ కోచ్ పదవికి దాదాపు ఎంపిక చేసినా, ఇంకా దాన్ని ప్రకటించ లేదు.

# లంక టూర్‌కు హార్ధిక్, రాహుల్‌కు టీమిండియా పగ్గాలు!



## 27 నుండి అగస్టు 7 వరకూ టి20, వన్డేలు

**ఢిల్లీ:** టీమిండియా ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌లో భాగంగా జింబాబ్వేలో పర్యటిస్తోంది. ఇది ముగిసిన వెంటనే భారత్ జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ నెల 27వ తేదీన జరగనున్న టీ 20తో శ్రీలంకలో భారత్ టీమిండియా పర్యటన ప్రారంభమవుతుంది. ఈ టూర్‌లో భాగంగా టీమిండియా ఆతిధ్య శ్రీలంక జట్టుతో మూడు టీ 20లు, మూడు వన్డేల సిరీస్‌లో తలపడనుంది. ఈ క్రమంలో శ్రీలంక టూర్‌కు రెండు వేర్వేరు జట్లను వచ్చే వారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సెలక్షన్ కమిటీ ప్రకటించనుంది. ముఖ్యంగా లంకతో వన్డే సిరీస్‌కు టిమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు, క్రికెటర్లు విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బోర్డు భావిస్తోంది. దీంతో లంకతో టీ 20ల్లో హార్ధిక్ పాండ్యాకు, వన్డే సిరీస్‌లో కెఎల్ రాహుల్‌కు టిమిండియా పగ్గాలు అప్పగించాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కెప్టెన్సీ పోటీలో శుభమాన్ గిల్ కూడా ఉన్నాడు. కాగా సిరీస్‌లో భాగంగా మొదట టీ 20 జులై 27వ తేదీన, చివరి రెండు మ్యాచ్‌లు జులై 28, 30 తేదీల్లో జరుగుతాయి. ఈ టీ 20 సిరీస్ అనంతరం అగస్టు 2, 4, 7 తేదీల్లో వరుసగా మూడు వన్డేలు ఆడనుంది. టీ 20 సిరీస్‌లో భాగంగా ఫస్ట్ మ్యాచ్ జులై 27వ తేదీన, సెకండ్ మ్యాచ్ 28వ తేదీన, థర్డ్ మ్యాచ్ 30వ తేదీన, వన్డే సిరీస్‌లో భాగంగా అగస్టు 2వ తేదీన మొదటి మ్యాచ్, 4వ తేదీన రెండవ మ్యాచ్, 7వ తేదీన మూడో వన్డే మ్యాచ్ జరగనున్నాయి. భారత్ కాలమాన ప్రకారం టీ 20 మ్యాచ్‌లన్నీ సాయంత్రం 7.30 గంటలకు, వన్డే మ్యాచ్‌లు మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ ఆరు మ్యాచ్‌లకు వేదికలను ప్రకటించాల్సి ఉంది. శ్రీలంక జట్టుక వనిందు హసరంగా కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఇక భారత్ జట్టుకు కెప్టెన్‌గా ఎవరిని ఎంపిక చేస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. శ్రీలంకతో తలపడే టీమిండియా జట్టుకు హార్ధిక్ పాండ్యా, శుభమాన్ గిల్, రాహుల్ కెప్టెన్సీ రేసులో ఉన్నారు.

# పెరిగిన జీవితబీమా ప్రీమియంలు!

**ముంబై, జులై 9:** దేశంలో బీమా చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. దాదాపు ప్రతి దానికి బీమా ఉంది. దీంతో బీమా రంగంలోకి అనేక కంపెనీలు అడుగుపెడుతున్నాయి. అయితే పాలసీ ప్రీమియాలను కూడా కంపెనీలు పెంచుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జీవిత బీమా కంపెనీల కొత్త బిజినెస్ ప్రీమియం దాదాపు 23శాతం పెరిగింది. జీవిత బీమా కంపెనీలలో, దేశంలోని అతిపెద్ద కంపెనీ ఎల్ఐసి కొత్త వ్యాపార ప్రీమియంలో అత్యధికంగా 28శాతం పెరిగింది. ప్రభుత్వరంగ ఎల్ఐసితో పాటు ప్రైవేట్ రంగ జీవిత బీమా కంపెనీల కొత్త బిజినెస్ ప్రీమియం కూడా 14.6శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీవిత బీమా కంపెనీల మొదటి సంవత్సరం ప్రీమియం వార్షిక ప్రాతిపదికన దాదాపు 23శాతం పెరిగింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ డేటా ప్రకారం, న్యూ బిజినెస్ ప్రీమియం వార్షిక ప్రాతిపదికన 22.91 శాతం పెరిగింది. ఇది 2025 మొదటి త్రైమాసికంలో రూ.89,726.7 కోట్లకు పెరిగింది. ఇది 2024 మొదటి త్రైమాసికంలో రూ.73,004.87 కోట్లుగా ఉంది. గ్రూప్ ప్రీమియం పెరుగుదల ఆధారంగా జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 28.11 శాతం పెరుగుదలతో రూ.57,440.9 కోట్లు ఆర్జించింది. గ్రూప్ ఇన్సూరెన్స్ విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఎల్ఐసి, 2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో గ్రూప్‌సింగిల్ ప్రీమియం ద్వారా రూ.44,671.86 కోట్లు ఆర్జించినట్లు డేటాను బట్టి తెలుస్తోంది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 33.49శాతం పెరిగింది. ఇంకోవైపు ప్రైవేట్ బీమా కంపెనీల న్యూ ఇయర్ ప్రీమియం 14.62 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. దీంతో 28,167.66 కోట్ల రూపాయల నుంచి 32,285.8 కోట్ల రూపాయలకు పెరిగింది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం 13శాతం పెరిగి 7,032.69 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా 23.5 శాతం పెరిగి రూ.3,768.55 కోట్లకు చేరుకుంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ 9.19శాతం, బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ 17.78శాతం, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ 11.87శాతం వృద్ధిని నమోదు చేశాయి. బీమా రంగంలో ప్రస్తుతం ఎల్ఐసి మార్కెట్ వాటా 64శాతంగా ఉంది.





# హల్దీరామ్స్‌లో బ్లాక్ స్టోన్ వాటా కొనుగోలు!




**ముంబై, జులై 9:** ప్రముఖ పెట్టుబడి సంస్థ బ్లాక్ స్టోన్ దేశంలోని అతి పెద్ద సావరీస్, స్నాక్స్ కంపెనీ హల్దీరామ్స్‌లోవాటా కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. రూ.70వేల కోట్ల విలువతో ఉన్న వ్యాపారంలో నియంత్రణ వాటా కోసం చర్చలు జరుగుతోన్నాయని కూడా తెలుస్తోంది. బ్లాక్‌సోన్, కన్సార్టియం భాగస్వాములు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, సింగపూర్‌కు చెందిన జిఐసి-బ్లాక్ స్టోన్ గ్లోబల్ ఫండ్స్ మద్దతుదారులు గత కొన్ని నెలలుగా హల్దీరామ్స్ యజమానులైన అగర్వాల్ కుటుంబానికి చెందిన ఢిల్లీ, నాగ్‌పూర్‌కు చెందిన సభ్యులతో చర్చలు జరుపుతున్నారు. ఈ కొనుగోలుకు సంబంధించిన డీల్ ఖరారైతే, హల్దీరామ్ రూ.70వేల కోట్ల విలువను పొందవచ్చు. ఇంతకుముందు ఖరీదైన వాల్యుయేషన్ కారణంగా చర్చలు ప్రారంభమయ్యాయి. బ్లాక్‌స్టోన్ కన్సార్టియం స్నాక్ మేకర్‌లో 76శాతం వరకు వాటాను కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతోందని ఒక సంస్థ మే 14న నివేదించింది. గత కొన్ని వారాలుగా హల్దీరామ్ ప్రమోటర్లు, బ్లాక్‌స్టోన్ మధ్య చర్చలు మరోసారి ఊపందుకున్నట్లు తెలుస్తోంది. ఒక ఒప్పందం కార్యరూపం దాల్చినట్లయితే, ఇది ఇప్పటివరకు భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ ఈక్విటీ కొనుగోలు అవుతోంది. హల్దీరామ్ ప్రమోటర్లు కూడా ఐపిఒ ద్వారా వాటాలను విక్రయించే ఆలోచనలో ఉన్నందున బ్లాక్‌స్టోన్‌తో చర్చలు విచ్ఛిన్నం కావచ్చని తెలుస్తోంది. హల్దీరామ్ స్నాక్స్ ప్రైవేట్ లిమిటెడ్, హల్దీరామ్ ఫుడ్స్ ఇంటర్నేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లను హల్దీరామ్ స్నాక్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో విలీనం చేస్తున్నారు. కొత్త కంపెనీలో ఢిల్లీ బ్రాంచ్ 56శాతం వాటాను కలిగి ఉండగా, నాగ్‌పూర్ బ్రాంచ్ 44శాతం వాటాను కలిగి ఉంటుంది. ఈ విలీనానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ ప్రక్రియ త్వరలో పూర్తవుతుంది. గత నెలలో అగర్వాల్ కుటుంబం కూడా తన వ్యాపారం ఐపిఒను తీసుకు రావాలని ఆలోచిస్తున్నట్లు కూడా తెలిసింది.

# మారుతి మార్కెట్ విలువ రూ.4 లక్షల కోట్లు

**ముంబై, జులై 9:** దేశంలోని అతి పెద్ద ఆటోమొబైల్ కంపెనీ మారుతి సుజుకీ స్టాక్ మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో భారీగా పెరిగింది. జులై 9, 2024 సెషన్‌లో మారుతి సుజుకి స్టాక్ 7శాతం పెరిగి రూ.856 పెరిగి రూ.12,959.59కి చేరుకుంది. హైబ్రిడ్ కార్ల రిజిస్ట్రేషన్‌పై పన్నుకు సంబంధించి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మారుతి స్టాక్ పెరిగింది. ఉత్తరప్రదేశ్‌లో పర్యావరణానికి మేలు చేసే హైబ్రిడ్ కార్లపై రిజిస్ట్రేషన్ పన్నును పూర్తిగా రద్దు చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించింది. యోగి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఉత్తర ప్రదేశ్‌లో హైబ్రిడ్ కార్ల ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాష్ట్రంలో విక్రయించే చిన్న నుంచి పెద్ద హైబ్రిడ్ కార్ల ధరలు రూ.50 వేల నుంచి రూ.3.50 లక్షల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. యోగి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హైబ్రిడ్ కార్లపై ఎక్కువ దృష్టిసారించిన మారుతి సుజుకికి పెద్ద ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. కంపెనీకి చెందిన హైబ్రిడ్ కార్లు చౌకగా ఉంటే, అమ్మకాలు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో కంపెనీ లాభాలు పెరిగే అవకాశం కూడా ఉంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మారుతి సుజుకి స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. గత సెషన్‌లో ఈ షేరు రూ.12,104 వద్ద ముగిసింది. ఇది మంగళవారం సెషన్‌లో రూ.12,325 వద్ద ప్రారంభమై, 7శాతం పెరిగి రూ.12,960కి చేరుకుంది. మారుతి సుజుకి మార్కెట్ విలువ రూ.4 లక్షల కోట్లు దాటింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జులై 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో మార్కెట్లో ఉత్సాహం నెలకొంది. ముఖ్యంగా బ్లూచిప్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలను నడిపించింది. సెన్సెక్స్ ఉదయం 80,107.21 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోకి కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 391.26 పాయింట్లు పెరిగి 80,351.64 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 112.65 పాయింట్లు పెరిగి 24,433.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.49 గా ఉంది. మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీల షేర్లు రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ రకం బ్యారెల్ చమురు ధర 85.47, బంగారం ఔన్సు ధర 2370 డాలర్ల వద్ద నిలిచింది.

# వాణిజ్యం


# రైల్వే స్టాక్స్ రయ్..రయ్

**ముంబై, జులై 9:** కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టిసారిస్తోంది. ముఖ్యంగా రవాణాకు సంబంధించి రోడ్లు, రైల్వేలపై ఖర్చు పెడుతోంది. దీంతో రైల్వేసంబంధిత కంపెనీల స్టాక్స్ జోరుగా ట్రేడవుతున్నాయి. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్) షేర్లు భారీగా పెరిగాయి. 15శాతంకంటే ఎక్కువగా పెరిగింది. ఐఆర్‌ఎఫ్‌సి షేరు తొలిసారిగా రూ.200పైన కొనసాగింది. జులై 23, 2024న సమర్పించే బడ్జెట్‌లో ప్రభుత్వం రైల్వేలకు భారీ నిధులు కేటాయించే అవకాశం ఉందని వార్తలు రావడంతో రైల్వే స్టాక్ల్లోర్యాలీ కనిపిస్తోంది. మంగళవారం ట్రేడింగ్ అన్ని ప్రభుత్వ పిఎస్‌యు రైల్ స్టాక్స్ పెరుగుతున్నాయి. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ స్టాక్ 16శాతం కంటే ఎక్కువనే పెరిగి రూ.568 వద్ద జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకుంది. ఒక నెలలో 50శాతం, ఆరు నెలల్లో 200శాతానికి పైగా స్టాక్ పెరిగింది. మూడు సంవత్సరాలలో స్టాక్ 16 రెట్లు పెరిగింది. ఐఆర్‌ఎఫ్‌సి స్టాక్‌లో కూడా బలమైన పెరుగుదల కనిపిస్తోంది. తొలిసారిగా ఐఆర్‌ఎఫ్‌సి షేర్లు రూ.200దాటి రూ.206కు చేరాయి. ఐఆర్‌ఎఫ్‌సి షేర్లు 2024లో 101 శాతం రాబడిని ఇచ్చాయి. రెండు సంవత్సరాల్లో స్టాక్ 9 రెట్లు పెరిగింది. ఇర్కాన్ ఇంటర్నేషనల్ షేర్లు జీవిత కాల గరిష్టస్థాయి రూ.334 వద్ద కొనసాగింది. బిఇఎంఎల్ 3.36 శాతం పెరిగి 5236 రూపాయల వద్ద, రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 3.28 శాతం వృద్ధితో కొనసాగుతోంది. టెక్స్‌మాకో రైల్‌షేర్ 4.50 శాతం పెరుగుదలతో 285 రూపాయల వద్ద ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను జులై 23న సమర్పించనున్నారు. ఈ సంవత్సరం 10వేల కొత్త రైలు కోచ్‌లతో పాటు 2500 ప్యాసింజర్ కోచ్‌లను తీసుకు రానున్నట్లు రైల్ మంత్రి ప్రకటించిన విషయం విదితమే.



# ఫండ్స్‌లోకి రూ.40వేల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జులై 9:** గత కొద్ది కాలంగా మార్కెట్లో పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. అధిక రాబడి, ఇన్వెస్ట్ చేసిన అమౌంట్ వేగంగా రెట్టింపు కావడం, పెట్టుబడి ప్రాసెస్ కూడా సులభంగా ఉండడంతో ప్రజలు పెద్దఎత్తున ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లలో పెట్టుబడులు పెడు తున్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) జులై 9న విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం జూన్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ లోకి పెట్టుబడులు 17శాతం పెరిగి రూ.40,608.19 కోట్లకు చేరుకున్నాయి. అంతకుముందు మే నెలలో ఇన్‌ఫ్లోల విలువ రూ.34,697 కోట్లుగా ఉంది. అదే ఏప్రిల్ నెలలో రూ.18,917 కోట్లుగా నమోదయ్యాయి. మొత్తంగా జూన్‌లో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ.61.16 లక్షల కోట్లకు చేరాయని డేటా చూపించింది. అదే సమయంలో డెట్ మ్యూచువల్ ఫండ్స్ పరంగా, మేలో రూ.42,295 కోట్ల ఇన్‌ఫ్లోతో పోలిస్తే మొత్తం అవుట్‌ఫ్లో రూ.1,07,357 కోట్లుగాఉంది. సిప్ ఇన్వెస్ట్‌మెంట్ల ప్రజల కు అవగాహన ఉండడం, పరిశ్రమల వృద్ధి, భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాల కంటే బాగా రాణిస్తుండడం, మార్కెట్లుర్యాలీ చేస్తుండడం వల్ల లాంగ్ టర్మ్‌లో అధిక రాబడి కోసం ప్రజలు ఈక్విటీ ఫండ్స్‌లోకి పెద్ద ఎత్తున నికర పెట్టుబడులు పెడుతున్నారని కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్ నేషనల్ హెడ్, సేల్స్, మార్కెటింగ్ అండ్ డిజిటల్ బిజినెస్ మనీష్ మెహతా అన్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.